# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | శుక్రవారం | 31-01-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 348 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### జీహెచ్ఎంసీ సమావేశంలో గందరగోళం

జీహెచ్ఎంసీ సర్వసభ్య సమావేశంలో గందరగోళం చోటు చేసుకుంది. ఈరోజు బడ్జెట్ ఆమోదం అనంతరం ప్రజా సమస్యలపై చర్చించాలని బీఆర్ఎస్ పట్టుబట్టడంతో సభలో వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ క్రమంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్పొరేటర్ల మధ్య వాగ్వాదం జరిగి తోపులాటకు దారితీసింది. మేయర్ గద్వాల విజయలక్ష్మి సమక్షంలోనే కార్పొరేటర్లు పరస్పరం తోసుకున్నారు.

### లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలో మిశ్రమ సంకేతాలతో ఈ ఉదయం ఫ్లాట్ గా ప్రారంభమైన సూచీలు కాసేపు ఒత్తిడికి గురయ్యాయి. ఆ తర్వాత ఐటీ షేర్లలో కొనుగోళ్ల మద్దతుతో లాభాల్లోకి మళ్లాయి. ఈరోజు ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 226 పాయింట్ల లాభంతో 76,759 వద్ద క్లోజ్ అయింది.

## మహాకుంభమేళాలో అగ్నిప్రమాదం



2

- ప్రయాగ్‌రాజ్ సెక్టార్ 22లోని ఛట్‌నాగ్ ఘాట్ వద్ద మంటలు
- కాలిపోయిన 15 గుడారాలు
- ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదన్న అధికారులు

## హైదరాబాద్ నగరానికి నిధులివ్వడం లేదని ప్రశ్నిస్తే గెంటేస్తారా?

- కాంగ్రెస్ మోసాన్ని అడ్డుకున్నందుకు కార్పొరేటర్ల గొంతు నొక్కుతారా? అని ఆగ్రహం
- అరెస్టులతో అణగదొక్కాలని చూస్తే గుణపాఠం తప్పదని హెచ్చరిక
- హైదరాబాద్‌ను పట్టించుకోని ప్రభుత్వ వైఖరిని ప్రశ్నిస్తే అరెస్ట్ చేస్తారా?
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



2



## ఫిబ్రవరి 7న తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం

- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అంశంపై చర్చించే అవకాశం

- ఈ సర్వే కులగణన ఇప్పటికే పూర్తి
- అధికారులు ఫైనల్ రిపోర్టును సిద్ధం చేశారు
- సర్వే రిపోర్టుపై మంత్రివర్గ ఉపసంఘం చర్చించి తుది నివేదికను ఆమోదం
- గవర్నర్ కూడా గ్రీన్ సిగ్నల్
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కేబినెట్ ఆమోదముద్ర

2

హైదరాబాద్,జనవరి30,( నిజం చెపుతాం) తెలంగాణ ప్రభుత్వం ఫిబ్రవరి 7వ తేదిన అసెంబ్లీ ప్రత్యేక సమావేశం నిర్వహించాలని భావిస్తున్నట్లు తెలిసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల కుల గణన సర్వే నిర్వహించిన విషయం తెలిసిందే.

## డీఎస్పీగా మరో భారత క్రికెటర్

- డీఎస్పీగా భారత మహిళా క్రికెట్ జట్టు ఆల్ రౌండర్ దీప్తి శర్మ
- యూపీలోని మొరాదాబాద్ జిల్లాలో డీఎస్పీగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ
- ఈ విషయాన్ని తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా తెలియజేసిన మహిళా క్రికెటర్



2

## యూనివర్సిటీ ప్రొఫెసర్లకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త

- పదవీ విరమణ వయస్సును 65కు పెంచిన ప్రభుత్వం
- ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం
- ఉన్నత విద్యా శాఖ పరిధిలో పన్నెండు విశ్వవిద్యాలయాలు

2






హైదరాబాద్,జనవరి30,(నిజం చెపుతాం) తెలంగాణలోని విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్లకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్తను అందించింది. ప్రొఫెసర్ల పదవీ విరమణ వయస్సును 60 నుండి 65 ఏళ్లకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## హాల్ టిక్కెట్ లేకున్నా విద్యార్థులను పరీక్షలకు అనుమతించాలి

- ఇంటర్ హాల్ టిక్కెట్ల జారీలో ఇబ్బందులు
- సీజీజీ పోర్టల్‌లో సాంకేతిక సమస్య కారణంగా అంతరాయం
- ఈ నేపథ్యంలో ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం
- తెలంగాణలో ఇంటర్ హాల్ టిక్కెట్ల జారీలో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి
- ఫీజు చెల్లించిన, చెల్లించని వారి జాబితాను సిద్ధం చేయాలి

2



## నేటి నుంచి కేంద్ర బడ్జెట్ సమావేశాలు..


- రాజ్ నాథ్ సింగ్ అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం

- నేడు పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించనున్న రాష్ట్రపతి
- ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్ ను ప్రవేశపెట్టనున్న నిర్మలా సీతారామన్



2

## టీటీడీ తరహాలో యాదగిరిగుట్ట దేవస్థానం బోర్డు



- యాదగిరిగుట్ట దేవస్థానం పాలకమండలి నియామకంపై అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష
- పాలకమండలి నియామక ముసాయిదాలో మార్పులు ప్రతిపాదించిన సీఎం
- ఆలయ సమీపంలో రాజకీయాలకు తావు లేకుండా చూడాలని ఆదేశాలు
- పాలకమండలి ఏర్పాటునకు రూపొందించిన ముసాయిదాలో పలు మార్పులు

2

**హైదరాబాద్,జనవరి30,(నిజం చెపుతాం) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాదగిరిగుట్ట దేవస్థానం విషయంలో కీలక నిర్ణయం తీసుకోనున్నారు.**

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) తరహాలోనే ఈ దేవస్థానానికి పాలకమండలి ఏర్పాటునకు చర్యలు చేపడుతున్నారు. ఈ మేరకు అధికారులను ఆయన ఆదేశించారు. పాలకమండలి ఏర్పాటునకు రూపొందించిన ముసాయిదాలో పలు మార్పులను ఆయన సూచించారు. బుధవారం తన నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి యాదగిరిగుట్ట దేవస్థానం పాలకమండలి...

- కుంభమేళా తొక్కిసలాటలో 30 మంది భక్తుల దుర్మరణం
- మృతుల కుటుంబాలకు 25 లక్షల వంతున సహాయాన్ని ప్రకటించిన సీఎం యోగి
- దుర్ఘటనపై న్యాయ విచారణకు ఆదేశం

## కుంభమేళా మృతులకు పరిహారం ప్రకటించిన యూపీ సర్కారు



జనవరి30,(నిజం చెపుతాం) ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళలో తొక్కిసలాట జరిగి 30 మంది మృత్యువాత పడగా, మరో 60 మంది గాయపడిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై యోగి సర్కార్ న్యాయ విచారణకు ఆదేశించింది. అలాగే మృతుల కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. ఈ ఘటనపై మంత్రి యోగి ఆదిత్యనాథ్ మాట్లాడుతూ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఒక్కొక్కరికి రూ. 25 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు


## గోదావరి బోర్డు నూతన చైర్మన్‌గా ఎ.కె ప్రధాన్

- కేంద్ర జల సంఘం చైర్మన్‌గా పదోన్నతిపై వెళ్లిన ముఖేశ్ కుమార్ సిన్హా
- ఉత్తర్వులు జారీ చేసిన కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ



జనవరి30,(నిజం చెపుతాం) గోదావరి నదీ యాజమాన్య బోర్డు (జీఆర్ఎంబీ) చైర్మన్‌గా ఉన్న ముఖేశ్ కుమార్ సిన్హా కొన్ని రోజుల క్రితం కేంద్ర జల సంఘం చైర్మన్‌గా పదోన్నతిపై నియమితులైన విషయం తెలిసిందే. దీంతో ఆయన స్థానంలో గోదావరి నదీ యాజమాన్య బోర్డు చైర్మన్‌గా ఎకె ప్రధాన్ నియమితులయ్యారు.ప్రస్తుతం ఆయన కేంద్ర జల సంఘంలో చీఫ్ ఇంజినీర్‌గా పని చేస్తుండగా, పదోన్నతిపై బోర్డు చైర్మన్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ బుధవారం ఆదేశాలు జారీ చేసింది.

## శంషాబాద్ ఎయిర్ పోర్టుకు బెదిరింపు



హైదరాబాద్,జనవరి30,(నిజం చెపుతాం) శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు ఫోన్ కాల్ వచ్చింది. గురువారం తెల్లవారుజామున ఓ దుండగుడు ఫోన్ చేసి విమానాశ్రయాన్ని బాంబులతో పేల్చేస్తానని బెదిరించాడు. దీంతో అప్రమత్తమైన విమానాశ్రయ భద్రతా సిబ్బంది.. పోలీసులకు సమాచారం అందించి ఎయిర్ పోర్ట్ లో తనిఖీలు చేపట్టారు. గంటల తరబడి క్షుణ్ణంగా తనిఖీ చేశాక ఎయిర్ పోర్ట్ లో ఎలాంటి పేలుడు పదార్థాలు లేవని నిర్ధారించుకున్నారు. ఎయిర్ పోర్ట్ కు వచ్చిన ప్రతి వాహనాన్ని, అరైవల్, డిపార్చర్ ఏరియాలను జల్లెడ పట్టారు. బాంబు స్క్వాడ్ ను రప్పించి క్షుణ్ణంగా గాలించారు.

# డీఎస్పీగా మరో భారత క్రికెటర్

భారత మహిళా క్రికెట్ జట్టు ఆల్ రౌండర్ దీప్తి శర్మకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం సర్కార్ కొలువు ఇచ్చింది. ఆమెను డీఎస్పీ (డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్)గా నియమించింది. ఒక క్రికెటర్‌గా దేశానికి ఆమె చేసిన సేవకు గుర్తింపుగా జనవరి 27న యూపీలోని మొరాదాబాద్ జిల్లాలో డీఎస్పీగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విషయాన్ని దీప్తి బుధవారం నాడు తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా తెలియజేసింది. ఈ సందర్భంగా తనకు తగిన గౌరవం ఇచ్చినందుకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ ఫొటోలను పంచుకుంది. "ఈ మైలురాయిని సాధించినందుకు ఎంతో గర్వంగా ఉంది. డీఎస్పీ పోస్టుతో నా చిన్ననాటి కల నెరవేరింది. అన్ని విధాల నాకు తోడ్పాటు అందించిన నా కుటుంబానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. వారి అచంచలమైన మద్దతు, ఆశీర్వాదాలు ఈరోజు నన్ను ఈ స్థాయిలో నిలబెట్టాయి. ఈ అవకాశం కల్పించినందుకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి కూడా కృతజ్ఞతలు తెలుపుతున్నాను. డీఎస్పీగా నా విధులను చిత్తశుద్ధితో నిర్వహిస్తానని హామీ ఇస్తున్నాను. నాకు మద్దతుగా నిలిచిన అందరికీ ధన్యవాదాలు" అని దీప్తి శర్మ తన ఇన్‌స్టా పోస్ట్‌లో రాసుకొచ్చింది. కాగా, 2024లో టీ20 ప్రపంచ కప్ విజయం తర్వాత తెలంగాణ ప్రభుత్వం హైదరాబాదీ బౌలర్ మహమ్మద్ సిరాజ్‌ను డీఎస్పీగా నియమించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఇప్పుడు దీప్తి శర్మ ఇటీవలి కాలంలో ఆ స్థానాన్ని పొందిన రెండవ భారతీయ క్రికెటర్ అయింది.ఇక భారత మహిళా క్రికెట్ జట్టులో స్పిన్ ఆల్‌రౌండర్ అయిన దీప్తి శర్మ గతేడాది వన్డే, టీ20 ఫార్మాట్లలో అద్భుతమైన ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. వన్డేలలో టాప్ వికెట్ టేకర్‌గా గతేడాదిని ముగించిన ఆమె.. టీ20లో 30 వికెట్లు సాధించింది. ప్రస్తుతం ఆమె ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) సమీపిస్తుండటంతో దానికోసం సిద్ధమవుతోంది. దీప్తి శర్మ యూపీ వారియర్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న విషయం తెలిసిందే. ఆ జట్టుకు కెప్టెన్‌గా ఉన్న ఆమె ఈ సీజన్‌లో తప్పకుండా టైటిల్ గెలవాలని చూస్తోంది. కాగా, డబ్ల్యూపీఎల్ గత సీజన్‌లో బెంగళూరు రాయల్ ఛాలెంజర్స్ (ఆర్‌సీబీ) విజేతగా నిలిచిన విషయం తెలిసిందే. అంతకుముందు మొదటి సీజన్‌లో ముంబయి ఇండియన్స్ టైటిల్‌ను ఎగరేసుకుపోయింది.

# ఫిబ్రవరి 7న తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం

**మొదటిపేజీ తరువాయి..**

ఈ సర్వే ఇప్పటికే పూర్తి కాగా, అధికారులు ఫైనల్ రిపోర్టును సిద్ధం చేశారు. ఈ తుది నివే దికను ఫిబ్రవరి 2న కేబినెట్ సబ్ కమిటీకి సమర్పించనున్నారు.కుల గణన (సమగ్ర ఇంటింటి కుటుంబ) సర్వే రిపోర్టుపై మంత్రివర్గ ఉపసంఘం చర్చించి తుది నివేదికను ఆమోదం కోసం కేబినెట్‌కు పంపనుంది. ఫిబ్రవరి 5వ తేదీన కేబినెట్ ప్రత్యేకంగా సమావేశమై.. కుల గణన సర్వే నివేదికపై చర్చించి ఆమోదముద్ర వేయనుంది. ఈ నేపథ్యంలోనే ఫిబ్రవరి 7వ తేదీన ప్రత్యేక అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేసి కుల గణన నివేదికపై సభలో చర్చించనున్నారు. ఆ తర్వాత అసెంబ్లీ కుల గణన నివేదికకు అసెంబ్లీ ఆమోదం-తెలపనుంది. కాగా, గణతంత్ర దినోత్సవం సందర్భంగా జనవరి 26న రాజ్ భవన్లో జరిగిన ఎట్ హెరీం కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా భేటీ అయ్యారు.ఈ సందర్భంగా అసెంబ్లీ ప్రత్యేక సమావేశం నిర్వహణపై. చర్చించినట్లు తెలిసింది. గవర్నర్ కూడా గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో తెలంగాణ ప్రభుత్వం ఫిబ్రవరి 7న ప్రత్యేక అసెంబ్లీ సమావేశం నిర్వహించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. మరోవైపు, ఫిబ్రవరి 5న జరగనున్న కేబినెట్ భేటీలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అంశంపై చర్చించే అవకాశం ఉంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కేబినెట్ ఆమోదముద్ర వేసి.. ఆ తర్వాత లోకల్ బాడీ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం.

# హైదరాబాద్ నగరానికి నిధులివ్వడం లేదని ప్రశ్నిస్తే గెంటేస్తారా?

**మొదటిపేజీ తరువాయి..**

పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. పాలకమండలి సమావేశంలో హైదరాబాద్ నగరాన్ని పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ప్రశ్నించినందుకు కార్పొరేటర్లను అరెస్ట్ చేయడం దుర్మార్గమన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక హైదరాబాద్ నగరానికి నిధులు ఇవ్వడం లేదని, కోటి మంది నగర ప్రజల తరపున ప్రశ్నిస్తే బయటకు గెంటేస్తారా? అని నిలదీశారుగత సంవత్సరం కేటాయించిన బడ్జెట్ నిధులను కనీసం ఖర్చు చేయకుండా, మరోసారి అవే కాగితాలపై అంకెలు మార్చి గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ మోసాన్ని అడ్డుకున్నందుకు తమ కార్పొరేటర్ల గొంతును నొక్కుతారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్ సరఫరా వంటి కనీస ప్రజా సౌకర్యాలను కూడా సరిగ్గా నిర్వహించలేని జీహెచ్ఎంసీ అసమర్థ తీరును ప్రశ్నిస్తే ఈ ప్రభుత్వం జీర్ణించుకోలేకపోతోందన్నారు.హైదరాబాద్ నగర ప్రజల సమగ్ర అభివృద్ధి కోసం గత ప్రభుత్వం ప్రారంభించిన అన్ని అభివృద్ధి కార్యక్రమాలను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అప్పటివరకు ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని, పురపాలక శాఖకు బాధ్యత వహిస్తున్న ముఖ్యమంత్రిని నిలదీస్తూనే ఉంటామన్నారు. అరెస్ట్ చేసిన కార్పొరేటర్లను, పార్టీ నేతలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, అరెస్టుల పేరుతో ప్రజాప్రతినిధులను అణగదొక్కాలని చూస్తే, ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# కేంద్ర బడ్జెట్ సమావేశాలు..

కేంద్ర బడ్జెట్ సమావేశాలు రేపు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఈరోజు అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించింది. ఈ భేటీకి కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అధ్యక్షత వహించారు. బీజేపీ నుంచి జేపీ నడ్డా, కిరణ్ రిజిజు, అర్జున్ రామ్ మేఘ్వాల్ తదితరులు హాజరయ్యారు. కాంగ్రెస్ నుంచి జైరామ్ రమేశ్, గౌరవ్ గొగోయ్ హాజరయ్యారు. ఎన్డీయే, ఇండియా కూటమిలోని పార్టీల నుంచి పలువురు ఎంపీలు సమావేశంలో పాల్గొన్నారు. బడ్జెట్ సమావేశాలు సజావుగా సాగడంపై వీరు చర్చిస్తున్నారు. కేంద్ర బడ్జెట్ తొలి విడత సమావేశాలు రేపటి నుంచి ఫిబ్రవరి 13 వరకు కొనసాగుతాయి. రెండో విడత సమావేశాలు మార్చి 10వ తేదీ నుంచి ఏప్రిల్ 4 వరకు కొనసాగనున్నాయి. రేపు పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. ఫిబ్రవరి 1న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్ సభలో కేంద్ర బడ్జెట్ ను ప్రవేశపెడతారు.

# లక్ష్మీకాంత్ కు తహసిల్దార్ రాములు.ఎస్సై వెంకటట్ రెడ్డి సన్మానం



మునుగోడు జనవరి 30 (నిజం న్యూస్): ఇటీవల టియుడబ్ల్యుజే-143 జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన పోలగోని. లక్ష్మీకాంత్ కు ఈరోజు గురువారం స్థానిక తాసిల్దార్ రాములు, ఎస్సై గుత్తా వెంకటరెడ్డి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఇటీవల జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం ఆయన గట్టుప్పల్ మండల ఆంధ్రజ్యోతి విలేకరుగా పనిచేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ఇ డం గణేష్. సురిగి స్వామి. బేరి లింగస్వామి. చెరుపల్లి రమేష్ నేత తదితరులు పాల్గొన్నారు...

# టీటీడీ తరహాలో యాదగిరిగుట్ట దేవస్థానం బోర్డు

**మొదటిపేజీ తరువాయి..**

ఏర్పాటునకు రూపొందించిన ముసాయిదాలో పలు మార్పులను ఆయన సూచించారు. బుధవారం తన నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి యాదగిరిగుట్ట దేవస్థానం పాలకమండలి నియామకపు నిబంధనలపై సమీక్ష జరిపారు. తిరుమలలో మాదిరిగానే యాదగిరిగుట్ట ఆలయ సమీపంలో రాజకీయాలకు తావు లేకుండా చూడాలని, ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆలయం తరపున చేపట్టాల్సిన అధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు, పాలకమండలి నియామకంపై ముసాయిదాలో పేర్కొన్న నిబంధనల విషయంలో సీఎం పలు మార్పులు సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీ ప్రొఫెసర్లకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త

**మొదటిపేజీ తరువాయి..**

రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలలో ప్రొఫెసర్ల పదవీ విరమణ వయస్సును 65 ఏళ్లకు పెంచాలని రాష్ట్ర ఉన్నత విద్యామండలి ప్రభుత్వానికి ప్రతిపాదన సమర్పించింది. ఉన్నత విద్యాశాఖ పరిధిలో పన్నెండు విశ్వవిద్యాలయాలు ఉన్నాయి. వాటిలో 2,817 ప్రొఫెసర్ పోస్టులు మంజూరు కాగా, ప్రస్తుతం 757 మంది మాత్రమే పనిచేస్తున్నారు. 2,060 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రతి నెలా ఉస్మానియా, జేఎన్‌టీయుహెచ్, కాకతీయ విశ్వవిద్యాలయాలలో ఇద్దరు ముగ్గురు చొప్పున ప్రొఫెసర్లు పదవీ విరమణ పొందుతున్నారు.

# 420 హామీలు-420 రోజులు..

## -మిర్యాలగూడలో బీఆర్ఎస్ నిరసన ర్యాలీ
## - మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించిన ఎమ్మెల్సీ ఎంసీ కోటి రెడ్డి





మిర్యాలగూడ జనవరి 30 (నిజం చెపుతాం న్యూస్ మిర్యాలగూడ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీగా జమయ్యాయి. మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు ఆదేశాల మేరకు బీఆర్ఎస్ నేతలు రెడ్డికాలనీలోని పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా సాగర్ రోడ్డులో గల మహాత్మా గాంధీ విగ్రహం వద్దకు చేరుకుని వినతిపత్రం సమర్పించారు.బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పిలుపు మేరకు "420 హామీలు %-% 420 రోజులు" అంటూ కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత పాలనను నిరసిస్తూ ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎంసీ కోటి రెడ్డి మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "కాంగ్రెస్ పార్టీ పేరుకు తగ్గట్లుగానే 420 హామీలు ఇచ్చి ఇప్పటి వరకు ఒక్కదానినీ అమలు చేయలేదు. ప్రజల మద్దతును పూర్తిగా కోల్పోయింది. ఇదే సమయంలో కేసీఆర్ హయాంలో అన్ని వర్గాలకు న్యాయం జరిగితే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం పోలీసులను అడ్డం పెట్టుకుని పాలన కొనసాగిస్తోంది" అని మండిపడ్డారు. ఈ నిరంకుశ పాలనకు మహాత్మా గాంధీ బుద్ధి ప్రసాదించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా రైతు బంధు అధ్యక్షుడు చింత రెడ్డి శ్రీనివాస రెడ్డి, మాజీ ఏఎంసీ ఛైర్మన్ ధనావత్ చిట్టిబాబు నాయక్, బైరం సంపత్, పట్టణ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు యడవెల్లి శ్రీనివాస రెడ్డి, జొన్నలగడ్డ రంగా రెడ్డి, ఎండి మోషీన్ అలీ, ఎండి యూసుఫ్, ఇలియాస్ ఖాన్, అంగోతు హాతీరాం నాయక్, పాలుట్ల బాబయ్య, చోవగాని బిక్షం గౌడ్, పిసికే ప్రసాద్, రఘుమా రెడ్డి, చిర్ర మల్లయ్య యాదవ్, శ్రీరామ్ రెడ్డి, బల్లెం అయోధ్య, మక్బూం పాషా, జేరిపోతుల రాములు గౌడ్, పేరాల కృపాకర్ రావు, బారెడ్డి అశోక్ రెడ్డి, రామవత్ బీమ్లా నాయక్, ఎండి షోయబ్, గంగుల బిక్షం, కొండారపు బ్రదర్స్, ఈశ్వర్ చారి, గంధం సైదులు, అయిల వెంకన్న, గుడిసె దుర్గా ప్రసాద్, మాజీద్, సాదినేని శ్రీనివాస రావు, అంజన్ రాజు, మన్నెం శ్రీనివాస రెడ్డి, పందిరి వేణు, కోల రామస్వామి, డొనేటి సైదులు, పునటి లక్ష్మీనారాయణ, జీడీఆర్ జానీ, మజ్జిగపు సుధాకర్ రెడ్డి, మలావత్ రవీందర్ నాయక్, తీరాందాసు విష్ణు, జక్క నాగేశ్వర రావు, నరేష్, పేరుమాళ్ళ ధనమ్మ, ఎలగుబెల్లి నాగరాజు, మస్తాన్, దైద వెంకటేష్, దుర్గయ్య, బంటు నాగయ్య, నల్లగంతుల నాగభూషణం, రమావత్ వినోద్, ఏడుకొండలు, అజ్మీర లింగ, చిన్నం రమేష్ బాబు, మీసాల జగదీష్, పల్లా బిక్షం, బీఆర్ఎస్ కెవి పట్టేం శ్రీనివాస రావు, నేరెళ్ళ శివ, తెలుకుంట్ల శేఖర్, నరేష్, ఫణి కుమార్, నాగార్జున, శంకర్ నాయక్, సైదా నాయక్, వెంకటేశ్వర్లు, సాయన్న, లాలూ అహ్మద్, మాచర్ల అంజయ్య, వీరయ్య, చిట్టిపోలు వెంకటేశ్వర్లు, రవి, రాము, రామ్ రెడ్డి, కంపసాటి మధుసూదన్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మహాకుంభమేళాలో అగ్నిప్రమాదం

**మొదటిపేజీ తరువాయి..**

ఉత్తరప్రదేశ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో మరోసారి అపశృతి చోటుచేసుకుంది. ప్రయాగ్‌రాజ్ సెక్టార్ 22లోని ఛట్‌నాగ్ ఘాట్ వద్ద ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో సుమారు 15 గుడారాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. వెంటనే స్పందించిన అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చింది. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని అధికారులు తెలిపారు. దాదాపు పదిరోజుల క్రితం రెండు గ్యాస్ సిలిండర్లు పేలి భారీగా మంటలు చెలరేగిన ఘటనలో 18 టెంట్లు కాలిపోయాయి. అంతేకాకుండా, నిన్న జరిగిన తొక్కిసలాటలో పలువురు భక్తులు ప్రాణాలు కోల్పోయారు.

# భూమి లేని నిరుపేదలందరికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలి

## -బిఎస్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రియదర్శిని మేడ



చిట్యాల జనవరి 30 (నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలో అమలు చేస్తున్న నాలుగు పథకాలలో భూమిలేని నిరుపేదలకు ఇచ్చే 12 వేల రూపాయల ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ఎలాంటి షరతులు లేకుండా నిరుపేదలందరికీ ఇవ్వాలని బి ఎస్ పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రియదర్శిని మేడి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఒక పత్రిక ప్రకటనలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సభలలో భూమి లేని పేదలని ఉపాధి హామీ పథకంలో గత ఆర్థిక సంవత్సరంలో వరుసగా ఇరువై రోజుల పనిదినాలు చేసిన వారినే లబ్ధిదారులుగా గుర్తించడం దారుణమని అన్నారు. ఉపాధి హామీ పథకంలో రోజువారీ కూలీ కేవలం 100 రూపాయలు రావడంతో రోజువారీ కనీస అవసరాలు కూడా సరిపోయే పరిస్థితి లేకపోవడంతో ఇతర కూలీ పనులకు వెళ్లడంతో అనర్హులుగా గుర్తించడం సరైంది కాదన్నారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీలలో లక్షలాది పేదలు ఉన్నా ఉపాధి హామీ పథకం అమలు లేకపోవడం వలన లక్షలాది మంది పేదలు ఈ పథకం పొందలేకపోతున్నారని, ఇలాంటి షరతులు పెట్టడం వలన నిజమైన పేదలు సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారని, ఎలాంటి షరతులు లేకుండా పేదలందరికి పథకం అమలు చేయాలని ఆమె అన్నారు.

# హాల్ టిక్కెట్ లేకున్నా విద్యార్థులను పరీక్షలకు అనుమతించాలి: తెలంగాణ ఇంటర్ బోర్డు

హాల్ టిక్కెట్ లేకున్నా విద్యార్థులను పరీక్షలకు అనుమతించాలని తెలంగాణ ఇంటర్మీడియేట్ బోర్డు ప్రకటించింది. తెలంగాణలో ఇంటర్ హాల్ టిక్కెట్ల జారీలో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. సీజీజీ పోర్టల్‌లో సాంకేతిక సమస్య కారణంగా ఈ అంతరాయం ఏర్పడింది. ఈ క్రమంలో హాల్ టిక్కెట్ లేకపోయినప్పటికీ పరీక్షలకు అనుమతించాలని నిర్ణయించింది.ఫీజు చెల్లించిన, చెల్లించని వారి జాబితాను సిద్ధం చేయాలని తెలిపింది. అలాగే హాల్ టిక్కెట్ రాని వారి జాబితాను సిద్ధం చేయాలని సిబ్బందిని బోర్డు ఆదేశించింది. ఈరోజు నుంచి ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఇంటర్నల్ పరీక్షలు ప్రారంభమయ్యాయి.

# మెగా జాబ్ మేళా లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

ఆలేరు జనవరి 30 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు.ముందుగా మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి జాబ్ మేళను ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ ప్రపంచంలో అన్ని దేశాలకెల్లా ఎక్కువ మంది యువత భారత దేశంలో ఉందన్నారు.తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఒక ఏడాదిలోనే 55 వేల ప్రభుత్వ ఉద్యోగాలను ఇచ్చిందనీ,మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 15 కంపెనీల ప్రతినిధులు జాబ్ మేళా ఏర్పాటు చేయడం చాలా సంతోశమన్నారు.మీ అందరికీ ప్రభుత్వం నుండి అన్ని సహాయ సహకారాలు అందిస్తామన్నారు.ముఖ్యంగా ఆలేరు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వారి కళాశాల గురించి తెలిపిన సమస్యలల్లో బస్సు సౌకర్యం,అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేస్తామని,అదేవిధంగా ఆరో ప్లాంట్ అతి తొందరలోనే ఏర్పాటు చేస్తామని తెలిపారు.



# మహాత్మా గాంధీ వర్ధంతి ఘన నివాళులు...



**- నివాళులర్పించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**

**- గాంధీజీ జీవన స్ఫూర్తిని గుర్తు చేసిన డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్**



మిర్యాలగూడ, జనవరి 30(నిజం చెపుతాం న్యూస్) భారత జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం (రాజీవ్ భవన్) నందు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గాంధీ భారత స్వాతంత్ర్యోద్యమానికి నాయకత్వం వహించిన మహనీయుడు అని కొనియాడారు. శాంతి, అహింస మార్గంలో స్వాతంత్ర్య ఉద్యమాన్ని నడిపించి ప్రపంచానికి ఓ కొత్త ఉద్యమాన్ని పరిచయం చేసిన గొప్ప ఉద్యమకారుడు మహాత్మా గాంధీ అని పేర్కొన్నారు. అహింసా పోరాటం ద్వారా స్వాతంత్ర్యం సాధించడంలో ఆయన కీలకపాత్ర పోషించారు. అందుకే అక్టోబరు 2 న గాంధీజీ జన్మదినాన్ని అంతర్జాతీయ అహింసా దినోత్సవంగా జరుపుకుంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ, గాంధీజీ కేవలం భారత స్వాతంత్ర్యోద్యమ నాయకుడే కాకుండా, ప్రపంచానికి మార్గదర్శకుడైన అహింసా సిద్ధాంత కర్త అని తెలిపారు. గాంధీజీ నిజాయితీ, త్యాగం, సహనంతో కూడిన జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని, సత్యం-అహింసను ఆయుధాలుగా మార్చి, ఒక సామాన్య వ్యక్తి మహోన్నత నాయకుడిగా ఎదిగేలా చేసిన వ్యక్తిత్వం గాంధీజీదని వివరించారుగాంధీ స్వదేశీ ఉద్యమం, ఖాదీ ఉద్యమం, సామాజిక సమానత్వం, గ్రామీణాభివృద్ధి వంటి విషయాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొంటూ, భారత రాజకీయ, సామాజిక, ఆర్థిక జీవితంపై ఆయన చూపిన మార్గదర్శకం ఇప్పటికీ ప్రాముఖ్యతను కోల్పోలేదని తెలిపారు. గాంధీజీ ఆశయాలను అమలు చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలనపై అవగాహన..

**- ఆలగడప జిల్లా పరిషత్ పాఠశాలలో కార్యక్రమం**



మిర్యాలగూడ జనవరి 30 (నిజం చెపుతాం న్యూస్)మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని, జనవరి 30 నుంచి ఫిబ్రవరి 13 వరకు 15 రోజుల పాటు జాతీయ కుష్టు వ్యాధి వ్యతిరేక స్పర్శ (ఎల్ఇపి) అవగాహన కార్యక్రమాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాల పరిధిలోని గ్రామాలు, వార్డుల్లో నిర్వహించనున్నట్లు డివిజన్ ఆరోగ్య విద్యాధికారి సత్యనారాయణరెడ్డి తెలిపారు.అలగడప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మొహిద్ మాట్లాడుతూ, "ఈ 15 రోజుల కార్యక్రమంలో ప్రతి గ్రామంలో క్రొత్త కుష్టు వ్యాధి కేసులను గుర్తించి వెంటనే చికిత్స ప్రారంభించడం, వ్యాధి కారణంగా అంగవైకల్యాన్ని నివారించేందుకు చర్యలు చేపట్టడం, అలాగే బాధితుల పట్ల వివక్షత లేకుండా సమాజంలో వారి మద్దతును పెంచేలా అవగాహన కల్పించడం జరుగుతుందని" పేర్కొన్నారు.వ్యాధి లక్షణాలు - చికిత్సచర్మంపై తెల్లటి లేదా రాగి రంగులో ఉండే స్పర్శలేని మచ్చలు కనపడితే, వైద్యుడిని సంప్రదించాలి.ప్రారంభ దశలోనే చికిత్స తీసుకుంటే ఎటువంటి సమస్య ఉండదు.ప్రభుత్వ వైద్యశాలలో ఉచిత చికిత్స అందుబాటులో ఉంది.ప్రతి గ్రామంలో ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలను సంప్రదించాలని సూచించారు.ఈ అవగాహన కార్యక్రమంలో ఆలగడప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పరశురాములు, ఆరోగ్య పరిశీలకురాలు శాంత కుమారి, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హనుమాన్ జంక్షన్ లో అద్భుత ఆంజనేయ స్వామి విగ్రహం

**- వేగంగా కొనసాగుతున్న నిర్మాణం**



మిర్యాలగూడ జనవరి 30(నిజం చెపుతాం న్యూస్ )మిర్యాలగూడ పట్టణం హనుమాన్ జంక్షన్ (వై జంక్షన్) వద్ద రూ. 1.50 కోట్ల అంచనా వ్యయంతో నిర్మాణమవుతున్న 54 అడుగుల శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహం మరియు దేవాలయం పనులు వేగంగా కొనసాగుతున్నాయి.ఈ భవ్యమైన ఆలయ నిర్మాణానికి మిర్యాలగూడ నియోజకవర్గంలోని ప్రతి హిందూ భక్తుడి సహకారం అవసరం. దేవాలయ నిర్మాణంలో భాగస్వామ్యం కలిగి స్వామి అనుగ్రహం పొందేందుకు దాతలు తమ వంతు విరాళాన్ని అందించాల్సిందిగా అభ్యర్థిస్తున్నాం.దేవాలయానికి నిధులు సమకూర్చి, ఆధ్యాత్మిక ఘనతకు తోడ్పడేందుకు మిమ్మల్ని స్వాగతిస్తున్నాం. ఈ పవిత్ర కార్యానికి మీరు కూడా సలహాలు, సూచనలు అందించేందుకు దేవాలయ ప్రాంగణానికి విచ్చేయగలరు.దాతలకు తిరునగరు భార్గవ్ విజ్ఞప్తి:"ఇది మా దేవాలయం, మన సమాజానికే మహత్తర ఆలయం. ప్రతి ఒక్కరూ విరాళాలు అందించి హనుమంతుని కృపకు పాత్రులు కావాలని కోరుతున్నాను. దేవాలయం నిర్మాణానికి మీ అండదండలు ఎంతో ముఖ్యమైనవి. భక్తుల సహకారంతో ఆంజనేయ స్వామి ఆలయం భవ్యంగా నిలవనుంది" అని శాశ్వత అధ్యక్షుడు తిరునగరు భార్గవ్ గారు పేర్కొన్నారు.హనుమాన్ అనుగ్రహం పొందేందుకు మీ సహాయం అందించండి! శాశ్వత అధ్యక్షుడు:తిరునగరు భార్గవ్శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ దేవాలయ కమిటీ,హనుమాన్ జంక్షన్, మిర్యాలగూడ.

# అందరికీ ఆత్మీయ భరోసా పథకం వర్తింపచేయాలి

**- కమ్యూనిస్టు పార్టీ డిమాండ్.**

తిరుమలగిరి (సాగర్) జనవరి 30 (నిజం న్యూస్)ఉపాధి హామీ పనులు 20 రోజుల పూర్తి చేసిన వారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తామన్న నిబంధనలు ఎత్తివేయాలని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు వేములకొండ పుల్లయ్య ప్రభుత్వాన్ని కోరారు.గురువారం మండలం లోన రాజవరం గ్రామంలో సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశంలో సీనియర్ నాయకులు వేములకొండ పుల్లయ్య మాట్లాడుతూ భూమిలేని వ్యవసాయ కార్మికులందరికీ 12 వేల రూపాయలు ఇచ్చే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అర్హులైన వారందరికీ ఇవ్వాలని అన్నారు.ఉపాధి హామీ పనులు 20 రోజులు పని చేయాలని నిబంధనలను ప్రభుత్వం వెంటనే వెనుకకు తీసుకోవాలని అన్నారు. రేషన్ కార్డు అప్లై చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డ్ ఇవ్వాలని , 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకం అమలు చేసిన అది కొందరికే కాని అందరికీ కావడం లేదని అన్నారు. ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చి ప్రజలను మబ్బిపెట్టి కాలయాపన చేస్తున్నారు .కానీ సంవత్సరం గడుస్తున్నా ఇంతవరకు ఏ నిరుపేద కుటుంబానికి హామీ ఇచ్చిన పథకం పూర్తిగా అందలేదన్నారు. మార్పు కావాలి కాంగ్రెస్ రావాలి అని చెప్పిన అధికార ప్రభుత్వం సంవత్సరం గడుస్తున్నా కానీ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నారు అని సిపిఎం పార్టీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి జటావత్ రవి, ఎస్ఎఫ్ఐ నాగార్జునసాగర్ డివిజన్ అధ్యక్షులు నల్లబెల్లి జగదీష్, సిఐటియు మండల కార్యదర్శి షేక్



చాంద్పాషా, రాజవరం గ్రామ శాఖ కార్యదర్శి బుర్రి సైదయ్య, శివ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయాలి

ఆలేరు జనవరి 30 (నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పూజారి కుమారస్వామి గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలు అమలు చేయాలని కోరుతూ గురువారం ఆలేరు రెవెన్యూ అధికారి పూర్ణచందర్ కు బిజెపి పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆచరణ సాధ్యం కానీ హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిందని అన్నారు.ప్రజా పాలన అంటూ ప్రజల నుండి పదే పదే దరఖాస్తులు తీసుకోవడమే జరుగుతుంది గానీ ఇప్పటివరకు ఏ ఒక్క హామీ అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిపోతున్న కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇల్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా ఒక్కరికి కూడా రాలేదు.జనవరి 26న అర్ధరాత్రి నుంచి బ్యాంకు ఖాతాలో రైతు భరోసా పడుతుందని చెప్పి రైతులను మోసం చేస్తున్నారని అన్నారు.రైతులు రోజురోజు డబ్బుల కోసం పడిగాపులు కాస్తు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు.రైతులను ఇబ్బంది చేసిన ఏ ప్రభుత్వం నిలబడిన దాఖలాలు లేవని హెచ్చరించారు.అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు ఇవ్వాలని లేనిపక్షంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను చైతన్యపరిచి ప్రభుత్వంపై ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి తునికి దశరథ,మండల ప్రధాన కార్యదర్శి,వడ్డేమాన్ నరేందర్,మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు అర్చన,నాయకులు కంతుల శంకర్,యాదగిరి,సందీప్,వెంకటేష్,అమరేందర్,వడ్డేపల్లి



క ి ష ీ న ్ , బ ొ ై రి
మహేందర్,సారయ్య,సంపత్,ఆంజనేయులు,స్వామి,ప్రదీప్,గాదే వాసు,జి.పరశురాములు,శివ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్లకు విశ్రాంత భవనం కు స్థలం కేటాయించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేత



ఆలేరు జనవరి 30 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ హెడ్ క్వార్టర్స్ లో పెన్షనర్లకు విశ్రాంతి భవనం నిమిత్తమై స్థలం ఇవ్వాల్సిందిగా కోరుతూ ప్రభుత్వ విప్,ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య కు ఆలేరు క్యాంప్ కార్యాలయంలో టిపీపీఆర్పీఏ (తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్) సంఘ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి%ఁ%రాష్ట్ర కమిటీ సభ్యులు బొమ్మకంటి బాలరాజు ఆధ్వర్యంలో వారికి వినతి పత్రం అందజేయడం జరిగింది.అనంతరం వారికి సమస్యలు వివరిస్తూ,విశ్రాంత ఉద్యోగులు పలు రకాల ప్రభుత్వ పనులపై (పెన్షన్లు,దవఖానా,బ్యాంకు ,మండల రెవిన్యూ,మండల అభివృద్ధి కార్యాలయం తదితర పనుల నిమిత్తం) ఆలేరు పట్టణానికి వచ్చినప్పుడు,అనారోగ్య రీత్యా, వయోభారంతో చాలా ఇబ్బందులకు గురి అవుతుండడం జరుగుతుందనీ,ఆలేరులో తప్పక పెన్షనర్లకు విశ్రాంతి భవనం కావాలని వారికి తెలియజేయడం జరిగింది.ఇట్టి విషయంలో వారు సహృదయంతో సానుకూలంగా స్పందించి కలెక్టర్ తో మాట్లాడి మంజూరికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమం లో సంఘ జిల్లా కమిటీ సభ్యులు వీసం యాదగిరి,గోపరాజు లక్ష్మీనారాయణ,చింతకింది రామానుజం తదితరులు ఉన్నారు.

## 71వ జిల్లాస్థాయి సీనియర్ బాలుర కబడ్డీ జట్టు ఎంపిక

వలిగొండ జనవరి 30 (నిజం చెపుతాం) మండలంలోని మునగాల తుర్కపల్లి గ్రామంలో యాదాద్రి భువనగిరి జిల్లా 71వ సీనియర్ బాలుర కబడ్డీ జట్టును యాదాద్రి భువనగిరి జిల్లా కబడి అసోసియేషన్ ఉపాధ్యక్షులు బుర్ర మహేందర్ ఆధ్వర్యంలో ఎంపిక చేశారు. కబడ్డీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పూల నాగయ్య జిల్లాలోని వివిధ మండలాల గ్రామాల నుంచి వచ్చిన క్రీడాకారుల వారి యొక్క నైపుణ్యతను వారి ఆటా క్రమశిక్షణ చూసి ఫిబ్రవరి నెలలో అదిలాబాద్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు యాదాద్రి భువనగిరి జిల్లా క్రీడాకారులను గురువారం ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సురేష్, గ్రామ మాజీ ఎంపిటిసి పల్సం



సతీష్, మాజీ సర్పంచ్ గుండు శేఖర్, వార్డ్ మెంబర్ మద్రి సత్యనారాయణ, గ్రామశాఖ అధ్యక్షులు నోముల నరేందర్, పెంటా రెడ్డి, యాదవ సంఘం అధ్యక్షులు ఉడుత శంకరయ్య, పల్సం మత్స్యగిరి, గ్రామ ప్రజలు, యువకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ వర్ధంతి ఘనంగా నివాళులర్పించిన దైద రవీందర్



నకిరేకల్ జనవరి 30( నిజం చెప్తాం ) నకిరేకల్ పట్టణంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దైద రవీందర్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటం లో మహా నాయకులు , అహింస పురోహితుడు , జాతిపిత మహాత్మా గాంధీ స్వాతంత్ర్య సమరంలో వారి ఉద్యమ స్ఫూర్తిని , వారు చూపిన మార్గాన్ని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరారు

## రైల్వే స్టేషన్ లో మొబైల్ టికెటింగ్ మరియు నగదు రహిత టికెటింగ్ పై అవగాహన



- రైల్వే స్టేషన్ లో మొబైల్ టికెటింగ్ మరియు నగదు రహిత టికెటింగ్ పై అవగాహనమిర్యాలగూడ జనవరి 30 (నిజం చెపుతాం న్యూస్)మిర్యాలగూడ రైల్వే స్టేషన్ లో ఈ రోజు శ్రీ కమలాకర్ బాబు డివిజనల్ కమర్షియల్ మేనేజర్, గుంటూరు గారి ఆధ్వర్యంలో యూటిఎస్ మొబైల్ అప్లికేషన్ ద్వారా టికెట్ తీసుకునే విధానం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా, ప్రయాణీకులకు క్యూ లైన్ లో నిలబడాల్సిన అవసరం లేకుండా, యూటిఎస్ మొబైల్ అప్లికేషన్ ద్వారా త్వరితగతిన టికెట్ తీసుకోవచ్చని, తద్వారా ప్రయాణాన్ని సులభతరం చేసుకోవచ్చని వివరించారు. అలాగే, ప్రతి రైల్వే స్టేషన్ లో క్యూఆర్ కోడ్ సదుపాయం అందుబాటులో ఉందని, ప్రయాణీకులు నగదు రహిత ప్రయాణం చేసేందుకు రైల్వే వారు సౌకర్యాన్ని కల్పించారని తెలియజేశారు.ప్రయాణీకులు మొబైల్ అప్లికేషన్ ద్వారా త్వరగా టికెట్ తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ అవగాహన కార్యక్రమంలో నల్గొండ సెక్షన్ కమర్షియల్ ఇన్స్పెక్టర్ సతీష్ మరియు మిర్యాలగూడ కమర్షియల్ సూపర్వైజర్ గిరిబాబు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రయాణీకులకు మొబైల్ టికెటింగ్ మరియు నగదు రహిత టికెటింగ్ పై వివరణాత్మక అవగాహన కల్పించడమైంది.

## డిప్యూటీ సీఎం ను మర్యాదపూర్వకంగా కలిసిన మాదర్ శంకర్



వలిగొండ జనవరి 30 (నిజం చెపుతాం) గురువారం రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ హైదరాబాదులో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కను మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మాదా లావణ్య శంకర్, బూరుగు ఉపేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

## గాంధీ వర్ధంతి కి నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు





మునుగోడు జనవరి 30 (నిజం న్యూస్): మన ప్రియతమ నాయకులు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారి మునుగోడు వ్యక్తిగత క్యాంప్ కార్యాలయంలో ఈరోజుమహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నివాళులు అర్పించడం జరిగింది . ఈ కార్యక్రమంలో మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి, జిల్లా కన్వీనర్ చలి చీమల యాదగిరి,వేమిరెడ్డి జితేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న, తాటికొండ సైదులు, మాధగోని రాజేష్ గౌడ్, నడింపల్లి యాదగిరి, మాజీ ఎంపీటీసీ పందుల భాస్కర్, జిట్టగోని యాదయ్య, కాంగ్రెస్ నాయకులు సాగర్ల లింగస్వామి, ఆర్ ఎల్ సైదులు,మాధగోని దేవలోకం, తీగల స్వామి, దుబ్బ ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు...

## సిసి రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభం



యాదగిరిగుట్ట,జనవరి30(నిజంచెపుతాం) యాదగిరిగుట్ట మండలం చిన్న గౌరాయపల్లి గ్రామంలో ఉపాధి హామీ మరియు యస్.డి.ఎఫ్ నిధులలో మంజూరు కాబడిన రూ.8 లక్షలతో నిర్మాణం చేపడుతున్న సిసి రోడ్లు కు కాంగ్రెస్ నాయకులు హాజరై పనులను ప్రారంభంచరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అహర్నిశలు శ్రమిస్తున్నారని కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ చూపిన బాటలో పయనించాలి



చౌటుప్పల్,జనవరి 30(నిజం చెపుతాం): అహింసా మార్గంలో భారతదేశానికి స్వాతంత్రాన్ని తీసుకువచ్చిన మహాత్మా గాంధీ చూపిన బాటలో యువతరం పయనించాలని గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ట్రస్టు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి,రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాంధారి ప్రభాకర్ తెలిపారు. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. స్థానిక గాంధీ పార్కులోని మహాత్ముడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మహాత్మా గాంధీని ప్రపంచ దేశాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయన్నారు.యువత గాంధీని ఆదర్శంగా తీసుకొని సమాజ సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ మండల అధ్యక్షురాలు వెన్ రెడ్డి సంధ్య,ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఉజ్జిని మంజుల. కోశాధికారి పోలోజు శ్రీలత శ్రీనివాస్ చారి. ఉపాధ్యక్షురాలు బొబ్బిళ్ళ సంధ్య, ప్రతినిధులు వనం మమత రాజు, ముటుకుల్లోజు నీరజ ప్రభాకర్, విశ్వనాధుల ఝాన్సీరాణి,యానాల రాధిక. మునుకుట్ల పద్మావతి,కాసుల కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ





తంగళ్లపల్లి, జనవరి 30, (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రంలో సీఎం సహాయ నిధి నుండి గ్రామ శాఖ అధ్యక్షుడు నరసింగం గౌడ్ చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కులను అందించడం జరిగింది. పరికీపండ్ల సత్తవ్వ 8,500, ఆర్. రమేష్ 22500, ఆకుల. శ్రీధర్ గౌడ్ 60,000, సళ్ళంగుల మణెమ్మ15,000, ధ్యావన వేణి పోచవ్వ11,000, ఈ సందర్భంగా ఆపత్కాల సమయంలో ఆరోగ్య అవసరాలకు చేదోడుగా నిలుస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి, నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి కి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ టోని కి కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ 420 హామీలపై గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన బీఆర్ఎస్

### - మహాత్మా.. సీఎం రేవంత్ రెడ్డికి బుద్ధి ప్రసాదించు:సట్టు తిరుమలేష్

రాజపేట, జనవరి30(నిజంచెపుతాం) రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినప్పటికీ ఏ ఒక్క హామీని అమలు చేయలేదని ఆరోపిస్తూ. గురువారం బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్ ఆధ్వర్యంలో మండల పార్టీ నాయకులతో కలిసి రాజపేట మండల కేంద్రంలో గాంధీ చౌరస్తాలో గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తిరుమలేష్ మాట్లాడుతూ. అలవి కానీ హామీలతో కాంగ్రెస్ అధికారం చేపట్టిందని. తీరా గెలిచాక ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని విమర్శించారు. రూ.4 వేల పెన్షన్, తులం బంగారం, రైతు





భరోసా రూ. 15 వేలు, మహిళలకురూ.2500 లు ఇలా అనేక హామీలను విస్మరించిందని మండిపడ్డారు.ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా ప్రశ్నించే గొంతుకలపై ఉక్కు పాదం మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు ప్రజల తరఫున పోరాడుతామని ఇన్ని కేసులు పెట్టిన పేదో ప్రజల కోసం బీఆర్ఎస్ పార్టీ పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సాగునీటి సాధన జేఏసీ కన్వీనర్ జస్వంత్, మదర్ డైరీ మాజీ డైరెక్టర్ వెంకట్ రామ్ రెడ్డి,బీఆర్ఎస్ మండల మహిళ అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి,మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుర్రం నరసింహులు,మాజీ సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు బెడిదే వీరేశం, గోపగాని యాదగిరి గౌడ్, ఇప్ప సిద్ధులు, అంకతి సుదర్శన్, పుల్లయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాలక వర్గాలు గ్రామీణ ప్రాంతాల యువతకు క్రీడారంగంలో నైపుణ్యాన్ని కల్పించాలి

### - ఎస్.ఎఫ్.ఐ మాజీ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి మల్లేశం

ఆలేరు జనవరి 30 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ఎస్.ఎఫ్.ఐ మరియు డివైఎఫ్ఐ కమిటీల ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది.దినికి సంబంధించిన బహుమతుల ప్రదానోత్సవం ఆలేరు పట్టణం లోని స్థానిక ప్రభాకర్ హాస్పిటల్ ఆవరణలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రదానోత్సవం కు ముఖ్య అతిథిగా ఎస్.ఎఫ్.ఐ మాజీ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి మల్లేశం హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న గ్రామీణ ప్రాంత విద్యార్థులకు,యువతకు క్రీడా రంగంలో నైపుణ్యాన్ని కల్పించాలని అలాగే విద్యార్థినిలు చదువులోనే కాకుండా అన్ని





రంగాల్లో ముందుండాలని మహిళలు సృజనాత్మక నైపుణ్యానికి ప్రతి బింబాలు ముగ్గులు అని అన్నారు.వారి ప్రతిభను వెలికితీసేందుకే ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగ పడతాయి అని విద్యార్థినిలు ఎవ్వరికీ భయపడకుండా ప్రస్తుతమున్న సమాజంలో అన్ని రంగాల్లో ముందుండాలని తమ వ్యక్తిగత జీవితంలోనే కాకుండా దేశ ఉజ్వల భవిష్యత్తు కు అండగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డి వై ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్,ఎస్ ఎఫ్ ఐ మాజీ డివిజన్ సెక్రటరీ ఎం ఎ ఇక్బాల్,ఎస్ ఎఫ్ ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్,డి వై ఎఫ్ ఐ పట్టణ కార్యదర్శి బోనగిరి గణేష్,ఎస్ ఎఫ్ ఐ మండల అధ్యక్షులు పుట్టల విద్యాసాగర్,మండల ఉపాధ్యక్షులు డి వై ఎఫ్ ఐ సభ్యులు మాధాను నవీన్,మద్దెల సాయి గణేష్,సభ్యులు మొగిలిపాక నిరంజన్,సాయిని కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థ ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి...

### -సాగునీటి సాధన రైతు జేపసీకి పూర్తి మద్దతు
### -బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ గౌడ్

రాజపేట,జనవరి30(నిజంచెపుతాం) రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ సత్తా చూపించాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి అశోక్ గౌడ్, సీనియర్ నాయకులు కానుగంటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం రాజపేట మండల పార్టీ అధ్యక్షుడు రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ. మోసపూరిత హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వ నిజస్వరూపం ఏడాది కాలంలోనే ప్రజలకు తెలిసిందన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక బీజేపీ కార్యకర్త పార్టీకి సైనికుల్లా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. రాజపేటకు మండలానికి సాగు జలాలు తీసుకువచ్చి మండలంలో ఉన్న అన్ని చెరువులను నింపాలని డిమాండ్ చేశారు. రాజపేట మండల రైతు జెపిసీకి బీజేపీ పూర్తి మద్దతు ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన





6 గ్యారంటీలను అమలు చేయాలని అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందజేయాలని డిమాండ్ చేశారు. అనంతరం రాజపేట మండల తహశీల్దార్ కి వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మొర్చా అధ్యక్షురాలు బుల్లెట్ మాధురి, జిల్లా కార్యవర్గ సభ్యులు పుట్ట వీరయ్య,మండల కిసాన్ మోర్చ అధ్యక్షులు మెందు భగవాన్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శులు గవ్వల సిద్దేశ్వర్, గుజ్జ రామచంద్రం, సీనియర్ నాయకులు గాండ్ల నర్సింగా రావు, ఎస్టి సెల్ నాయకులు శ్రీను నాయక్ జిల్లా బీజేవైఎం నాయకులు బూరుగు శేఖర్ రెడ్డి బీసీ బీసీ మోర్చా అధ్యక్షులు కాకల్ల నవీన్, రాజపేట టౌన్ అధ్యక్షులు సాధారణ శంకర్ బర్మా శ్రీశైలం, బూరుగు వెంకట్, రంగ నరేష్ గౌడ్ మరియు జిల్లా నాయకులు మండల నాయకులు భూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# సాఫ్టువేర్ ఉద్యోగి బలవన్మరణం...

చౌటుప్పల్,జనవరి 30(నిజంచెపుతాం): చౌటుప్పల్ మండలం మల్కాపురం గ్రామ శివారులో పైపుల కంపెనీ వద్ద సాఫ్ట్ వేర్ ఉద్యోగి బలవన్మరణానికి పాల్పడ్డ సంఘటన చోటుచేసుకుంది. చౌటుప్పల్ సిఐ జి. మన్మధ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ జిల్లా జగిత్యాల పట్టణానికి చెందిన పిప్పరి శ్రీనివాస్ కు ఇద్దరు సంతానం.కుమారుడు పిప్పరి వినీత్(26), కుమార్తె పిప్పరి సంయుక్త (22),వీరి కుటుంబం 3 సంవత్సరాల క్రితం నుండి సికింద్రాబాద్ లోని నుండి వేస్ట్ మారేడ్ పల్లిలో నివాసం ఉంటున్నారు.వినీత్ జాను అను అమ్మాయి ద్వారా ఒక సాఫ్ట్ వేర్ కంపెనీలో ఉద్యోగిగా చేరి,ఇద్దరు అదే కంపెనీలో పనిచేస్తున్నారు.తర్వాత వినీత్,జానులు ఇరువురు ఫ్రెండ్లీగా మూవ్ అవుతుండగా,వారి మధ్యలో మనస్పర్ధలు వచ్చాయి.తేదీ 29- 1-25న మధ్యాహ్నం సుమారు 1:00 గంటలకు తన గురించి కంపెనీ హెచ్ఆర్ కు జాను అను అమ్మాయి ఫిర్యాదు చేయడంతో,తీవ్ర నిరుత్సవానికి గురైన వినీత్ తెలంగాణ తన జీవితాన్ని ముగించాలనుకుని, వెంటనే ఆఫీస్ నుండి తన మోటార్ సైకిల్ టీఎస్18 ఎఫ్ 8590 పై బయలుదేరాడు.రాత్రి సుమారు 8:20 గంటలకు మృతుడు తన సోదరికి నేను సూసైడ్ చేసుకుంటున్నానని ఫోన్ చేశాడు.మ్యూచువల్ ఫండ్స్ గురించి కూడా తెలిపి,తాను ఉన్న చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం శివారులోని లొకేషన్ ను కూడా షేర్ చేశాడు.వెంటనే అతని సోదరి వారి అన్న ఫ్రెండ్స్ సాయి కృష్ణ మరియు ప్రణీత్ జరిగిన సంఘటన తెలిపి లొకేషన్ కూడా షేర్



చేసింది.వారు మల్కాపురం శివారులోకి వచ్చి చూడగా పెట్రోల్ మీద పోసుకొని,నిప్పు అంటించుకొని కాలిన గాయాలతో అప్పటికే అతను మృతి చెంది ఉన్నాడన్నారు.ఈ సంఘటనపై మృతుని తండ్రి మాట్లాడుతూ తన కుమారుడు జాను అనే అమ్మాయి కలహం వలనే ఆత్మహత్య చేసుకున్నాడని వాపోయాడు.జాను అనే అమ్మాయి పై చట్టరీత్యా చర్యలు తీసుకొని, తనకు న్యాయం చేయాల్సిందిగా స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.మృతుని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సిఐ తెలిపారు.

## గాంధీ కి ఘననివాళి...

చందుర్తి జనవరి 30(నిజం న్యూస్) మండలంలోని సనుగుల ప్రాథమిక పాఠశాల లో నేడు మహాత్మ గాంధీ వర్దంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాల వేసి ఉపాధ్యాలు విద్యార్థులు ఘన నివాళులు అర్పించారు, ప్రధానోపాధ్యాయులు కటుకూరి ముఖేష్ మాట్లాడుతూ అహింస సత్యాగ్రహం అనే ఆయుదాలతో భారత స్వాతంత్ర్య సంగ్రామంలో బ్రిటీష్ వారిపై పోరాటం చేసిన యోదుడు జాతిపిత మహాత్మ గాంధీ అని ప్రధానోపాధ్యాయులు అన్నారు, సుమారు రెండువందల ఏల్లు పరిపాలించిన బ్రిటిష్ దాస్య శృంకలాల నుండి భారతీయులు చేసిన బ్రిటిష్ వ్యతిరేక పోరాటానికి నాయకత్వం వహించి భారత దేషానికి 15 ఆగష్టు1947న స్వాతంత్ర్య సిద్దించుటలో గాంధీ చేసిన పోరాటాన్ని ప్రపంచ దేషాలు కొనియాడాయని వారి నాయకత్వంలో భారతదేశంలో జరిగిన ప్రధాన ఉద్యమాలు చంపారన్ ఇండిగో సత్యాగ్రహం, ఖేడా రైతుల ఉద్యమం, అహ్మదాబాద్ మిల్లు-కార్మికుల ఉద్యమం, క్విట్ ఇండియా ఉద్యమం ప్రధానమైనవని సత్యాన్ని భోదించాలి హింసకు తావివ్వ కూడదని గాందీజీ అన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొరెపు శ్రీనివాస్, న్యాతరి నాగమణి, చింతల హరిష్మా, ఎగోలం మాదవి, యాస నవ్యలు పాల్గొన్నారు.





Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## జాతీయ బిసి యువజన సంఘం ఆధ్వర్యంలో గ్రామ శాఖల నియామకం:



ముస్తాబాద్, జనవరి 30, (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా, తప్పకజాతీయ బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు దండు వినోద్ సమక్షంలో మండల అధ్యక్షుడు శీల ప్రశాంత్ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాలకు గ్రామ శాఖ అధ్యక్షులను నియమించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జాతీయ కార్యదర్శి అమరగొండ అజయ్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో మండల గౌరవ అధ్యక్షుడు రంజాన్ నరేష్, మండల ఉపాధ్యక్షుడు మెరుగు నవీన్, మండల కోశాధికారి ఊరడి ప్రశాంత్, మీరుదొడ్డి భాను, తాడేపు కొమురయ్య, డికొండ దశరథం, అగ్రహారం కిషన్, దాప మహేష్, ఆకారపు రాకేష్, నర్మాల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## చందుర్తి మండల క్రీడాకారులకు శుభవార్త

### -ఫిబ్రవరి రెండవ తేదీన కబడ్డీ, వాలీబాల్, రన్నింగ్ షటిల్




చందుర్తి జనవరి 30(నిజం న్యూస్):చందుర్తి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో స్థానిక క్రీడాకారులు పోంచెట్టి రాకేష్, మేడిశెట్టి శ్రీహరి, గొల్లపల్లి రాంబాబు, నక్క డిష్, గుగ్గిళ్ల సాగర్, మర్రి తిరుపతి, మేడిశెట్టి మనోజ్ తదితరులు మాట్లాడుతూ... నెహ్రూ యువ కేంద్ర, మై భారత్, చందుర్తి వాలీవింగ్స్ క్లబ్ ఆధ్వర్యంలో తేదీ ఫిబ్రవరి 2వ తేదీ ఆదివారం రోజున చందుర్తి మండల పరిధిలోని బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ కబడ్డీ, వాలీబాల్, రన్నింగ్ షెటిల్ పోటీలు హై స్కూల్ ఆవరణలో నిర్వహించడం జరుగుతుంది. వాలీబాల్, కబడ్డీ మొదటి బహుమతి వారికి 4 వేల రూపాయల క్రీడా సామాగ్రిని మరియు మెడల్స్ సర్టిఫికెట్ అందించబడును. సెకండ్ విన్నర్ కి ట్రోఫీ మెడల్స్ సర్టిఫికెట్స్ అందించబడును. అదేవిధంగా కార్యక్రమంలో పాల్గొన్న క్రీడాకారులకు సర్టిఫికెట్లు ఇవ్వబడును. ఆసక్తి గల క్రీడాకారులు మేడిశెట్టి శ్రీహరి 9676052333, గొల్లపలి రాంబాబు 7013469559 లను సంప్రదించగలరు.

## ఫిబ్రవరి 07న, ఎస్సీ వర్గీకరణ అమలుకై చలో హైదరాబాద్



ఇల్లంతకుంట జనవరి 30(నిజం చెపుతాం ) వెయ్యి గొంతులు లక్ష డప్పుల మహా ప్రదర్శన విజయ వంతం చేయుటకు పద్మ శ్రీ అవార్డు గ్రహీత జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు, ఇల్లంతకుంట మండలం వెంకటాపూర్ గ్రామంలో ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షుడు మంద రాజు ఆధ్వర్యంలో మాదిగల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది, ఈ సందర్భంగా అయన మాట్లాడుతూఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలనీ డిమాండ్ చేస్తూ.. ఫిబ్రవరి 07 న హైదరాబాద్ లో నిర్వహిస్తున్న వెయ్యి గొంతులు లక్ష డప్పుల మహా ప్రదర్శన కు ప్రతి మాదిగ బిడ్డ, మేధావులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, సంకన డప్పు వేసుకొని పెద్ద ఎత్తున తరలి రావడానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎం ఆర్ పి ఎస్ వెంకటాపూర్ ( తిప్పాపూర్) గ్రామ శాఖ అధ్యక్ష, కార్యదర్శులను, కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎం ఆర్ పి ఎస్ వెంకటాపూర్ (తిప్పాపూర్) నూతన కార్యవర్గం, అధ్యక్షులు, జెరిపోతుల, ఉపాధ్యక్షులు, జెరిపోతుల రాజు, దుబ్బ అరవింద్, కొట్టేపెల్లి అజయ్, ప్రధాన కార్యదర్శి, బొర్రా సుమన్, తదితరులను కార్యవర్గ సభ్యులు గా నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహేందర్ గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా - కాంగ్రెస్ శ్రేణుల ఘన నివాళి



చందుర్తి జనవరి 30(నిజం న్యూస్): చందుర్తి మండలం ఏనగల్ గ్రామంలో మండల శాఖ ఆద్వర్యంలో జాతి పిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ దేశానికి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు..

## దేవాలయాల భూములకు సంబంధించిన పి.జి.ఆర్.ఎస్. పిటిషన్లపై విచారణ



నిజం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి జనవరి 30 తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బిక్కవోలు గ్రామంలో శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయం వద్ద అనపర్తి మండలం మహేంద్రవాడ గ్రామంలో దేవాలయాల భూములకు సంబంధించిన పి.జి.ఆర్.ఎస్. పిటిషన్లపై తూర్పుగోదావరిజిల్లా దేవదాయ శాఖ అధికారి కే.నాగేశ్వరావు మరియు దేవదాయ శాఖ ల్యాండ్ ప్రొడక్షన్ సెల్ డిప్యూటీతాసిల్దార్,సర్వేయర్(రామచంద్రపురం),తనిఖీ దారు,దేవాదాయ శాఖ అనపర్తి మండలం ఎంఈఓ,అనపర్తి మండలం డి.టి,వి.ఆర్.ఓ,గ్రామ సర్వేయర్లు పిటీషనర్స్ తో విచారణ నిర్వహించారు, అనంతరం ప్రతిపూర్వత్రాలు పంపిస్తామని తెలియజేశారు

## గంజాయి అక్రమంగా కలిగి ఉన్న నలుగురు నిందుతులు అరెస్టు

### - విజయనగరం పట్టణ సిఐ ఎన్ శ్రీనివాస్...



నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో(విజయనగరం): విజయనగరం 1వ పట్టణ పోలీసులకు పట్టణంలో కంటోన్మెంటు ఏరియా రైల్వే కాలనీ ప్రాంతంలో బుధవారం నలుగురు వ్యక్తులు గంజాయి అమ్ముతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాలతో 1వ పట్టణ సీఐ ఎన్.శ్రీనివాస్ మరియు సిబ్బంది విజయనగరం పట్టణంలో కంటోన్మెంటు ఏరియా రైల్వే కాలనీ గూడ్స్ షెడ్ వద్ద నలుగురు అనుమానిత వ్యక్తులను పట్టుకుని తనిఖీ చేయగా, వారి వద్ద సుమారు రెండు కేజీల గంజాయి ప్యాకెట్లు దొరికినట్లుగా సీఐ శ్రీనివాస్ తెలిపారు. నిందితులను విచారణ చేయగా వారిలో ఇద్దరు ఎస్. కోటకు చెందిన (1) బోరమాల తరుణ్ తేజ (వయస్సు 19 సం౹౹లు) (2) సంపంగి బార్గవ్ (వయస్సు 19 సం౹౹లు) విజయనగరం పట్టణానికి చెందిన (3) సిరికి సాగర్ (వయస్సు 19 సం౹౹లు) మరియు (4) విజయనగరం పట్టణం జొన్నగుడ్డికి చెందిన పావాడ సాయి చైతన్య (వయస్సు 27 సం?లు)గా గుర్తించామన్నారు. ఈ నలుగురు వ్యక్తులు గంజాయిని కొనుగోలు చేసి, చిన్న ప్యాకెట్లుగా చేసి పట్టణంలో పలు ప్రాంతాల్లో విక్రయిస్తున్నట్లుగా విచారణలో గుర్తించామన్నారు. గంజాయి అమ్ముతుండగా పక్కా సమాచారంతో పట్టుకున్న నిందితులను, రెవెన్యూ అధికారుల సమక్షంలో తనిఖీ చేసి, వారి వద్ద నుండి రెండు కేజీల గంజాయిని సీజ్ చేసి, కేసు నమోదు చేసి, నిందితులను అరెస్టు చేసి రిమాండుకు తరలించామని సిఐ తెలిపారు. వీరితో పాటు ఒక మైనరు (జె.సి.ఎల్.) కూడా ఉన్నట్లుగా వన్ టౌన్ సిఐ శ్రీనివాసరావు తెలిపారు. నిందితులను అరెస్టు చేయుటలో క్రియాశీలకంగా పని చేసిన వన్ టౌన్ సిఐ శ్రీనివాస్, ఎస్ఐ రామ గణేష్ మరియు ఇతర పోలీసు సిబ్బందిని డిఎస్పీ ఎం. శ్రీనివాసరావు అభినందించారు.

## జర్నలిస్ట్ సలీం ఇక లేరు...

### - ఎట్టకేలకు లభ్యమైన మృతదేహం
### - సలీం గా గుర్తించిన కుటుంబ సభ్యులు



నిజం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి జనవరి 30తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం: వ్యక్తిగత సమస్యలు నేపథ్యంలో ఈనెల 9న సామర్లకోట కెనాల్ లో దూకి గల్లంతైన జర్నలిస్ట్ షేక్ సలీం మృతదేహం ఎట్టకేలకు బుధవారం లభించింది. అదే కెనాల్ లో సంఘటనకు సుమారు కిలో మీటర్ దూరం లో సలీం మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. ఘటన జరిగి సుమారు 20రోజులు కావడంతో మృతదేహం బాగా గుర్తు పట్టలేని విధంగా మారిపోయింది. అయితే వేసుకున్న దుస్తులు, ఇతర ఆనవాళ్ళతో అది సలీం మృతదేహం గా కుటుంబ సభ్యులు గుర్తించారు. చాల రోజులుగా మృతదేహం లభించకపోవడంతో సలీం చనిపోలేదని, ఎక్కడికో వెళ్లి పోయి క్షేమంగానే వుండి వుంటాడని తొలుత మిత్రులంతా భావించి ఊపిరి పిల్చుకున్నారు. గుర్రపు డెక్కలో కూరుకుపోవడం వల్ల ఇన్ని రోజులు మృత దేహాన్ని ఎవరూ గుర్తించలేకపోయారు. జర్నలిస్ట్ నిఘా దిన పత్రిక ఎడిటర్ గా సలీం అందరికి సుపరిచితుడు. బిక్కవోలు వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎమ్ అశోక్ మరియు యూనియన్ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు,ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని శ్రద్ధాంజలి ఘటించారు . వారు కుటుంబ సభ్యులుకు ప్రగాఢ సానుభూతి తెలియచేశారు

## ఊలపల్లి ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన ఎం ఈ ఓ 2 :-పూర్ణచంద్రరావు



తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం ఊలపల్లి గ్రామంలోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ 2 పూర్ణచంద్రరావు సందర్శించారు అక్కడ నిర్వహిస్తున్న పరీక్షావిధానాన్ని పరిశీలించారు అనంతరం మండల ప్రజాపరిషత్ మెయిన్ స్కూల్ ని సందర్శించి జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి మహాత్మా గాంధీ స్వతంత్రం కోసం ఏ విధంగా పోరాటం చేశారో విద్యార్థులకు వివరించి ఆయన స్ఫూర్తితో అందరూ దేశభక్తి కలిగి ఉండాలని తెలియజేశారు. అనంతరం డాక్టర్ జ్యోతిక మరియు మెడికల్ సిబ్బందితో కలిసి పిల్లలకు సీజనల్ ఫీవర్స్ మరియు అనారోగ్యానికి గురి కాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు తరువాత డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనపథకం ద్వారా అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి రుచిచూశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగేంద్రప్రసాద్,డాక్టర్ జ్యోతిక,ఏ.ఎన్.ఎం యోగేశ్వరి,ఆశ వర్కర్ దీప.పార్వతమ్మ మరియు ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు

## కోటి 50 లక్షలు నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు

### - మంత్రులకు, ప్రభుత్వ విప్ చిత్రపటానికి పాలాభిషేకం



చందుర్తి జనవరి 30(నిజం న్యూస్ ): చందుర్తి మండలంలోని మరిగడ్డ గ్రామం నుండి ఎనగల్ గ్రామానికి వెళ్లే బీటీ రోడ్డు ఒక కోటి 50 లక్షల రూపాయలు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరుకు కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్ సీతక్క, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ల చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, ఎనగల్ గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## త్వరలో కారుణ్య నియామకాలకు ఊరట కల్పించనున్న ఏపీ ప్రభుత్వం




నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో (అమరావతి):ఆంధ్రప్రదేశ్ లో కరోనాతో మరణించిన పంచాయతీ రాజ్ శాఖ ఉద్యోగుల కుటుంబాలకు ఏపీ ప్రభుత్వం త్వరలో ఊరట కల్పించనుంది. కారుణ్య నియామకాల ఫైల్ ను ఆర్థిక శాఖ సీఎం చంద్రబాబు వద్దకు పంపింది. సీఎం గ్రీన్ సిగ్నల్ ఇస్తే 1,488 పోస్టులు భర్తీ కానున్నాయి. కరోనా కారణంగా 2,917 మంది ఉద్యోగులు చనిపోగా, కారుణ్య నియామకాలకు 2,744 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో 1,488 మందికి ఉద్యోగాలు ఇవ్వాలని నిర్ణయించగా, 1,149 అప్లికేషన్లు పెండింగ్ లో ఉన్నాయి.

## జాతిపితకు నివాళులు అర్పించిన మానవ హక్కుల పరిరక్షణ సంఘం

ఆదోని జనవరి 30 (నిజం న్యూస్ రిపోర్టర్ శంకర్) మానవ హక్కుల పరిరక్షణ సంఘం అధ్యక్షులు సురేష్ కుమార్ అధ్వర్యంలో జాతిపిత మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించినడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాత్మగాంధీ చూపిన శాంతి అహింస మార్గంలో ప్రజా హక్కుల పరిరక్షణ కోసం ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు ప్రజా హక్కుల పరిరక్షణ కోసమే సంస్థ ఆవిర్భవించిందని ప్రజల హక్కులకు భంగం కలిగినప్పుడు భాదితులకు ముందుండి పోరాడుతామని అన్నారు ముందు ముందు ప్రజలకు తమ హక్కులపై అవగహన కలిగిస్తామని అన్నారు ,ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శంకర్ జిల్లా కో ఆర్డినేటర్ గోవిందు, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున,మెంబర్లు ప్రభాకర్, శ్రీనివాస్, రమేష్,నాగరాజు,సక్కరప్ప,శ్రీదర్ గౌడు, పాల్గొన్నారు

## వివేకానందపార్కులో గాంధీజీకి దూసర్లపూడి ఘన నివాళులు



నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో (కాకినాడ జిల్లా):మహాత్మా గాంధీజీ (మోహన్ దాస్ కరమ్ చంద్ గాంధీ) 77వ వర్ధంతి సందర్భంగా సామాజిక వేత్త దూసర్లపూడి రమణ రాజు వివేకానంద పార్కు ఆవరణలోని మహాత్ముని విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. గాంధీ ఆశించిన గ్రామ స్వరాజ్యాన్ని స్థానిక స్వపరిపాలన సాధించే దిశగా వర్ణ వివక్షకు వ్యతిరేకంగా పోరాడాలని మద్యపాన మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా యువతరాన్ని తలిదండ్రులు కాపాడుకోవాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.

## విస్తృత ప్రచారం చేపట్టిన కూటమి యంఎల్సి అభ్యర్థి పేరాబత్తుల



నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో (కాకినాడ జిల్లా):ఉమ్మడి కూటమి ఉభయ గోదావరి జిల్లా యంఎల్సి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం కాకినాడ జిల్లాలోని పలు నియోజకవర్గం లలో స్థానిక కూటమి నేతలను కలుపుకొని విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. గురువారం పిఠాపురం నియోజవర్గంలో కూటమి నేతలతో కలసి ప్రచారం చేపట్టారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ శాసనమండలి సభ్యులు వేపాడ చిరంజీవి రావు, కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్, పిఠాపురం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వర్మ, స్థానిక గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు మరియు ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాపట్ల శ్రీనివాస ఆటోమొబైల్స్ హీరో షోరూం నందు స్కూటీ లాంచ్ ప్రోగ్రాంలో పాల్గొన్న పల్లం సరోజిని , షోరూం నిర్వాహకులు



బాపట్ల (నిజం చెప్తాం) బాపట్ల నియోజకవర్గం బాపట్ల మార్కెట్ యార్డ్ ప్రక్కన ఉన్న శ్రీనివాస ఆటోమొబైల్స్ హీరో షోరూం నందు డెస్టినీ125 స్కూటీని నూతనంగా లాంచ్ చేయడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని స్కూటీని లాంచ్ చేసిన బాపట్ల మహిళా పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పల్లం సరోజిని జీవన్ మరియు బాపట్ల మహిళా టీం చేత, షో రూమ్ నిర్వాహకులు వెంకట సురేష్ ,ప్రశాంతి గారిచే లాంచ్ చేయడం జరిగినది ఈ కార్యక్రమానికి షోరూం సిబ్బంది మరియు తెలుగుదేశం పార్టీ మహిళలు ,నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది

# ఇంటర్ పరీక్షల రద్దు పై వివరణ ఇచ్చిన ఇంటర్ బోర్డు

నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో (అమరావతి):రాష్ట్రంలోని ఇంటర్మీడియట్ విద్యలో ప్రతిపాదిత సంస్కరణలపై వచ్చిన సూచనల మేరకు ఇంటర్ ఫస్ట్ ఇయర్ పబ్లిక్ పరీక్షలు రద్దు చేయాలని ఇంటర్ బోర్డు నిర్ణయించిన సంగతి విధితమే, అయితే ఈ విధానం వచ్చే ఏడాది నుంచి అమలు చేయనున్నట్లు ఇంటర్ బోర్డు గతంలో పలుమార్లు చెప్పింది. అయితే ఈ నిర్ణయంపై ఇంటర్ బోర్డు యూటర్న్ తీసుకున్నట్లు తెలుస్తుంది. జాతీయ విద్య పరిశోధన, శిక్షణ మండలి (ఎన్సీఈ ఆర్టీ) సిలబస్ అమలు, పరీక్షల నిర్వహణ, అంతర్గత మార్కుల విధానం లాంటి పలు ప్రతిపాదనలను ఇటీవల ఇంటర్మీడియట్ విద్యామండలి ప్రకటించింది.దీనిలో భాగంగా ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలకు బదులుగా అంతర్గత పరీక్షల విధానం అమలు చెయ్యాలని ఇంటర్ బోర్డు భావించింది. ఈ ప్రతిపాదనలపై జనవరి 26 వరకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించింది. ఈ సూచనల మేరకు ఇంటర్మీడియట్ మొదటి ఏడాది విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు యథాతథంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. పరీక్షలు నిర్వహించకపోతే విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టరని, దీంతో విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు తగ్గిపోతాయని,పలు సూచనలు అందిన నేపథ్యంలో, ఈ సూచనల మేరకు ఇంటర్ బోర్డు అంతర్గత మార్కుల విధానం ప్రతిపాదనలను విరమించుకోనుంది. ఎన్సీఈఆర్టీ సిలబస్ అమలు చేస్తూ ప్రస్తుతం ఉన్న విధానంలోనే ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు నిర్వహించాలని ఇంటర్ బోర్డు భావిస్తుంది. గణితంలో గతంలో మాదిరి ఏ, బీ పేపర్లు ఉండవు. రెండింటిని కలిపి ఒకే పేపర్గా ఇస్తారు. వృక్ష, జంతు శాస్త్రాలు కలిపి జీవశాస్త్రంగా ఒకే పేపర్ ఉంటుంది. రెండు భాష సబ్జెక్టుల్లో ఆంగ్లం తప్పనిసరిగా ఉంటుంది. మరో భాష సబ్జెక్టును విద్యార్థులు ఐచ్ఛికంగా ఎంపిక చేసుకోవచ్చు. వీటన్నింటిపై త్వరలో ఇంటర్మీడియట్ విద్యా మండలి సమావేశం నిర్వహించి తీర్మానాలు



చేయనుంది.కాగా ఈ ఏడాది మార్చి 1వ తేదీ నుంచి 19వ తేదీ వరకు ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు, అలాగే మార్చి 3వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ఇంటర్ రెండో సంవత్సరం పరీక్షలు నిర్వహించనున్న సంగతి తెలిసిందే.

# కంటి చూపు విషయంలో శ్రద్ధ వహించండి




కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) జనవరి 30:- ..కంటిచూపు విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఐఏఎస్ సూచించారు. స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా ఆర్ఎస్ హాస్పిటల్, రే ఆప్టిక్స్ సంయుక్త నిర్వహణలో, కాకినాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కొండయ్యపాలెం శారదమ్మ ఆలయం వద్ద గల నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని గురువారం సాయంత్రం కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఐఏఎస్ పరిశీలించారు. ఈ శిబిరంలో నగరపాలక పారిశుద్ధ్య, ఇతర సిబ్బందికి సంపూర్ణ కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఎవరికైనా శస్త్ర చికిత్స అవసరమైతే వారికి వైద్యం అందించేలా ఏర్పాట్లు చేశారు. అవసరమైన వారికి సబ్సిడీపై కళ్లజోళ్ళు అందించారు. సుమారు 132 మంది ఈ వైద్య పరీక్షల్లో తమ కళ్లను పరీక్షించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ ఓ డాక్టర్ పృథ్వీచరణ్, రే ఆప్టిక్స్ మేనేజర్ రవికిశోర్, నగరపాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం వీరశైవులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**- వీరశైవ లింగాయతులను ఓబీసీ లో చేర్చాలని వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి**

**- కృతజ్ఞతలు తెలిపిన పలువు లింగాయతి నాయకులు**

ఆదోని జనవరి 30 రాష్ట్రంలో ఉన్న వీర శైవులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి గురువారం జాతీయ ఓబీసీ కమీషన్ సభ్యులకు వినతిపత్రం ఇవ్వడంతో వీర శైవులు కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024 ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం వీరశైవ లింగాయతులకు పలు హామీలు ఇవ్వడం జరిగిందని రాష్ట్రంలోబిసి-డి గా ఉన్న వీరశైవులను ఓబీసీ జాబితాలోకి చేర్చాలని ఎన్నికల సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వీరశైవులు కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయాలని పలువురు వీరశైవ నాయకులు కోరారు గత 2009లో అప్పటి ఉమ్మడి ప్రభుత్వం ఉత్తర్వు సంఖ్య 22 28..02.2009 న వీరశైవ/లింగ బలిజలను వెనబడిన తరగతుల జాబితాలో 46 వరుస సంఖ్యగా చేర్చినప్పటికి కేంద్ర ప్రభుత్వం మాత్రం ఇప్పటికి ఓబీసీ జాబితాలోకి చేర్చలేదని అన్నారు కూటమి ప్రభుత్వం ప్రకటించిన బీసీ డిక్లరేషన్ లో భాగంగా ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి గురువారం జాతీయ ఓబీసీ కమిషన్ సభ్యులు భవన భూషణ్ దృష్టికి తీసుకెళ్ళి రాష్ట్రంలో వీరశైవ లింగాయతులు ఎదుర్కొంటున్న సమస్యలు గురించి వినతిపత్రం ఇవ్వడం సంతోషమన్నారు అయితే జాతీయ కమిషన్ సభ్యులు తెలుపుతూ ముందుగా రాష్ట్ర శాసనసభలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేయాల్సి ఉంటుందని తెలిపారు ఎన్నికల సమయంలో బీసీ డిక్లరేషన్ ప్రకటించిన కూటమి ప్రభుత్వం వీరశైవులకు వరాలు జల్లు కురిపించిందని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే శాసనసభ లో బిల్లు ఆమోదించి తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపుతామని హామీ ఇచ్చిందని ముఖ్యంగా వీర శైవ విద్యార్థులు ఓబీసీలో లేనందున విద్యా ఉద్యోగాలలో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటు అవకాశాలు కోల్పోతున్నారని అన్నారు కాబట్టి కడు పేదరికంలో ఉన్న వీర శైవ సమాజాన్ని శాసనసభ సమావేశాల్లో బిల్లు ప్రవేశ పెట్టి ఆమోదించి తీర్మానం చేసి కేంద్ర ఓబీసీ కమిషన్ కు మరియు కేంద్ర ప్రభుత్వానికి పంపి వీరశైవ యువత భవిష్యత్తు ను కాపాడాలని కోరారు ఇది ఆమోదించడం వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి ఆర్థికమైన భారం ఉండదని అన్నారు అలాగే శ్రీశైలం దేవస్థానం పాలకమండలి చైర్మన్ పదవిని శాశ్వతంగా వీరశైవులకు కేటాయించి రాష్ట్రంలో ఉన్న అన్ని శైవ దేవాలయాలలో జంగమ మహేశ్వరులను అర్చకులు గా నియమిస్తూ జన్మతః ధార్మిక స్వభావం కలిగిన వీరశైవులకు




ఆలయ పాలకమండళ్లలో సముచిత స్థానం కల్పించాలని కోరారు అలాగే శ్రీశైలం ముఖ ద్వారం అయిన కర్నూలులో బసవ భవన్ నిర్మాణం చేపట్టి ఎన్నికల సమయంలో వీరశైవులకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేర్చాలని రాష్ట్రంలో ఉన్న వీరశైవులు డిమాండ్ చేస్తున్నారు

# తంటికొండ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు టిటిడి బోర్డు నెంబర్, జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ కు ఆహ్వానం



కాకినాడ జిల్లా జగ్గంపేట నిజం బ్యూరో ( రామరాజు ) జనవరి 30:గోకవరం మండలం తంటికొండ గ్రామంలో వెండి కొండపై వెలసిన శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 4వ తేదీ నుండి ఏడో తేదీ వరకు అంగరంగ వైభవంగా జరుగుతాయి. ఈ కార్యక్రమాలకు జగ్గంపేట శాసనసభ్యులు టిటిడి బోర్డు నెంబర్ జ్యోతుల నెహ్రూ కు జగ్గంపేట మండలం ఇర్రిపాక ఎమ్మెల్యే స్వగృహం నందు ఆయనకు ఆహ్వానం అందించిన తంటీకొండ దేవస్థానం మాజీ చైర్మన్ బదిరెడ్డి అచ్చన్న దొర ఈ సందర్భంగా స్వామివారి శాస వస్త్రాన్ని కప్పి వేద పండితులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో దాసరి సీతారామకృష్ణ, మలిరెడ్డి వెంకట శ్రీధర్ (సిరి) చింతల నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# సలీం మృతి మిస్టరీ పై విచారణ జరిపించండి..

**- పెద్దాపురం డిఎస్పీకి వినతి పత్రం అందించిన కుటుంబ సభ్యులు, జర్నలిస్టులు**

కాకినాడ జిల్లా పెద్దాపురం నిజం బ్యూరో( రామరాజు) జనవరి 30:- జర్నలిస్ట్ షేక్ సలీం మృతి మిస్టరీ పై పోలీసులు లోతుగా విచారణ చేసి తగిన న్యాయం చేయాలని కోరుతూ సలీం కుటుంబ సభ్యులు జర్నలిస్టు సంఘ నేతలు పెద్దాపురం డి.ఎస్.పి శ్రీహరి రాజుకు ఫిర్యాదు చేశారు. జనవరి 9వ తేదీన సామర్లకోట భీమేశ్వర స్వామి బ్రిడ్జి కాలువలో పడిపోయిన సలీం మృతదేహం 29వ తేదీన పాత బొంబాయి చెరువు కాలువలో మృతదేహం లభ్యం కావడం, 20 రోజులు పాటు ఆ మృతదేహం కాలువలో ఉన్నప్పటికీ కుళ్ళిపోకపోవడం, కిలోమీటర్ మేర లాకులు దాటి మృతదేహం లబ్బింగ్ కావడం



వంటి అంశాలతో పాటు సలీం కాలువలో దూకేసారని చెబుతున్న ప్రత్యక్ష సాక్షి ఓ మహిళ తోపాటు మరికొందరు సలీం మృతికి కారకులు కావడం ఆయన ఆస్తిని కాల్ చేయడం వంటి అంశాలపై ఉన్న అనుమానాలను నివృత్తి చేయాలని, ఆర్టికల్ 370 రోజులు పాటు సలీం మృతదేహం గాలించకుండా పోలీసులు తాత్సారం చేయడం వంటి అంశాలను డీఎస్పీ దృష్టికి కుటుంబ సభ్యులు జర్నలిస్టులు స్థానికులు తీసుకువచ్చారు కాబట్టి సలీం మృతిపై ఉన్న అనుమానాలను నివృత్తి చేయడంతో పాటు సలీం కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని, ఈ కేసును క్రిమినల్ స్థాయిలో విచారణ జరిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సలీం భార్య ఈశ్వరి ఇద్దరు కుమారులు, జర్నలిస్టు సంఘ నాయకులు నవీన్ రాజ్, మున్ని, అధికార్, దళిత సంఘ నాయకులు లింగం శివ, పెద్దాపురం కౌన్సిలర్ ఎండి జిలాని, పెదపూడి మండల జర్నలిస్టు లు, సలీం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ పంచాయతీరాజ్ డిఇ సుబ్రహ్మణ్యం కుటుంబాన్ని పరామర్శించిన జ్యోతుల నవీన్



కాకినాడ జిల్లా జగ్గంపేట నిజం బ్యూరో( రామరాజు)జనవరి 30:- జగ్గంపేట గ్రామానికి చెందిన రిటైర్డ్ పంచాయతీరాజ్ డివిజనల్ ఇంజనీర్ సుబ్రహ్మణ్యం ఇటీవలే మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్ ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, తాళ్లూరు దేవస్థానం చైర్మన్ దాపర్తి సీతారామయ్య, బుపాలపట్నం ప్రసాద్, శిరసాని సింగర రావు, తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ రూరల్ సిఐటియు కమిటీ ఆధ్వర్యంలో మహాత్మ గాంధీ 77వ వర్ధంతి ఘన నివాళులు...

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో( రామరాజు) జనవరి 30:- జాతిపిత మహాత్మా గాంధీ 77వ వర్ధంతి సందర్భంగా కాకినాడ రూరల్ మండలం వలస పాకల, సుందరయ్య కాలనీ, సిఐటియు కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ కాకినాడ రూరల్ మండల కార్యదర్శి టి. రాజా, సిఐటియు సీనియర్ నాయకులు సిహెచ్. అజయ్ కుమార్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ 1869 అక్టోబర్ 2న గుజరాత్ రాష్ట్రంలో జన్మించారన్నారు.లండన్ లో ఉన్నత విద్య చదువుకుని భారతదేశంలో బ్రిటిష్ సామ్రాజ్యవాదం వ్యతిరేకంగా స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా దేశమంతా పెద్ద ఎత్తున పోరాటాలు నడిపిన నాయకుడు గాంధీ అన్నారు. భారతదేశంలో అన్ని మతాలవారు కలిసే ఉండాలని మతసామరస్యం వర్ధిల్లాలని, శాంతి నెలకొల్పాలని కోరుకున్నారన్నారు. 1948 జనవరి 30న ఆర్ఎస్ఎస్ కార్యకర్త గాడ్సే తుపాకితో కాల్చి చంపరన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అత్యంత దారుణంగా దేశంలో ఉన్న ప్రజలను విడగొట్టి రాజకీయాలు చేస్తుందన్నారు. గాంధీ స్ఫూర్తితో నేటి యువత, ప్రజలు మతోన్మాద ప్రభావం నుండి మతోన్మాద ప్రభావం నుండి భారతదేశంను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు డి. సత్యనారాయణ, బి. రాంబాబు, పి.సాల్మన్ రాజు, ఓ. కాటు బాబు, పి. దుర్గారావు, ఎం. శ్రీను, పి. నూకరాజు, ఎ. శ్రీను, డి త్రిమూర్తులు, నూకరాజు సివిల్ అండ్ మెకానిక్ యూనియన్ నాయకులు ఎస్. రాము, ఎస్. భద్రం



తదితరులు పాల్గొన్నారు.


# ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తా జీవి సుందర్...

తూర్పుగోదావరి జిల్లా (అనపర్తి) జనవరి 30 నిజం చెప్తాము న్యూస్. ప్రజా గొంతుకనై ప్రజా సమస్యలపై పోరాటంచేస్తానని తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి జీ.వి. సుందర్ అన్నారు. తూర్పుగోదావరి జిల్లా అనపర్తి లో పలువురు ఓటర్లను కలిసిన ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు.ఓటు అభ్యర్థించేందుకు ఓటర్లు కలుస్తుంటే కూటమి ప్రభుత్వం బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి కనిపించడం లేదంటూ పట్టభద్రుల ఓటర్లు తనను అడుగుతున్నారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం ఎందుకు నెరవేర్చలేదని అడుగుతారని భయంతోనే ఆయన ఓట్ల అభ్యర్థించేందుకు రావడం లేదంటూ ఎద్దేవ చేశారు. తన మేనిఫెస్టో చూసి ఓటర్ల సైతం తనకు మద్దతు తెలుపుతున్నారని అన్నారు. ప్రజల గొంతుకునై ప్రజా సమస్యలను కౌన్సిల్లో వినిపిస్తానని అన్నారు. పరిశ్రమలకు, విద్యాసంస్థల మధ్య వారధిగా నిలిచి విద్యార్థులను పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలతో సన్నద్ధం అయ్యేలా ట్రైనింగ్ ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. సంవత్సరానికి ఒకసారి ఆరు పార్లమెంట్ నియోజకవర్గలలో ఆరు మెగా జాబు మేళాలు నిర్వహించి అన్ని రంగాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని అన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల ఉద్యోగ భద్రత కల్పిస్తూ సముచిత పే స్కేల్ తో పాటు ప్రతి నెల అక్రమంగా జీతాలు అందించెందుకు కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వఉద్యోగస్తులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు జరిగేలా కృషి చేస్తానని, రిటైర్మెంట్ టైం కి అన్ని బెనిఫిట్స్ టైమీకు అంతేగా చూస్తాను అన్నారు. విజ్ఞత కలిగిన గ్రాడ్యుయేట్స్ అందరూ తన కు మద్దతుగా నిలవాలని



కోరారు. మొదటి ప్రాధాన్యత ఓటు తనకు వేసి గెలిపించాలని కోరారు. ఆయనతోపాటు నల్ల చిన్నారావు,యర్రా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన బాపట్ల ఎమ్మెల్యే




బాపట్ల (నిజం చెపుతాం)సత్యం, అహింసలే ఆయుధాలుగా దేశానికి స్వాతంత్ర్య సముపార్జించిన జాతిపిత మహాత్మాగాంధీ గారి వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళి అర్పిస్తున్నాను. అహింస అనే ఆయుధంతో సూర్యడస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి భరతమాత దాస్యశృంఖలాల నుంచి విముక్తి కలిగించిన మహెూన్నతుడు మహాత్మాగాంధీ. 20వ శతాబ్దంలో మానవాళిని అత్యధికంగా ప్రభావితం చేసిన వ్యక్తుల్లో మహాత్మాగాంధీ ఒకరు. తాను నమ్మిన సిద్ధాంతాలను ఆచరించి చూపారు. భారతదేశంపై చెరగని ముద్ర వేశారు. దేశానికి స్వాతంత్ర్య ఫలాలు అందించిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయ సాధన కోసం కృషిచేద్దాం అని బాపట్ల ఎమ్మెల్యే వేగశన నరేంద్ర వర్మ రాజు తెలిపారు

## శుభమస్తు ఏసి ఫంక్షన్ హాల్ ప్రారంభించిన టిటిడి బోర్డు మెంబర్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

### - విశిష్ట అతిథిగా హాజరైన జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్

కాకినాడ జిల్లా గండేపల్లి మండలం నీలాద్రి రావు పేట నిజం బ్యూరో ( రామరాజు) జనవరి 30: గండేపల్లి మండలం నీలాద్రి రావు పేట వీరమ్మ పేరంటాల అమ్మవారి ఆలయం పక్కన దిడ్డి శ్రీను, షాపింగ్ కాంప్లెక్స్ అధినేతలు నిర్మాణం చేసిన శుభమస్తు ఏసీ ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే టిటిడి బోర్డు నెంబర్ జ్యోతుల నెహ్రూ హాజరై ఫంక్షన్ హాల్ ప్రారంభించగా విశిష్ట అతిథిగా హాజరైన జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ డైనింగ్ హాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ జగ్గంపేట గండేపల్లి పరిసర ప్రాంత ప్రజలకు వివాహాది శుభకార్యములు నిర్వహించుకునేందుకు సర్వాంగ హంగులతో శుభమస్తు ఏసీ ఫంక్షన్ హాల్ ప్రారంభించడం జరిగిందని ఇక్కడ తక్కువ చార్జీలతో ఎక్కువ సదుపాయాలు ఇవ్వడం జరుగుతుందని ఫంక్షన్ హాల్, రూమ్స్, డైనింగ్ హాల్



వంటి సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోర్పు లచ్చయ్య దొర, రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, పోతుల మోహనరావు, యర్రంశెట్టి బాబ్జి, కన్నబాబు, భరత్ బాబు, రాష్ట్ర పెరికి సాధికారిక కన్వీనర్ వనపర్తి బద్రి, దో మ్మ



శ్రీను, వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ మానేపల్లి బంగార్రాజు, తులా రామారావు, దాపర్తి సీతారామయ్య, తవటం వీరభద్రరావు, నిట్టాల శ్రీనివాస్, నాళం సూరిబాబు, ఉదగిరి సుబ్బారావు, కరణం, గణేష్, అర్జున్, కాటేపల్లి వీరభద్రరావు, చింతపల్లి వీరభద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

## మెట్ట ప్రాంత రైతులకు ఆయిల్ పామ్ ఎంతో మేలు




కాకినాడ జిల్లా జగ్గంపేట నిజం బ్యూరో ( రామరాజు)జనవరి 30:-.. జగ్గంపేట మండలం గుర్రంపాలెం గ్రామంలో పతంజలి ఫుడ్స్ లిమిటెడ్. వారి ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ రైతులకు అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య అతిధి గా విచ్చేసిన పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ హెడ్ ప్లాంటేషన్ వి. పట్టాభిరామారెడ్డి మాట్లాడుతూ మెట్ట ప్రాంతంలో ఆయిల్ పామ్ మొక్కలు వేసుకోవడానికి అనువైన నెలలు చాలా ఉన్నాయ్ అని,హార్టికల్చర్ డిపార్ట్మెంట్ వారి ద్వారా మొక్కలు పూర్తి సబ్సిడీ పై మొక్కలు ఇవ్వడం జరుగుతుంది అని, పామ్ ఆయిల్ టన్ను ధర 20290/- ఉంది అని ఇంపోర్టెడ్ మొక్కలు అందుబాటులో ఉన్నాయ్ అని మొక్కలు వేసుకొనే రైతులు ఈ మార్చ్ లోపులో వేసుకోవాలని, ఆయిల్ పామ్ పంట రైతుకు ఒక పాడి కుండాలాంటిది అని ఒక్క సారి మొక్క న్నాటితే ముప్పై సంవత్సరాలు రైతుకు ఆదాయం ఇచ్చే పంట ఆయిల్ పామ్ అని వివరించం జరిగింది. ఈ కార్యక్రమం డి. జి. ఎమ్ ఎ. ఎస్. ప్రకాష్ అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## 'చిన్నారి'కి కే ఎం షఫీల్లాహ్ చేయూత...



నిజం చొప్పుతాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర జనవరి 30 చిన్నారి ఆడుకునే సమయంలో వేడి నీళ్లు ఒంటి మీద పడి తీవ్ర గాయాలు పాలైన చిన్నారికి జామియా మసీదు ముతవల్లి కే.ఎం షఫీవుల్లా ఆర్థిక సాయం అందజేశారు.




మూడు రోజుల క్రితం అనంతపురం పాతవురు రాణి నగర్ కు చెందిన ఎలక్ట్రిషన్ దాదా ఖలీందర్ , మొబీన దంపతుల కుమార్తె ఆఫీయా ఒంటి మీద వేడి నీళ్లు పడి తీవ్ర గాయాలయ్యాయి. హుటాహుటిన అనంతపురం నగరంలోని హాస్పిటల్ కు తీసుకెళ్లగా వారు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించారు. మంచి వైద్యం చేయించాలంటే దాతలు సహాయ సహకారాలు అందించాలని కోరగా రాష్ట్ర ముతవల్లిల అధ్యక్షుడు కె.ఎం షకీల్ షఫీ సూచన మేరకు వారి తండ్రి అల్ హాజ్ షఫీవుల్లా గారు , సీనియర్ అడ్వకేట్ రెహమాన్ సాబ్ చేతుల మీదుగా గురువారం వారి కార్యాలయంలో చిన్నారి తల్లిదండ్రులకు 25,000 రూపాయల చెక్ రూపం లో అందజేశారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ ఒక ఏడాది వయసుగల పాపకు ఇలా జరగడం బాధాకర విషయం అని, త్వరగా కోలుకోవాలని ఆ అల్లాహ్ నుప్రార్థిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మైనార్టీ నేతలు మాట్లాడుతూ ఆఫియా తండ్రి దాదా ఖలీందర్ నిరుపేద కుటుంబానికి చెందినవాడని, ఎలక్ట్రిషన్ పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడని, ఇలా జరగడం దురదృష్టంకారం, దాతలు ఎవరైనా సహాయ సహకారాలు అందించాలని, చిన్న పాప త్వరగా కోలుకోవాలని అల్లాహ్కు ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జామియా మసీద్ అబ్బాస్,షౌకత్, జేమ్,బాషా,అంజు,జీలన్,షాబీర్,జాకిర్, బాబాజీ, నిజాం, షాకీర్, సులేమాన్ తదితరులు పాల్గొన్నారు

## పంతం నానాజీ ఆధ్వర్యంలో రెండవ రోజు జనవాణి కార్యక్రమం ఘనంగా జరిగాయి...



కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో( రామరాజు) జనవరి 30:-.. జనసేన పార్టీ అధినేత రాష్ట్ర గౌరవ ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ ఆదేశాలమేరకు మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన 2 వ రోజు జనవాణి కార్యక్రమంలో ఈరోజు ఉదయం నుంచి కాకినాడ రూరల్ నియోజకవర్గ లి ఎమ్మెల్యేలి పంతం నానాజీ రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు, ప్రజలు చెప్పిన సమస్యలను నమోదు చేసుకున్నారు. తక్షణ పరిష్కారం అవసరమైన సమస్యలను వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ సభ్యులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## కాకినాడ ఐడిఎ సభ్యుల ఆధ్వర్యాన జాతిపిత మహాత్మ గాంధీ వర్ధంతి సంధర్భంగా ఘన నివాళులు..

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు) జనవరి 30 :-..స్థానిక రమణయ్యపేట వద్ద ఉన్న మహాత్మ గాంధి విగ్రహానికి కాకినాడ ఐడిఎ సభ్యుల చే ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అద్దాల సత్యనారాయణ మాట్లాడుతూ" భారతదేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను అర్పించిన ధైర్య అమరవీరుల త్యాగాలను స్మరించుకునేందుకు ప్రతి సంవత్సరం అమరవీరుల దినోత్సవం లేదా షహీద్ దివాస్ జరుపుకుంటారని ఈ హృదయ విదారకమైన రోజు గౌరవనీయమైన 'జాతిపిత' మహాత్మా గాంధీ వర్ధంతి కూడా అని వారి అంతిమ త్యాగాలను స్మరించుకోవడం ద్వారా, నిస్వార్థ వీరులకు నివాళులు అర్పించుకుందామని , దేశ స్వేచ్ఛ మరియు సార్వభౌమాధికారం పట్ల వారి అచంచల అంకితభావాన్ని గుర్తు తెచ్చుకోవాలనికోరారు. వారు చేసిన




త్యాగాలు మన తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటాయని అన్నారుకాకినాడ ఐడిఎ సి డి హెచ్ కన్వీనర్ డా శ్రీవల్లి మాట్లాడుతూ" జనవరి 30న, 1948లో మహాత్మా గాంధీ హత్యను గుర్తుచేసుకుంటూ జరుపుకుంటామని, భారతదేశ అహింసా స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహిస్తున్న గాంధీని ఢిల్లీలోని బిర్లా భవన్లో ప్రార్థన సమావేశానికి వెళు తుండగా నాథురామ్ గాడ్సే కాల్చి చంపారనిబీ. ఈ విషాద సంఘటనను గాంధీజీకి మాత్రమే కాకుండా, భారతదేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను త్యాగం చేసిన అందరు అమరవీరులకు కూడా నివాళులు అర్పించడానికి, వారి ధైర్యసాహసాలు, దేశ స్వాతంత్ర్యానికి నిస్వార్థ సహకారాలను గుర్తించడానికి ప్రతి సంవత్సరం గౌరవించబడుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమం లో కాకినాడ ఐడిఎ అధ్యక్షులు డా వి వి రావు డా నాగేంద్ర డా సిరాజ్ భవాని తదితరులు పాల్గొన్నారు

## వాట్సాప్ గవర్నెన్స్ సేవలు ప్రారంభం




### ఇది కూటమి పరిపాలనలో నవశకం... బాపట్ల ఎంపీ

బాపట్ల ( నిజం చెపుతాం)దేశంలో తొలిసారిగా వాట్సాప్ గవర్నెన్స్ సేవలను ప్రారంభించిన కూటమి ప్రభుత్వానికి రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ హృదయపూర్వక ధన్యవాదాలు బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ తెలియజేశారు ,తొలిదశలో 161 సేవలు ప్రజలకు అందుబాటులో వస్తాయని వాట్సాప్ గవర్నెన్స్ సేవల కోసం మెటాతో ఒప్పందం,తొలివిడతలో దేవాదాయ, విద్యుత్, ఆర్టీసీ, రెవెన్యూ, అన్న క్యాంటీన్, సీఎంఆర్ ఎఫ్, మున్సిపాల్ శాఖల సేవలు ,రెండో విడతలో ఏఐ టెక్నాలజీతో అందుబాటులోకి రానున్న 360 సేవలు రానున్నాయని ఒక పత్రిక ప్రకటనలు తెలిపారు

## గాంధీజీకి ఘనంగా నివాళి..

గోపాల్పేట మండల్ రిపోర్టర్ తేదీ 30 గురువారం (నిజం చెబుతాం)గోపాల్పేట మండల కేంద్రంలో బారాస మండల అధ్యక్షుడు బి.బాలరాజు ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు నివాళి అర్పించడం జరిగింది. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత 420 హామీలు ఇచ్చి తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేయడం జరిగింది 420 హామీలను త్వరగా అమలు చేయాలని మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల రైతుబంధు అధ్యక్షుడు తిరుపతి యాదవ్ మన్యం నాయక్ మాజీ సర్పంచ్ శ్రీనివాసులు మాజీ వైస్ ఎంపీపీ శేఖర్ మాజీ



కోఆప్షన్ సభ్యులు మతిన్ కాశీనాథ్ వడ్డే గోపాల్ గాజుల శ్రీనివాసులు సత్యనారాయణ వేటూరి రవి రాజు నరేష్ నాయక్ మరియు రైతులు పాల్గొన్నారు

## జాతిపిత మహాత్మా గాంధీ 74వ వర్ధంతి..

మిడ్జిల్ మండల్ జనవరి 30(నిజం చెపుతాం) మిడ్జిల్ మండల కేంద్రంలోమహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు,వ్యాపారం సగం నాయకులు విద్యార్థిని విద్యార్థులు ప్రజాప్రతినిధులు అధికారులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతంచేయడంజరిగింది



## మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళిఅర్పించిన గాదె మధుసూదనరెడ్డి




బాపట్ల(నిజంచెపుతాం)అహింస,సత్యాగ్రహం తన ఆయుధాలుగా మహాసంగ్రామాన్ని నిర్మించిన మహర్షి,యావత్ భారత జాతికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను అందించి జాతిపితగా నిలిచిన మహాత్మా గాంధీ గారి 78వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి ఇవే నా ఘన నివాళి అని పర్చూరు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్తగాదె మధుసూదన రెడ్డి తెలిపారు

# జాతిపిత మహాత్మాగాంధీ 77 వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన వాడల పర్వతాలు



రేవల్లి మండల రిపోర్టర్ 30 (నిజం చెపుతాం) అహింస సత్యాగ్రహాలే అయుధాలుగా అఖండ భారతావానికి స్వేచ్ఛ స్వాతంత్రం ప్రసాదించిన మహానాయకుడు, సమస్త విశ్వానికి శాంతి సందేశం ప్రభోదించిన మన జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా మహాత్మా గాంధీకి పూలమాలలు వేసి వాడల పర్వతాలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు గ్రామ ప్రజలు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సురేష్ యాదవ్ కూరచందు, శానయిపల్లి లింగస్వామి, సిరి మల్లేష్, అజీమ్, జింకల శ్రీను, మ్యాదరామోని మల్లేష్, చాకలి వెంకటస్వామి, అంకురి రాముడు, మ్యాదరామోని బాలయ్య, కుంటోళ్ల బాలయ్య, బోర్ల సుబ్బయ్య, బోర్ల మల్లయ్య, చాకలి శ్రీనివాసులు, ఎద్దుల కుర్మయ్య, కురువ చిన్న మల్లయ్య, అంకురి మల్లేష్, కావాలి బంగారయ్య, దాసరి మల్లేష్, అంకురి బాలస్వామి, అంకూరి రాముడు, నాగశేషి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ ఉద్యోగుల జీతాలు విడుదల చేయాలి


**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కి వినతి**
**- వనపర్తి జిల్లా ఉపాధి హామీ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ బాలయ్య**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 30 (నిజం చెపుతాం)రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు నేడు వనపర్తి జిల్లా ఉపాధి ఉద్యోగుల జేఏసీ తరపున వనపర్తి జిల్లా కలెక్టర్ ని కలిసి దీర్ఘకాలికంగా పెండింగ్ ఉన్న పే స్కేల్ మరియు మూడు నెలలుగా పెండింగ్ ఉన్న జీతాలు మరియు ఒక సంవత్సరం నుంచి పెండింగ్ ఉన్న అడ్మిన్ బిల్లులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరగా ఇప్పించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఉపాధి హామీ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ బాలయ్య ఏపీవో,ఉపాధి హామీ ఉద్యోగులు ఏపీఓ రాములు, ఏపీఓ ముకిద్, టిఎ, నాగేష్, బి ఎఫ్ టి వెంకటయ్య, హెచ్ ఆర్ లు సుజాత, మహేశ్వరి, అరుణ, గోవిందు, పార్వతి, సిఓలు, రామస్వామి, సిరాజ్, కవిత, డి ఆర్ డి ఏ శ్రీనివాస్ రావు, వెంకట్ రాములు, ఏవివో రాయిముద్దీన్ సార్ రఘు తదితరులు పాల్గొన్నారు. ఏ సి ఎల్ బి సార్ కీ కుడా ఇవ్వడం జరిగింది.

# మహాత్ముడి సేవలు మరువలేనివి

**- వనపర్తి శాసనసభ్యులు మెగా రెడ్డి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 30 (నిజం చెపుతాం మహాత్ముడి వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకున్నవనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి. జాతిపిత మహాత్మా గాంధీ 77 వ వర్ధంతి సందర్భంగా గురువారం ఆయన సేవలను స్మరిస్తూ కీర్తించారు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి. అహింసనే తన ఆయుధంగా మార్చుకొని తెల్లదొరలను భారతదేశ నుండి తరిమికొట్టిన మహెూన్నతమైన వ్యక్తి మన మహాత్మా గాంధీ అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఉప్పు సత్యాగ్రహంతో ప్రజలలో చైతన్య రగిలించి బ్రిటిష్ వారికి కంటిమీద కునుక్కు లేకుండా చేసిన మహాత్ముడు మనందరికీ ఆదర్శమన్నారు. మహాత్ముడి ఆశయ సాధనాల కోసం ప్రతి ఒక్క భారతీయ పౌరుడు పాటుపడాలని ఆయన సూచించారు.

# మండల స్థాయి పోటీల్లో చీర్కపల్లి విద్యార్థులు క్లీన్ స్వీప్



ఏదుల మండలం రిపోర్టర్ 30 (నిజం చెపుతాం) ఏదుల మండలంలో నిర్వహించిన మండల స్థాయి గణితము మరియు ఇంగ్లీష్ టెస్ట్ లో యుపిఎస్ చీర్కపల్లి, విద్యార్థులు బహుమతులు క్లీన్ స్వీఫ్ చేశారు. సీనియర్ విభాగంలో బి. శశికిరణ్(6) గణితం లో మొదటి బహుమతి, ఇంగ్లీష్ లో రెండో ప్రైజ్ సాధించాడు. అదేవిదంగా బీ.గౌతమ్ కుమార్ (7) కు ఇంగ్లీష్ లో మూడో బహుమతి వరించింది. జూనియర్ విభాగంలో డి ఇశాంత్ (4) గణితంలో, ఇంగ్లీషు లో రెండిటిలోనూ రెండో బహుమతి సాధించాడు. మొతం మీద మండలంలో ఆరు వేల విలువ గల నగదు రూపంలో అత్యధిక బహుమతులు సాధించి, ఉపాధ్యాయులకు, పాఠశాల కు, తల్లిదండ్రులకు, ఊరికి గొప్పపేరు తెచ్చారు. ఈ సందర్భంగా బహుమతులు పొందిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినం దించారు.

# గాంధీజీ 77 వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన జిల్లా ఎస్పీ

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 30 (నిజం చెపుతాం) భారత స్వతంత్ర పోరాటంలో ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను స్మరిస్తూ గాంధీజీ 77వ వర్ధంతి సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఉదయం 11:00 గంటలకు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ మహాత్మా గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి 2 నిమిషాలు మౌనం పాటించారుఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... నేటి మన స్వాతంత్రం మన స్వేచ్ఛ ఆనాటి వీరుల అసమాన త్యాగఫలం, ఆ మహానుభావుల మహా ప్రసాదం, దేశ స్వాతంత్ర్య కొరకు త్యాగాలు చేసిన అమర వీరులకు మనం ఎల్లవేళలా స్మరిస్తూ వారి అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ శ్రమించడమూ, సేవా దృక్పథమూ, ఆధ్యాత్మిక దృక్కోణమూ మన జీవితంలో ప్రధానాంశాలు అంశాలుగా ఉండాలని సూచించారు. దేశ స్వాతంత్రం కోసం మహనియులు తమ అమూల్యమైన ప్రాణాలను సైతం పణంగా పెట్టి ,పోరాడి ప్రాణ త్యాగం చేసి



అసువులు బాసిన అమరవీరుల జ్ఞాపకార్థం కోసం స్మరించుకొనుటకు గాను రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలమేరకు నేడు వారికి 2 నిమిషాల మౌనం పాటించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డీఎస్పీ, ఉమామహేశ్వరావు, జిల్లా పోలీసు కార్యాలయం ఏఓ,



సునందన, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, శ్రీనివాస్, అప్పలనాయుడు, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై, శివకుమార్, కమ్యూనికేషన్ ఎస్సై,అతీక్ ,సూపరిండెంట్లు, ఇంతియాజ్, రాజవర్ధన్,మరియు కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పెబ్బేరు పట్టణంలో శ్రీ శ్రీ శ్రీ చౌడేశ్వరి అమ్మవారి జాతర ప్రారంభం

**- ముఖ్యఅతిథిగా రావుల చంద్రశేఖర్ రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 30 (నిజం చెపుతాం)పెబ్బేరు పట్టణంలో అట్టహాసంగా శ్రీ శ్రీ శ్రీ చౌడేశ్వరి అమ్మ వారి జాతర ప్రారంభం....ఈ సందర్భంగా నేడు ముఖ్య అతిథిగా హాజరైన మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి, బండలాగుడు పోటీలను ప్రారంభించిన రావుల చంద్రశేఖరరెడ్డి. ఈ సందర్భంగా రావుల మాట్లాడుతూ...మన సంస్కృతి సాంప్రదాయాలను నిలబెట్టుకోవడం మన బాధ్యత అన్నారు. శ్రీ శ్రీ శ్రీ చౌడేశ్వరి అమ్మ వారి జాతర ఉత్సవాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. జాతరలో పాల్గొన్న రావుల చంద్రశేఖరరెడ్డి చౌడేశ్వరి తల్లి దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మార్కెట్ యార్డ్ నందు



ప్రతి సంవత్సరంలాగానే కొనసాగే అంతః రాష్ట్ర మేలుజాతి ఆవుల ప్రదర్శన మరియు బండలాగుడు పోటీలను స్వయంగా చెర్నకోల ఊపి ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెబ్బేరు సంత నిర్వహణ మరియు చౌడేశ్వరి జాతర నిర్వహణలో రాష్ట్ర స్థాయి గుర్తింపు పొందిందని అన్నారు. రైతులకు ప్రజలకు పశు సంపద ఎంతో ముఖ్యమైనదని మేలుజాతి ఆవులను ఇక్కడ ప్రదర్శించడం హర్షనీయనమని అన్నారు. బండాలాగుడు, ఆవుల ప్రదర్శనకు, ప్రతి సంవత్సరం బహుమతులు (స్పాన్సర్) అందజేసి ప్రోత్సహిస్తున్న రావుల ని నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎద్దుల సాయికరుణశ్రీ, వైస్ చైర్మన్ కర్రే స్వామి,వనం రాములు,జగన్నాథం నాయుడు,దిలీప్ రెడ్డి, మాధవ రెడ్డి, ఎల్లారెడ్డి రెడ్డి,ఎం.రాజశేఖర్,వడ్డే.రమేష్ , సితార వెంకటేశ్వర్లు, గోవింద్, తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ నిజాయితితో విధులు నిర్వర్తించాలి...

**- -బాధితులకు న్యాయం చేయాలి**
**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 30 (నిజం చెపుతాం)అంకిత భావంతో సేవలందిస్తూ స్టేషన్‌కు వచ్చిన బాదితులకు భరోసా ఇవ్వాలి. ఏఎస్సైలకు,హెడ్ కానిస్టేబుల్ లకు సమీక్షా నిర్వహించి దిశానిర్దేశం చేసిన ఎస్పీ. పోలీసులు విధి నిర్వహణలో అంకిత భావంతో పని చెయ్యాలని, పోలీసింగ్ ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని ప్రజలకు సేవలు అందించాలని బాధతో పోలీసు స్టేషన్‌కు వచ్చే వారికి భరోసా ఇచ్చేలా విధి నిర్వహణ ఉండాలని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ అన్నారు. వనపర్తి జిల్లా అన్ని పోలీస్టేషన్ల ఏఎస్సైలు, హెడ్ కానిస్టేబుళ్ళతో గురువారం రోజు జిల్లా పోలీసుకార్యాలయంలోని సమావేశ భవనంలో పోలీసు విధులుగురించి మరియు క్రమశిక్షణ తదితర అంశాల గురించి దిశా నిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. బాధతో పోలీసు స్టేషన్‌కు వచ్చే వారికి మేమున్నామనే భరోసా కల్పించాలని దిశానిర్దేశం చేశారు. మీరు పోలీస్ కాక పొతే బాధితుడికి పోలీస్ ఏలాంటి న్యాయం కావాలని ఆశించారో ఇప్పుడు మీ నుండి బాధితులు ఆ విధంగా న్యాయం కావాలని ఆశిస్తారని వాటిని



నెరవేర్చే విధంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఎలాంటి ప్రలోభాలకు గురికా కుండా నీతి నిజాయితీతో విధులు నిర్వహిస్తే ప్రజలను ఆదరించాలని,పోలీస్ శాఖలో ఉద్యోగం అంటేనే అనేక సవాళ్లతో కూడుకున్న ఉద్యోగమని మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలని సూచించారు. పోలీసులకు ప్రధాన బాధ్యత ప్రజల రక్షణ అని, వారి హక్కులకు, ఆత్మగౌరవానికి భంగం కలగకుండా ప్రజలతో మంచి నడవడికను అలవాటు చేసుకోవాలని చెప్పారు. పోలీసు శాఖ అంటేనే క్రమశిక్షణకు మారుపేరని, అధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ



తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ అధికారుల మన్ననలు పొందాలని అంకిత భావంతో సేవలుందిస్తూ వృత్తిపరమైన జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. . ప్రతిఒక్కరూ క్రమశిక్షణ , నిబద్ధతతో పనిచేసి పోలీస్ వ్యవస్థకు కృషి చేయాలని, వనపర్తి జిల్లాకు, తెలంగాణ పోలీస్ కు, మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచి ఎస్సై, శివకుమార్, జిల్లాలోని ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు,జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో 2 లక్షల రుణమాఫీ...

**- పదేళ్ల పాలనలో అన్నదాతల ఉసురు పోసుకున్నది మీరు**
**- వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి**

మ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 30 (నిజం చెపుతాం)నేడు కమిటీల పేరుతో కహానీలు చెప్పడం కరెక్ట్ కాదు,అనర్హులను కమిటీ చైర్మన్గా నియమించి శవరాజకీయాలు చేయడం విడ్డూరం.ఒక లక్ష రుణమాఫీని పదేళ్లపాటు చేస్తే అది మిత్తిలకే సరిపోయింది.తీసుకున్న ఆ అప్పు అట్లాగే ఉంది బ్యాంకులలో,కేవలం రైతుబంధు ఇస్తున్నామనే నెపంతో రైతులకు ఇచ్చే రాయితీ లను ఎత్తివేశారు. అన్నదాతలకు సబ్సిడీతో ఇచ్చే స్ప్రిన్క్లర్ లేవు, డ్రిప్పు పైపులు లేవు, వేరుశనగ విత్తనాలు లేవు, వరి విత్తనాలు లేవు, రోటవేటర్ లేదు, కల్టివేటర్ లేదు, ఇట్లా రాయితీపై ఇచ్చే వాటన్నింటిని ఎత్తివేసి,మేము రైతుబంధిస్తున్నామని జబ్బలు చర్చుకున్నారు. మీరు ఇచ్చిన రైతుబంధు కంటే రైతులకు రాయితీపై వ్యవసాయ ఉపకరణాలు విత్తనాలు, ఇచ్చి ఉంటే ఇంకెంతో మేలు జరిగేది. ప్రధాన కాలువలకు బొక్కలు పెట్టి గ్రామ గ్రామానికి సాగునీరు అందించామని ఊదరగొట్టారు..... చివరకు వరి పండించొద్దనివరి వేస్తే ఉరి అని వరి ధాన్యం కొనుగోలు చేయమని, కేవలం సన్న రకాలే పండించాలని రైతులను నానా రకాలుగా ఇబ్బంది పెట్టారు. మర్చిపోయారా...?నాడు కౌలు రైతులకు రైతుబంధు కావాలని అడిగితే పోలీసులతో కొట్టించిన ఘనత మీది,కాదా,కొండలకు,గుట్టలకు,రోడ్లకు, వెంచర్లకు, పెట్రోల్ పంపు లకు అడ్డమైన వాటికి రైతుబంధు ఇచ్చి ప్రజాధనాన్ని అడ్డగోలుగా దోచుకున్నది మీరు కాదా,ఎరువుల కోసం రైతులు లైన్లో నిలబడి గుండెపోటుతో మరణిస్తే సినిమా టికెట్ల కోసమైతే లైన్లో నిలబడలేరా ఇది అంతకన్నా కష్టమా అని మాట్లాడిన నీతిమంతులు నేడు వేదాలు వల్లించడం హాస్యాస్పదం. అధికార మదంతో నాడు అధికారం కోల్పోయి కడుపు మంటతో నేడు రైతులను రెచ్చగొట్టడం తప్ప మీరు ఏమీ చేయలేరు అనేది అందరికీ అర్థం అయిపోయింది,నేడు ఇందిరమ్మ రాజ్యంలో భారత దేశ చరిత్రలోనే నిలిచిపోయేలా ఏకకాలంలో 2లక్షల రుణమాఫీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. బీఆర్ఎస్ హయాంలో నిలిపివేసిన రాయితీ పనిముట్లను, రాయితీ విత్తనాలను, రాయితీ స్పింకులర్లను, రాయితీ డ్రిప్పు పైపులను ఇలా అన్నదాతలకు అందించే ప్రతి వాటిపై సబ్సిడీ అందజేస్తుంది నేడు కాంగ్రెస్ ప్రభుత్వం. రైతు పండించిన పంటకు మద్దతు ధర కల్పిస్తూ క్వింటాలకు 500 రూపాయల



బోనస్ ఇస్తుంది రేవంత్ సర్కార్,వ్యవసాయానికి, ఇంటికి.. వాడుకునే విద్యుత్తు పూర్తిగా ఉచితం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. రూ. 12 వేల రైతు భరోసా పంట పెట్టుబడి,భూమి లేని నిరుపేదలకు సైతం 12 వేల రూపాయల పంట పెట్టుబడి ఇస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. ఇచ్చిన మాటకు కట్టుబడి అన్నదాతలను గుండెల్లో పెట్టుకుని చూసుకునే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. నేడు కమిటీల పేరుతో చేసే శవ రాజకీయాలకు తెలంగాణ రైతాంగం మోసపోయే పరిస్థితిలో లేరు.

# బుచ్చయ్య శెట్టిని పరామర్శించిన రావుల

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 30 (నిజం చెపుతాం)వనపర్తి నియోజకవర్గం పెబ్బేరు టౌన్ కు చెందిన బుచ్చయ్య శెట్టి ఈ మధ్యకాలంలో గాయపడిన విషయం తెలుసుకున్న మాజీ పార్లమెంట్ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి నేడు వారి ఇంటికి వెళ్లి ఆయన ను పలకరించారు, మరియు వనపర్తి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైన బుచ్చయ్య శెట్టిని శు భాకాంక్షలు తెలిపారు,అలాగే పెబ్బేరు మండలం పాత పల్లి గ్రామానికి చెందిన సాయమ్మకు చెయ్యి వేళ్లకు గాయం అయి నాలుగు వేళ్ళు పోయినాయి, ఆమె పరిస్థితి బాగా లేనందున ఆమెకు రావుల చంద్రశేఖర్ రెడ్డి 5000/- వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు, ఈ కార్యక్రమంలో నాయకులు పాతపల్లి నాతమయ్య,మాజీ మున్సిపల్ చైర్మన్ కరుణశ్రీ సాయి మాజీ వైస్ చైర్మన్ కర్రే స్వామి,రాజశేఖర్, సీతార వెంకటేశ్వర్లు, వడ్డే రమేష్ , వనం రాములు, ఎల్లారెడ్డి, మాధవ రెడ్డి , గోవిందు, వేణు, దిలీప్ రెడ్డి , కొత్తకోట బాలయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# భజన పెంటయ్యను పరామర్శించిన తెరాస నాయకులు



శ్రీరంగాపూర్ మండలం రిపోర్టర్ జనవరి 30 (నిజం చెపుతాం)శ్రీరంగాపురం మండల కేంద్రానికి చెందిన పెద్దలు... భజన పెంటయ్య కు గుండెపోటు రావడంతో గత వారం రోజుల క్రితం చికిత్స చేయించుకుని ఇంటికి రావడంతో.. విషయం తెలుసుకున్న తెరాస నాయకులు సింగిల్ విండో చైర్మన్ జగన్నాథం నాయుడు, తాటిపాముల మాజీ సర్పంచ్ సత్యనారాయణ యాదవ్, తెరాస ఉద్యమ నాయకులు మండల సోషల్ మీడియా కన్వీనర్ పర్వతాలు కలిసి భజనపెంటయ్య నివాసానికి వెళ్లి పరామర్శించడం జరిగింది. ఆయన ఆరోగ్యం కుదుటపడాలని,రంగనాయక స్వామి ఆశీస్సులు ఆయనపై ఉండాలని మనసారా కోరుకుంటూ, తిరిగి జన ప్రవంతిలోకి త్వరలోనే రావాలని ఆకాంక్షిస్తూ పెంటయ్య గారికి ఆరోగ్యం పై తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించడం జరిగింది. వీరి వెంట చుక్క నాగన్న, రఘు,పరశు రాముడు, కృష్ణయ్య,, సాయి కుమార్ లు ఉన్నారు.

# రానున్న వేసవిలో మెరుగైన నాణ్యమైన విద్యుత్ అందించాలి

**- జిల్లా విద్యుత్ సూపరింటెండెంట్ ఇంజనీర్ సర్కిల్ ఆఫీస్ జీనరేష్, ఆధ్వర్యంలో, జిల్లా విద్యుత్ నోడల్ ఆఫీసర్ డి శ్రీధర్, సెక్షన్ ఇంజనీర్స్, డివిజనల్ ఇంజనీర్స్ తో భేటీ.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 30, (నిజం న్యూస్)రానున్న వేసవి లో మెరుగైన నాణ్యమైన విద్యుత్ జిల్లా విద్యుత్ వినియోగదారులకు అందించాలని, జిల్లా విద్యుత్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ సర్కిల్ ఆఫీస్ జ్.నరేష్ ఆధ్వర్యంలో , జిల్లా విదుత్ నోడల్ ఆఫీసర్ డ్.శ్రీధర్ ,సెక్షన్ ఇంజనీర్స్ సబ్ డివిజన్ / డివిషనల్ ఇంజనీర్స్ తో భేటీ గురువారం నిర్వహించటం జరిగింది. ఇందులో భాగంగా అంతరాయాలు లేకుండా రానున్న లోడ్ కు గుర్తించి ముందుగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.అదనపు నియంత్రికలు ట్రాన్స్ఫార్మర్స్, ప్రత్నామ్నాయ నియంత్రికలు ఏర్పాటు చేయాలనీ సూచించారు.ఓవర్లోడ్ ట్రాన్స్ఫర్మెర్స్ మొత్తం 349.గుర్తించడం జరిగింది. మున్సిపల్ టౌన్స్ వారీగా అర్బన్ ఏరియా లో మహబూబాబాద్ టౌన్-30డోర్నకల్ టౌన్-22తోఱుర్-14 మరిపెడ-17 మండల్ వారీగా కేసముద్రం-13 ,గూడూరు-25 ,ఏనుగుర్తి-14 ,కొత్తగూడ -18 ,కురవి-39 ,సెరోలే-22 , , గార్ల -27 , బయ్యారం కొత్తపేట-30 .పెద్దవంగరా-21 , చిన్నగూడూర్-18 , దంతలపల్లి-21 , నెల్లికుదురు-31 , నర్సింహులపేట-22 , , ఇంకా రురల్ సెక్షన్స్ ల లో 55 గుర్తించట మైనది.ఓవర్లోడ్ ట్రాన్స్ఫర్మర్స్ లో , 93 ట్రాన్స్ఫర్మర్స్ ఫీల్డ్ లో ఛార్జ్ చేయటం జరిగింది . మిగిలిన ట్రాన్స్ఫర్మర్స్ కి సమ్మర్ అక్షన్ ప్లాన్ ప్రోగ్రాం లో భాగంగా , ఫిబ్రవరి, మార్చ్ నెలల్లో కార్యాచరణ ప్రణాళిక రూపొందించటం జరిగింది.ఓవర్లోడ్ ఫీడెర్స్ గుండ్రాతిమడుగు గుర్తించి, లోడ్ బిఫ్ర్యాట్ చేతం కొరకు ఎస్టిమేట్ ఐంది టెండర్ ప్రాసెస్ లో ఉంది. 11 కెవి ఫీడెర్స్ అల్లిగూడెం, వేమునూర్ లోడ్స్ బిఫ్రేకషన్ పనులు జరుగుచున్నవి.సుబ్స్టేషన్స్ లో ఓవర్లోడ్ గుర్తించి అదనంగా పవర్ ట్రాన్స్ఫర్మర్స్ ఏర్పాటు చేయటానికి తగిన ఎస్టిమేట్ చర్యలు తీసుకోనున్నారు, అయ్యగారిపల్లి 8,ఎం ఎం వి ఏ,ఎల్లంపేట సుబ్స్టేషన్ ,జంగిలిగొండ, గుండ్రాతిమడుగు, తోడేళ్ళగిడెం సుబ్స్టేషన్స్ పవర్ ట్రాన్స్ఫర్మర్స్ పెట్టనున్నారని విద్యుత్ అధికారులు తెలియజేశారు.ఇట్టి మీటింగ్ లో, డెటెక్నికల్ , పెద్దిరాజం , విజయ్, మహబూబాబాద్, మధుసూదన్, రాజ్యాలక్ష్మి ,అసిస్టెంట్ డివిషనల్ ఇంజనీర్ కమర్షియల్ ,ప్రశాంత్ ఏ డి ఈ తదితరులు పాల్గొన్నారు.



# మృతి చెందినా కుటుంబానికి ఆర్థిక సహాయం

**- కర్రోళ్ళ స్వప్న భాస్కర్**



గోపాల్పేట్ మండలం రిపోర్టర్ 30 (నిజం చెపుతాం)పేదల పెన్నిధి ఆపద్బాంధవుడు మానవతవాది నిరుపేదల ఆశాకిరణం సామాజిక కార్యకర్త ఆపద సమయంలో గ్రామ ప్రజలను పెద్దన్నగా ఆదుకుంటు వారి కుటుంబాలకు అండగా నిలుస్తున్నా కర్రోళ్ళ స్వప్న భాస్కర్ గోపాల్ పేట్ మండల కేంద్రానికి చెందినా బోడోళ్ళ కృష్ణయ్య వయస్సు 60 అనారోగ్యంతో బాధపడుతు ఇటివలే మృతి చెందారు వారి కుటుంబాన్ని పరమర్శించి కృష్ణయ్య భార్య పెంటమ్మకు 5000రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు అదేవిధంగా ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందినా షాలిబి భర్త మోహమ్మద్ వారి కుటుంబాన్ని పరమర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు ఇరువురి కుటుంబాలను పరామర్శించి మానవత దృక్పథంతో ఆర్థిక సహాయం అందజేశారు బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని ధైర్యం తెలిపారు ఈ కార్యక్రమంలో బొడోళ్ళ రాజు చిన్నయ్య నాగన్న మణ్యం లక్ష్మయ్య రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ కి ఘనమైన నివాళులు...



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి, 30. (నిజం న్యూస్)స్వాతంత్ర్య సంగ్రామంలో భారత దేశం కోసం ప్రాణాలర్పించిన పూజ్యనీయులు బాపూజీ మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ గురువారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయం సమావేశం మందిరంలో అమరవీరుల స్మృత్యర్థం కార్యక్రమాన్ని నిర్వహించారు.అమరులైన ఎందరో మహానుభావుల అమరవీరుల స్మృత్యర్థం ప్రతి సంవత్సరం జనవరి, 30 న అమర వీరుల స్మృత్యర్థం దినోత్సం సందర్భంగా కలెక్టర్ అధికారులతో కలిసి 2నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు.స్వాతంత్ర పోరాటంలో ప్రాణత్యాగం చేసిన అమరులను స్మరిస్తూ ప్రతి సంవత్సరం జనవరి 30 వ తేదీన గాంధీ వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు రెండు నిముషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బారత స్వతంత్ర పోరాటం లో ఎందరో మహనీయులు తమ ప్రాణాలను ఫణంగా పెట్టి అమరులై త్యాగధనులుగా నిలిచారన్నారు. వారి త్యాగాలను స్మరిస్తూ భావి తరాలకు తెలియజేయడం మన బాధ్యత అన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా అమరులను స్మరిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల, రెవెన్యు అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సవ్ టోప్పో, కె.వీరబ్రహ్మచారి, జిల్లా అధికారులు కలెక్టరేట్ ఇంచార్జ్ సూపరింటెండెంట్ మధుమోహన్, కలెక్టరేట్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 13వ తారీకు వరకు కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించాలి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి, 30. (నిజం న్యూస్)స్పర్ష్ కుష్టు వ్యాది అవగాహన కార్యక్రమము ఈ రోజు నుండి ప్రారంభమై ఫిబ్రవరి 13వ తారీకు వరకు క్షేత్ర స్థాయి సిబ్బంది అన్ని గ్రామాల్లో ప్రజలకు కుష్టు వ్యాది పై అవగాహన కల్పించాలని, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మురళీధర్ అన్నారు. గురువారం మహబూబాబాద్ పట్టణంలోని పత్తిపాక రోడ్డు లో గల ఐ ఎం ఏ హాలు నందు ఏర్పాటు చేసినటువంటి ఇంటెగ్రేటెడ్ హై రిస్క్ ప్రెగ్నెన్సీ ట్రాకింగ్ రెండో బ్యాచ్ శిక్షణ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పర్శ లేని మొద్దు బారిన మచ్చలు, రాగి వర్ణపు మచ్చలు గుర్తించినట్లైతే వారిని స్థానిక పిహెచ్ సి వైద్యుని వద్దకు పంపించి ఒక వేళ వ్యాధి నిర్దారణ జరిగితే పూర్తి చికిత్స అందించాలని తెలిపి, మహాత్మ గాంధీ కలలు ఉన్న విదముగా సమీప భవిష్యత్తులో కుష్టు వ్యాధి రహిత భారత దేశ నిర్మాణములో అందరితో కలిసి కృషి చేస్తానని మహాత్మ గాంధీ వర్ధంతి రోజు కార్యక్రమములో నేను ప్రతిజ్ఞ చేస్తున్నాను అని అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ విజయకుమార్, ట్రైనింగ్ డాక్టర్ సౌజన్య, బిజినెస్ మేనేజర్ ప్రశాంత్, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ లవరం, వాల్య, నరసింహ స్వామి, సబ్ యూనిట్ ఆఫీసర్ ఓబిలి శెట్టి రామకృష్ణ, డి ఈ ఓ ఉమాకర్, అరుణ్, ఎల్ డి కంప్యూటర్ అరుణ్, శ్రీనివాస్, ఐలయ్య మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మండలంలో ఒక్క గ్రామానికి భరోసా ఇవ్వడం బాధాకరం....

**- భారతీయ జనతా పార్టీ మండల నాయకులు దుగ్గపురం యాదయ్య**



వెల్దండ జనవరి 30:(నిజం చెపుతాం)రైతు భరోసా ప్రతి రైతుకు ఇస్తాం అని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు మార్చి నేడు మండలానికి ఒక గ్రామంలో రైతు భరోసా ఇచ్చామని చెప్పుకోవడం విడ్డూరంగా ఉంది.కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా రైతు వ్యతిరేక ప్రభుత్వంగా ముద్ర వేసుకోవడం జరిగింది. రైతు రుణమాఫీ,రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రైతు ఆత్మీయ భరోసా ఈ నాలుగు పథకాలు ప్రతి పేద ప్రజలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# కేజీబీవీ లో పనిచేస్తున్న ఉద్యోగులకు మినిమం టైమ్ స్కేల్ వర్తింపజేయాలి

**- టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి.**

గూడూరు ప్రతినిధి జనవరి 28 నిజం చెబుతాం గూడూరు మండలంలోని బ్రాహ్మణపల్లి కస్తూరిబా, ఏహెచ్ఎస్ గల్స్ గూడూరు, జడ్పీహెచ్ఎస్ భాయ్స్ గూడూరు లో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి సందర్శించడం జరిగింది. రాష్ట్రంలో ని అన్నీ కేజీబీవీ లల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు మినిమం టైమ్ స్కేల్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని అన్నారు. అలాగే సాయంత్రం టీఎస్ యుటిఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి, ఫిబ్రవరి 27న జరుగుతున్న టీచర్ ఎమ్మెల్సీ లో ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతర పోరాటం చేస్తున్నటువంటి టీఎస్ యుటిఎఫ్ అభ్యర్థిగా నిలబడుతున్న అలుగుబెల్లి నర్సిరెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి మరోసారి గెలిపించాలని అన్నారు. పెండింగ్ లో ఉన్నటువంటి పిఆర్సిని మరియు డీఎలను తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు దనసరి రమేష్, మల్కం వీరస్వామి, గూడూరు మండల అధ్యక్షులు దబ్బకట్ల రమేష్, సదరం దేవేందర్,మరియు ఎం రాజు, స్వామినాథన్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.కేజీబీవీ లో పనిచేస్తున్న ఉద్యోగులకు మినిమం టైమ్ స్కేల్ వర్తింపజేయాలి.టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి.గూడూరు నేటి ప్రజావాణిగూడూరు మండలంలోని బ్రాహ్మణపల్లి కస్తూరిబా, ఏహెచ్ఎస్ గల్స్ గూడూరు, జడ్పీహెచ్ఎస్ భాయ్స్ గూడూరు లో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి సందర్శించడం జరిగింది. రాష్ట్రంలో ని అన్నీ కేజీబీవీ లల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు మినిమం టైమ్ స్కేల్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని అన్నారు. అలాగే సాయంత్రం టీఎస్ యుటిఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి, ఫిబ్రవరి 27న జరుగుతున్న టీచర్ ఎమ్మెల్సీ లో ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతర పోరాటం చేస్తున్నటువంటి టీఎస్ యుటిఎఫ్ అభ్యర్థిగా నిలబడుతున్న అలుగుబెల్లి నర్సిరెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి మరోసారి గెలిపించాలని అన్నారు. పెండింగ్ లో ఉన్నటువంటి పిఆర్సిని మరియు డీఎలను తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు దనసరి రమేష్, మల్కం వీరస్వామి, గూడూరు మండల అధ్యక్షులు దబ్బకట్ల రమేష్, సదరం దేవేందర్,మరియు ఎం రాజు, స్వామినాథన్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించిన ఉపాధ్యాయులకు రెమ్యునరేషన్ ఏది?

**- పిఆర్టీయూ మరిపెడ మండల అధ్యక్షులు కీసర రమేష్ రెడ్డి**



డోర్నకల్ నియోజకవర్గం ఇన్చార్జ్ మరిపెడ జనవరి 30 నిజం న్యూస్ నవంబర్ నెలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సామాజిక విద్య ఆర్థిక ఉపాధి రాజకీయ మరియు కుల సర్వే నిర్వహించిన ఉపాధ్యాయులకు నేటికి రెమ్యునరేషన్ చెల్లించకపోవడం కడు శోచనీయమని పిఆర్టీయూ మరిపెడ మండల అధ్యక్ష, కార్యదర్శులు కీసర రమేష్ రెడ్డి,లింగాల మహేష్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని జిల్లాలలో సర్వే నిర్వహించిన ఉద్యోగ ఉపాధ్యాయులకు వారి ఖాతాల్లో నగదు జమ చేయడం జరిగిందని మన జిల్లాలో నగదు జమ కాలేదని అన్నారు.మన జిల్లాలో కూడా జిల్లా ఉన్నతాధికారులు చొరవ చూపి సర్వే నిర్వహించిన ఉద్యోగ ఉపాధ్యాయులకు రెమ్యునరేషన్ ను వారి ఖాతాలలో జమ చేయాలని కోరారు.రెమ్యునరేషన్ తో పాటు పనిచేసిన రోజులకు అటెండెన్స్ సర్టిఫికెట్లు కూడా జారీ చేయాలని వారు కోరారు.



# యువత వ్యాపార రంగంలో రాణించాలి

**-శ్రీ నవతేష్ చికెన్ సెంటర్ ప్రారంభోత్సవంలో...**

**-మాజీ వార్డు కౌన్సిలర్ వి ప్రగతి శ్రీపాల్ రెడ్డి**

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ జనవరి 30 నిజం న్యూస్ యువత వ్యాపార రంగంలో రాణించాలని దాంట్లో వస్తున్న లాభాల నష్టాలను ఎదుర్కోవాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు మాజీ మున్సిపల్ వార్డు కౌన్సిలర్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి అన్నారు. గురువారం మహబూబాద్ జిల్లా మరిపెడ పట్టణ కేంద్రంలోని శ్రీ నవతేజ్ చికెన్ సెంటర్ ను వారుప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు గురి కాకుండా స్వతంత్రంగా ఆర్థికంగా అభివృద్ధి కావడానికి బిజినెస్ రంగంలో మంచి అవకాశాలు ఉన్నాయన్నారు.రానున్న కాలమంతా ఆర్థిక అసమానతలు ఉంటాయి కానీ ధైర్యంతో వాటిని ఎదుర్కోవాలని సూచించారు. అనవసరంగా డబ్బు ఖర్చు పెట్టి ఆర్థిక ఇబ్బందులకు గురికావద్దని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొప్రైటర్ తగరం దయాకర్, చెన్నరి మహేష్ ,రేస్ సతీష్ రెడ్డి, అలవాల ఉపేందర్, వెంకటేశ్వర్లు, కర్ణాకర్ రెడ్డి, సురేష్, సత్యనారాయణ, అయినాల పరశు రాములు, వీరబాబు, వారి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.



# గద్దర్ పై బండి సంజయ్ చేసిన వాక్యాలను వెంటనే వెనక్కి తీసుకోవాలి



లోకేశ్వరం, జనవరి 30 (నిజం చెపుతాం) తెలంగాణ కోసం అలుపెరుగని పోరాటం చేసిన ప్రజాయుద్ధనౌక గద్దర్ పై బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ ముధోల్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు కాస్త రాజు గురువారం ఒక ప్రకటనలో చేశారు. బిజెపి భావజాలం ఉన్న వ్యక్తులకే కేంద్ర ప్రభుత్వం అవార్డులు ఇస్తుందన్నట్లుగా బండి సంజయ్ వ్యాఖ్యలు ఉన్నాయని ఇది రాష్ట్రపతిని, ప్రధానమంత్రిని అవమానించడమే అన్నారు. ఆర్ఎస్ఎస్ బిజెపి బావజాలం ఉన్నవారికే పద్మ అవార్డులు ఇవ్వాలని రాజ్యాంగంలో ఎక్కడైనా రాసి ఉందా? అని నిలదీశారు. రాజ్యాంగ స్ఫూర్తి కి విరుద్ధంగా వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ ను కేంద్రమంత్రి పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. నిష్పక్షపాతంగా ఇవ్వాల్సిన అవార్డులు సంజయ్ వ్యాఖ్యల వల్ల మోదీ ప్రభుత్వాన్ని దిగ్గజార్చినట్లు ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం ప్రతి ఒక్కరిని కదిలించిన వ్యక్తి గద్దర్ అని తెలంగాణ ఉద్యమంలో బండి పాత్ర ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రి స్థాయిని మరిచి గద్దర్ పై వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ ను కేంద్ర మంత్రి పదవి నుండి రాష్ట్రపతి తొలగించాలని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం సాధ్యం కానీ హామీలతో ప్రజలను మభ్యపెడుతోంది




లోకేశ్వరం,జనవరి 30 (నిజం చెపుతాం )లోకేశ్వరం మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు అలాగే ముధోల్ నియోజకవర్గం బిఆర్ఎస్ సమన్వయ కమిటీ సభ్యులు లోలం శ్యాంసుందర్ డాక్టర్ కిరణ్ కొమురెవర్ ఆదేశాల మేరకు జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో ప్రజలను మభ్యపెట్టి గద్దనెక్కిన ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలను నెరవేర్చాలని మాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా 420 హామీల పత్రాన్ని మాత్మ గాంధీ కి గురువారం లోకేశ్వరం మండల బిఆర్ఎస్ నాయకులు అందజేశారు. వారు మాట్లాడుతూ 100 రోజులలో ఆరోగ్యారెంటీలను అమలు చేస్తామని ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచిందని, గెలిచి 420 రోజులు అయినా ఆరోగ్యారెంటీలను పూర్తిగా అమలు చేయలేదని అన్నారు. ఏ గ్రామంలో చూసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించినందుకు ప్రజలు బాధపడుతున్నారు అని అన్నారు. ఇప్పటివరకు గత రెండుసార్లు గ్రామ సభలు నిర్వహించి పథకాలు అందిస్తాము అని చెప్పి 100 మందిలో ఒకరికి పథకాన్ని అమలు చేసి అందరికీ ఇచ్చేశామని చేతులు దులుపుకుంటూ ఉందని, లిస్టులో పేరు చూపడమే తప్ప ఇప్పటివరకు అర్హులను గుర్తించి వారికి ప్రభుత్వ పథకాలను అందజేసిన దాఖలు లేవని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సోషల్ మీడియా మండల కన్వీనర్ బండి ప్రశాంత్, బి ఆర్ ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దిగంబర్, బిఆర్ఎస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు భోజన్న, బి ఆర్ ఎస్ నాయకులు సిందే వేణు పటేల్,గణేష్, హరీష్, ప్రకాష్,బోజారెడ్డి, వెంకటేష్,నల్ల నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ విగ్రహం నికి వినతి పత్రం సమర్పించిన బి ఆర్ ఎస్ నాయకులు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: జనవరి 30 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండల కేంద్రం లో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు పినపాక మండలంలో గాంధీజీ వర్ధంతి సందర్భంగా నివాళు లు అర్పించి గాంధీజీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే 420 హామీలు అమలు చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చి నేటికి సరిగ్గా 420 రోజులైనా కూడా ఇంతవరకు అమలు చేయకపోవడంతో గాంధీ విగ్రహానికి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసనగా వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పినపాక మండల నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచ ఆశ్రమ గురుకుల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ

**-జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్....**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: జనవరి 30 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం గిరిజన బాలుర గురుకుల పాఠశాల మరియు వసతి గృహమును జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ బుధవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో మమేకమై వారికి అందుతున్న ఆహారం మరియు సమస్యలను అడిగి స్వయంగా రాసుకున్నారు. మంచినీటి ట్యాపులు లీకేజ్ నీకు గమనించిన కలెక్టర్ స్వయంగా టాప్ ను బిగించారు. డైనింగ్ హాల్,క్లాస్ రూమ్స్,పరిసరాలు,స్టోర్స్, వంట గదులను స్వయంగా తనిఖీ చేశారు. కిచెన్ షెడ్ లో విద్యార్థులకు అందిస్తున్న భోజనం తయారి ని,మరియు విద్యార్థులకు వడ్డించడానికి సిద్ధంగా ఉన్న



అన్నం పరిశీలించారు. వంటకు పరిశుభ్రమైన నీటిని వినియోగించాలని,మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భోజనం వండటానికి ముందే ప్రతి రోజు క్రమం తప్పకుండా ఆహార పదార్థాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని,నాసిరకం, నాణ్యతాలేమితో కూడిన పదార్థాలను ఎట్టి పరిస్థితుల్లో వినియోగించకూడదని ఆదేశించారు. ఆశ్రమ పాఠశాల మరియు వసతి గృహంలో విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా చదువు కొనసాగించేలా అనుకూల పరిస్థితులు కల్పించాలని అధికారులు ఆదేశించారు. వసతి గృహం మరియు పాఠశాలలో విద్యార్థులకు కావలసిన ఏర్పాట్లు మరియు వసతులు నివేదికల సమర్పించాలని అధికారులను ఆదేశించారు ఈ తనిఖీలు కలెక్టర్ హాస్టల్ వార్డెన్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సీనియర్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక..





చర్ల జనవరి 30 (నిజం న్యూస్) సీనియర్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక గురువారం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా దొడ్డ ప్రభుదాసు గౌరవ సలహాదారులుగా కోడి రెక్కల వెంకటేశ్వర్లు. అధ్యక్షులుగా జవ్వాది మురళీకృష్ణ. ప్రధాన కార్యదర్శిగా దొడ్డి హరినాగ వర్మ. కోశాధికారిగా. యస్. కిషోర్ ఉపాధ్యక్షులుగా జి లక్ష్మణ్. గూబ సురేష్. సహాయ కార్యదర్శులుగా జి. రామలక్ష్మణ్. దారిశెట్టి శ్రీను. మీడియా ఇన్చార్జిగా బి. వినోద్. కార్యనిర్వాహక కమిటీ సభ్యులుగా. బొబ్బిలిపాటి రవి కిరణ్. చెన్నం మోహన్. అలవాల సతీష్. కె.భాను ప్రకాష్. మచ్చ రాజా. శ్రావణ్ కుమార్. నాపల్లి సాగర్. ఎం.నరసింహారెడ్డి. సునీల్. రాజేష్. రాదధి.తురసం చంటి. పాల్గొన్నారు..

# లక్షలాదిగా హైదరాబాద్ తరలి రండి..



**- వేల గొంతులు లక్షల డప్పుల మాదిగల మహా సంస్కృతిక ప్రదర్శనను విజయవంతం చేయాలి**

బోనకల్. జనవరి 30.నిజం చెపుతా%శీ%:మాన్యశ్రీ మందా కృష్ణ మాది ఆదేశాల మేరకు వేల గొంతుల లక్షల డబ్బుల మహా ప్రదర్శన విజయవంతం చేయాలని కోరుతూ సన్నాహక సదస్సు తూటికుంట్ల గ్రామ మాదిగలు సన్నాహక సదస్సు నిర్వహించగా గ్రామ అధ్యక్షుడు కంచర్ల ప్రభాకర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు రిజర్వేషన్ వలన ప్రభుత్వ ఉద్యోగాలు ఎక్కువగా పొందటానికి ఎస్సీ వర్గీకరణ బలోపేతం చేయాలని వారు అన్నారు. మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారాన్ని ప్రకటించటం చాలా సంతోషకరమని అందుకుగాను తూటికుంట్ల గ్రామ ప్రజలందరూ పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి ఆనందం వ్యక్తం చేయటం జరిగిందని. ఎస్సీ వర్గీకరణ పై అనేక కమిషన్లు రిపోర్టు అనుకూలంగా వచ్చిన సుప్రీంకోర్టు తీర్పు వర్గీకరణకు అనుకూలంగా వచ్చిన సమాజంలో ఉండబడి అన్ని వర్గాలు ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా నిలిచిన కొంతమంది రాజ్యాంగ ద్రోహులు వర్గీకరణ వ్యతిరేకిస్తున్నారని వర్గీకరణ వ్యతిరేకులకు వేల గొంతులతో లక్షల డప్పుల హైదరాబాద్ కేంద్రంగా చావు డప్పు కొడతామని అంతిమంగా ధర్మమే గెలుస్తుందని హైదరాబాద్ ఫిబ్రవరి 7న జరిగే సభకు తూటికుంట్ల గ్రామం నుంచి అధిక సంఖ్యలో



తరలి రావాలని పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొల్లి రాంబాబు, ఊటుకూరి గోపి, వంగూరి సతీష్ కుమార్, తుంగ బలరామ్, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, కంచర్ల కిషోర్, కంచర్ల వెంకటేశ్వర్లు, కంచర్ల చంటి, కంచర్ల నాగేశ్వరరావు మాదిగలు ఉద్యోగస్తులు విద్యార్థులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం రైతులకు మిర్చి గిట్టుబాటు ధర కల్పించాలి

**- రైతు చేతికొచ్చిన పంట దళారుల చేతుల్లో మాయమైపోతుంది,**

**- బి ఆర్ ఎస్ మండల కార్యవర్గ సభ్యులు రాంబాబు నాయక్,**

తిరుమలాయపాలెం జనవరి 30 నిజం చెబుతాం న్యూస్,,రైతులకు అండగా నిలబడే ప్రభుత్వాలను చూసినం కానీ ఇకనైనా ప్రభుత్వం మిర్చి రైతుల పట్ల తన సానుభూతిని తెలియజేయాలి ఒక ఎకరానికి సుమారు మూడు లక్షల పై పెట్టుబడి కానీ మార్కెట్లో పోయి రైతు తన పంటను అమ్ముకోవడానికి సరైన రేటు లేకపోవడం ద్వారా రైతు చాలా ఆర్థికంగా నష్టపోతున్నాడు ఒక కింట మిర్చి ధర వచ్చి 14 వేల రూపాయలు, పేరుకేమో ఆ రేటు దళార్ల చేతుల నుండి రైతుకు వచ్చేసరికి, పది పన్నెండు కంటే, ఆ రైతుకు ఎలా గిట్టుబాటు అవుతుంది ఓట్లు వేసిన రైతాంగానికి ఇదేనా మీరు చూపించే పాలన ఆ రేటు దాంట్లో చూస్తే 9000 రూపాయల నుండి 12 వేల రూపాయల దాకా కొనుగోలు చేస్తున్నారు ఇదేనా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అంటే రైతాంగం మీద మీరు చూపిస్తున్న ప్రేమ ఇదేనా రేవంత్ రెడ్డి రైతు బోనస్ అంటివి ఇప్పుడు దాకా రైతులకు ఆ బోనస్ రాకపోతివి తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం మిర్చి రైతులను ఆదుకోవాలి లేనిపక్షంలో స్థానిక సంస్థల్లో రైతాంగం సప్త యందు చూపిస్తాం రేవంత్ రెడ్డి రైతు భరోసా గోవిందా ఇందిరమ్మ ఇల్లు గోవిందా రేషన్ కార్డు గోవిందా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా గోవిందా అంటూ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుంది టిఆర్ఎస్ మండల కార్యవర్గ సభ్యులు రాంబాబు నాయక్ తదితరులు



పాల్గొనడం జరిగింది

# ఘనంగా వార్షిక క్రీడోత్సవాలు ప్రారంభించిన ఎస్సై బి. రంజిత్

**- రాధికా కాన్సెప్ట్ స్కూల్ ..**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: జనవరి 30 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం స్థానిక రాజీవ్ గాంధీ నగర్ యందు గల రాధికా కాన్సెప్ట్ స్కూల్ ప్రైమ్ బ్రాంచ్ నందు వార్షిక క్రీడోత్సవాలను గురువారం మణుగూరు ఎస్సై బి. రంజీత్ ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ప్రతి ఒక్కరు ఆట పాటల్లోను, చదువులోనూ రాణించాలని క్రీడలనేవి శారీరకంగాను, మానసికంగాను ప్రతి ఒక్కరిని దృఢంగా తయారుచేస్తాయని, అంతేకాకుండా స్నేహ భావాన్ని పెంపొందింపజేస్తాయని తెలిపారు. ముఖ్యంగా ఆడపిల్లలు ఆటలతో పాటు కరాటే వంటివి వాటిని నేర్చుకుంటే ఆపద సమయంలో వారిని వారే రక్షించుకోవచ్చునని అన్నారు. అంతేకాకుండా విద్యార్థులు సెల్ఫోన్ దూరంగా ఉండాలని




సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ జి. మధుసూదన్ రెడ్డి డైరెక్టర్లు సి.హెచ్ జయ సింహా రెడ్డి ,జి సంపత్ రెడ్డి ,బి శ్రీనివాస్ రెడ్డి, ఎన్ రమేష్ మరియు పాఠశాల




ప్రిన్సిపల్ మేరీ భారతి అకాడమిక్ డీన్ ఎం నరేష్ మరియు పి ఈ టి కె.నరేంద్ర ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రేపాకుల వెంకన్న ఆశయాలు ముందుకు తీసుకెళ్దాం సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరావు

**- రేపాకుల లేని లోటు తీర్చలేనిది సిపిఎం కార్యదర్శి బండి రమేష్**
**- సిపిఎం ఆశయాల కోసం చివరిదాకా పనిచేసిన వ్యక్తి రేపాకుల వెంకన్న జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్**
**- సిపిఎం మండల కమిటీ సభ్యులు రేపాకుల వెంకన్న స్తూపం ఆవిష్కరణ,సంస్మరణ సభలో వక్తల పిలుపు**

తిరుమలాయపాలెం జనవరి 30 నిజం చెపుతాం న్యూస్,,రేపాకుల వెంకన్న ఆశయా సాధన కోసం అందరం కృషి చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు... పిండిప్రోలు గ్రామపంచాయతీ శివారు :పాపాయిగూడెంలో రేపాకుల వెంకన్న సంస్మరణ సభ సందర్భంగా వెంకన్న స్థూపాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ స్తూప ఆవిష్కరణకు మరియు సభకు ముఖ్యఅతిథిగా హాజరైన నున్న నాగేశ్వరరావు మాట్లాడుతూ రేపకుల వెంకన్న తను నమ్ముకున్న సిద్ధాంతం కోసం చివరి వరకు పనిచేస్తారని, కేవలం 52 సంవత్సరాల వయసులో చనిపోవడం చాలా దురదృష్టకరమైన అన్నారు. ప్రజల పనిమీద కలెక్టర్ ఆఫీస్ కి వెళ్లి వస్తున్నా వెంకన్న ఆక్సిడెంట్ ద్వారా చనిపోవడం బాధాకరమని ఆయన అన్నారు. వెంకన్న లాంటి ఉత్తమ కమ్యూనిస్టులు కోల్పోవడం బాధాకరమని ఆయన ఆశయాల కోసం అందరం పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి బండి రమేష్ మాట్లాడుతూ రేపకుల వెంకన్న లేని లోటు తీర్చడం సాధ్యం కాదని, అలాంటి మంచి కార్యకర్తలను కోల్పోవడం కి తీరని లోటు అన్నారు. ఇక్కడ లేకపోవడం పాపాయిగూడెం గ్రామానికి మండల కి కూడా నష్టమని ఆయన అన్నారుఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు మండల ఇన్చార్జి షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ రేపాకుల వెంకన్న సున్నితమైన మనస్సు కలిగిన వాడని, మంచి స్నేహశీలని,కుటుంబాన్ని, సంఘాన్ని సమానంగా ప్రేమించిన వ్యక్తిని ఆయన అన్నారు. వెంకన్న ధన్యజీవిని అని సందర్భంగా కొనియాడారు. ఈ సంస్మరణ సభకు మండల కార్యదర్శి కొమ్ము శీను అధ్యక్షత వహించగా, ముందు స్థూపాన్ని నాగేశ్వరరావు గారు ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు శివలింగం, సిపిఎం నాయకులు అంగిరేకుల నరసయ్య, కొలిచలం స్వామి, శాఖ కార్యదర్శి జాల ఉమేష్ టిఆర్ఎస్ కాంగ్రెస్ నాయకులు పాల్గొని ప్రసంగించారు. ఈ సభలో సిపిఎం నాయకులు దాసరి మహేందర్, బింగి రమేష్, వేగినాటి మంగతాయారు,కొత్తపల్లి వెంకన్న, పద్మనాభల సుధాకర్ సొసైటీ డైరెక్టర్ చల్ల వెంకటేశ్వర్లు రామనబోయిన రవి



దొండేటి నిర్మల్రావు పిట్టల పాపారావు పప్పుల ప్రసాద్ వశ పొంగు వీరన్న పు రావుల విజయపాల్ రెడ్డి పుసులూరి వీరభద్రం దాసరి మహేందర్ కోడి లింగయ్య దొడ్డ లింగస్వామి సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి చాలా ఉమేష్ మాజీ కార్యదర్శి సొంటి వెంకటేశ్వర్లు రేపాకుల భద్రయ్య రేపాకుల రాధాకృష్ణ బొడ్డు లక్ష్మీనారాయణ పీడియాల రామారావు గుంటి వెంకన్న గుంటి ఉపేందర్ గుంటి వీరన్న ఉప్పల గోపాలకృష్ణ జాలకన్నయ్య షేక్ షరీఫ్ జాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు ప్రజా గాయకుడు కొమ్ము రమేష్ ఆలపించిన గేయాలు ప్రజలను ఆకట్టుకున్నాయి

## సిహెచ్ఓ శ్రీనివాసరావును సన్మానించిన వైద్య ఆరోగ్య సిబ్బంది




బోనకల్, జనవరి 30. నిజం చెపుతాం:బోనకల్ ప్రాథమిక వైద్యశాలలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ( సిహెచ్ఓ) గా విధులు నిర్వర్తించి గురువారం పదవి విమరణ పొందిన పెద్దినేని శ్రీనివాసరావు దంపతులను వైద్య ఆరోగ్య సిబ్బంది పలువురు నాయకులు, డి ఎం హెచ్ వో లు, వైద్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2015 వ సంవత్సరంలో బోనకల్ మండలంలో డెంగ్యూ ప్రబలిన సందర్భంలో మెడికల్ ఆఫీసర్ తో పాటు సిహెచ్ఓ శ్రీనివాసరావు చేసిన సేవలు మరువలేనివి అన్నారు. 2018 వ సంవత్సరంలో కేంద్ర ఆరోగ్య శాఖ పతిస్తాత్మకంగా చేపట్టిన కాయకల్ప అవార్డు భారతదేశంలోనే ప్రపదమ స్థానంలో బోనకల్ పిహెచ్సి ని నిలపడంలో అప్పటి మెడికల్ ఆఫీసర్ తాటికొండ శ్రీకాంత్ తో పాటు సిహెచ్ఓ శ్రీనివాసరావు , సిబ్బంది కృషి చేశారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. 2020 వ సంవత్సరంలో వచ్చిన కరోనా మహమ్మారి ని ఎదురుకోవడానికి ఏఎన్ఎంలు సెకండ్ ఏఎన్ఎంలు ఇతర అధికారులతో కలిసి ఆయన సమన్వయం చేశారని సమర్ధవంతంగా ఎదుర్కొన్నారన్నారు. ప్రజలతో పత్రిక మిత్రులతో ప్రజా ప్రతినిధులతో సౌమ్యంగా ఎవరించి శ్రీనివాసరావు అందరి మన్నలను పొందారని ఆయనను కీర్తించారు. సిపిఐ రాష్ట్ర సభ్యులు బాగం హేమంతరావు, నల్గొండ డిఎంహెచ్ ఓ కొండలరావు, ఖమ్మం డిహెచ్ఎంఓ కళావతి భాయ్, బోనకల్ వైద్య అధికారి డా!! స్రవంతి, సూపర్వైజర్ దానయ్య, ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు, పలు రాజకీయ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీకి నివాళులర్పించిన మణుగూరు బార్ అసోసియేషన్ న్యాయవాదులు...



**- ప్రధమ శ్రేణి మెజిస్ట్రేట్ కె .సూరి రెడ్డి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: మణుగూరు జనవరి 30 (నిజం చెపుతాం) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించారు. గురువారం కోర్టు ఆవరణలో జరిగిన మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమం సందర్భంగా మెజిస్ట్రేట్ కంభపు సూరి రెడ్డి మాట్లాడారు. మహాత్మా గాంధీ త్యాగాన్ని, సత్యం–అహింసా మార్గాలను స్మరించుకోవాల్సిన రోజు. భారత దేశ స్వాతంత్ర్య పోరాటంలో గాంధీ పాత్ర అమోఘం. ఆత్మబలిదానం ద్వారా ఆయన ప్రపంచానికి ప్రేమ, సహనానికి గొప్ప ఉదాహరణగా నిలిచారు. మనమందరం గాంధీగారి సిద్ధాంతాలను పాటిస్తూ సమాజాన్ని శాంతియుతంగా, న్యాయంగా మార్చడానికి కృషి చేద్దాం. అనంతరం మెజిస్ట్రేట్, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో న్యాయవాదులు దాసరి కవిత, కందిమల్ల నరసింహారావు, కుర్మ విజయరావు, సావిత్రి, పోశం భాస్కర్, రుద్ర వెంకట్ నాగార్జున్ రెడ్డి సరస్వతి, సునీత, కోర్టు సిబ్బంది సిద్ధార్థ శంకర్, నాగేంద్ర, శ్రీకర్, రేఖ, ప్రసన్న, రవళి, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.


# ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి : ఎస్పీ రోహిత్ రాజు

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ప్రకాశం స్టేడియంలో వాహనదారులకు అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ సూచనలతో సబ్ డివిజన్ పోలీసులు వాహనదారులకు,విద్యార్థినీ,విద్యార్థులకు ముఖ్యంగా ఆటోడ్రైవర్లకు జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా భారీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో సుమారు 2000 మంది పాల్గొన్నారు. ఎస్పీ పాటు కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,ఇల్లందు డిఎస్పీ చంద్రభాను,మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,కొత్తగూడెం మున్సిపల్ కమీషనర్ శేషాంజనేయ స్వామి,జిల్లా రవాణాధికారి వెంకట రమణలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహనదారుడు రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ముందుగా విద్యార్థులతో కలిసి అక్కడ రోడ్డు భద్రతా నియమాలను సూచిస్తూ ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం ద్వారా దేశంలో నిత్యం రోడ్డు ప్రమాదాలు సంభవించి చాలామంది తమ విలువైన ప్రాణాలను కోల్పోతున్నారని అన్నారు. వాహనదారులందరూ హెల్మెట్,సీట్ బెల్ట్ లు ధరించి వాహనాలను నడపాలని కోరారు. ర్యాష్ డ్రైవింగ్,మద్యం సేవించి వాహనాలు నడపడం,ఓవర్ లోడ్,రాంగ్ రూట్లో ప్రయాణించడం లాంటి తప్పిదాలతో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 500 కు పైగా ఆటో డ్రైవర్లు తమ వాహనాలతో సహా హాజరయ్యారు. వారిని ఉద్దేశించి మాట్లాడుతూ ఆటో డ్రైవర్ సోదరులు కూడా ఖాకీ యూనిఫామ్ ధరించి ఈ కార్యక్రమానికి హాజరవడంతో ప్రకాశం స్టేడియం ప్రాంగణమంతా ఖాకీమయమైందని అన్నారు. ఆటోలు నడుపుకుంటూ జీవనం సాగించే ప్రతి ఒక్కరూ కూడా ప్రభుత్వ ఇన్సూరెన్స్ పథకాలను ఉపయోగించుకోవాలని సూచించారు. పోలీస్ శాఖతో పాటు ప్రజలతో నిరంతరం ప్రత్యక్షంగా సంబంధం కలిగి ఉండేది ఆటో డ్రైవర్లు మాత్రమే అని అన్నారు. పోలీసు వారు సూచించిన నియమాలను పాటించి ఆటో డ్రైవర్లు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు మరియు అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించి బాధ్యత గల పౌరులుగా కూడా మెలగాలని కోరారు. అనంతరం జిల్లా వ్యాప్తంగా ఎనిమిది వేల ఆటోలకు సంబంధించి పోలీస్ శాఖ తరపున తయారుచేసిన స్టిక్కర్లను ఎస్పీ ఆవిష్కరించారు. ఆటో డ్రైవర్ల అందరూ కూడా తమ సమాచారంతో కూడిన స్టిక్కర్లను



కచ్చితంగా అమర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం మరియు జిల్లా పౌరసంబంధాల శాఖ కళాకారుల చేత ట్రాఫిక్ అవగాహనపై పాటల రూపంలో సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహించడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేసిన కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,ట్రాఫిక్ ఎస్ఐలు నరేష్,మదార్ మరియు పట్టణ సీఐలు కరుణాకర్,రమేష్,శివ ప్రసాద్ మరియు జూలూరుపాడు సీఐ ఇంద్రశేనారెడ్డి లను శాలువాలతో ఎస్పీ సత్కరించారు.

## రామచంద్రు కుటుంబాన్ని పరామర్శించిన మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి



తుంగతుర్తి, జనవరి 30 నిజం చెపుతాం తుంగతుర్తి మండల అక్షిత రిపోర్టర్ పోలేపాక రామచంద్రు కుటుంబ సభ్యులను తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కాంగ్రెస్ తీగల గిరిధర్ రెడ్డి పరామర్శించారు. రామచంద్రు తండ్రి బిక్షం ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న గిరిధర్ రెడ్డి మండల పరిధిలోని తూర్పు గూడెం గ్రామంలో గురువారం రామచంద్రు నివాసంలో బిక్షం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# 6 గ్యారంటీ ల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం

**- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ ఆగ్రహం**

ఉన్నతూర్తి జనవరి 30 నిజం చెపుతాంఆరు గ్యారెంటీ ల పేరుతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం నట్టేట ముంచుతున్నదని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు విగ్రహానికి వినత పత్రం అందజేసి మాట్లాడారు. నేటి వరకు కూడా ప్రభుత్వం ఇచ్చిన ఆమె మేరకు పూర్తిస్థాయిలో రుణమాఫీ జరగలేదని, రైతులను రైతు భరోసా పేరుతో దగా చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలన్నీ పూర్తిస్థాయిలో వచ్చేవరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై బిఆర్ఎస్ పార్టీతో పోరాటం చేస్తామని హెచ్చరించారు. దావోస్లో లో చీకటి ఒప్పందాలే తప్ప, అభివృద్ధికి నిధులే లేవని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి చైర్ పర్సన్ గుజ్జాదీపిక యుగంధర్ రావు మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య రఘునందన్ రెడ్డి ఎస్సే రజాక్ సోమేశ్ గౌడ్ ఉప్పలయ్య దొంగరి శీను తునికి సాయిలు గుండ గాని రాములు గౌడ్ యాదగిరి తదితర నాయకులు పాల్గొన్నారు.



# ఎక్సైజ్ శాఖలో, దాడులు బహుళం... కేసులు శూన్యం?

**- ఫిర్యాదులు చేస్తానే ...దాడులు చేస్తాం.**
**- తుంగతుర్తి ఎక్సైజ్ సీఐ రజిత**

తుంగతుర్తి జనవరి 39 నిజం చెపుతాంతెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ ఆదేశాల మేరకు.. ప్రతిరోజు మండలంలోని ఏదో ఒక గ్రామాన్ని పర్యవేక్షణ చేయవలసిన బాధ్యత ఎక్సైజ్ ఉన్నతాధికారులు మీద ఉండగా, నామమాత్రంగా దాడులు చేస్తూ.. ఫిర్యాదు చేస్తేనే కేసులు నమోదు చేస్తాం... హుకుం జారీ చేసిన సంఘటన గురువారం ఓ బిర్యాని కేంద్రంలో చోటుచేసుకుంది. విశ్వసనీయ సమాచారం మేరకు... తుంగతుర్తి మండలం లోని 25 గ్రామపంచాయతీలో సుమారు 250 కి పైగా బెల్ట్ షాపులు రాత్రి వేళల్లో సైతం జోరుగా సాగుతున్నాయి. కొన్ని కిరాణం షాపుల్లో ఏకంగా సెట్టింగ్ కూడా నడుస్తుండగా కేవలం చూసి... చూడనట్లుగా సంబంధిత ఎక్సైజ్ అధికారులు, గ్రామాల్లో తిరుగుతూ, కేసులు పెట్టకపోవడం విచిత్రం. గురువారం రోజు ఏకంగా ఎవరో ఫిర్యాదు చేశారని తాసిల్దార్ కార్యాలయం సమీపంలో ఓ బిర్యాని సెంటర్లో ఎక్సైజ్ శాఖ అధికారి ఆధ్వర్యంలో హడావుడి చేయడం హల్చల్ చేయడంతో ఒక్కసారిగా మందు ప్రియులు భయం ఆందోళనలు పడ్డారు. నిర్వాహన యజమానికి చుక్కలు చూపించి, కేసులు పెడతాం బిడ్డ అక్కడినుండి ఎక్సైజ్ అధికారులు వెళ్ళిపోవడం జరిగింది. బిర్యానీ సెంటర్ లోని పలువురు గ్రామాల్లో సాక్షాత్తు సారాను.. కూడా అమ్ముతున్నారు ఏం చేస్తున్నారని ఎక్సైజ్ అధికారుల ప్రశ్నించడం విశేషం.



## మహాత్మ గాంధీ ఆశయాలు కొనసాగిస్తాం...

తుంగతుర్తి,జనవరి 30 నిజం చెపుతాంప్రతిఒక్కరూ గాంధీ ఆశయాలు కొనసాగించాలని ఆర్యవైశ్య సంఘం రాజకీయ సూర్యాపేట జిల్లా చైర్మన్ తాటికొండ సీతయ్య అన్నారు. తుంగతుర్తి మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ 76 వ వర్ధంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. తుంగతుర్తి మండల కేంద్రంలోని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల కమిటీ నాయకులు నాయకులు పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తాటికొండ సీతయ్య మాట్లాడుతూ. మాత్మగాంధీ సత్యం, అహింసా సిద్ధాంతాలతో సహాయ నిరకరణ ఉద్యమం చేపట్టాడన్నారు. సత్యాగ్రహం ఆయుధాలతో రవి అస్తమించని బ్రిటి సామ్రాజ్యాన్ని గడగడ లాడించిన స్వతంత్ర సమరయోధుడు మహాత్మా గాంధీజీ అని అన్నారు. .ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల కమిటీ నాయకులు బండారు దయాకర్, పాలవరపు సంతోష్, ఈగ నాగన్న, మాశెట్టి వెంకన్న, తల్లాడ శ్రీను, తల్లాడ శ్రీహరి, ఓరుగంటి సుభాష్, విజయ్, తల్లాడ కేదారి, గోపారపు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు



కోదాడ, జనవరి 30 (నిజం చెపుతాం) మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ పార్క్ లో గల మహాత్మా గాంధీ విగ్రహానికి వాసవి వనిత క్లబ్ సభ్యులు వాసవి కపుల్స్ క్లబ్ సభ్యులు పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బానిస సంకెళ్ళ నుంచి విముక్తి కల్పించి దేశానికి స్వతంత్రం తీసుకొచ్చిన గొప్ప జాతిపితామహుడు మహాత్మాగాంధీ అని కొనియాడారు అహింసా శాంతియుత పోరాటం ద్వారా మన హక్కులను పొందగలం అనే మార్గం చూపిన మహానీయుడని ఆయన మనకు అహింసా సత్యాగ్రహం అనే పదునైన ఆయుధాలను పరిచయం చేసి వాటిని వాడటానికి ప్రజల్లో ధైర్య సాహసాలు నేర్పిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు ఈ కార్యక్రమంలోపాల్గొన్న వారు వాసవి వనిత క్లబ్ సభ్యులు ఐపీసీలు పబ్బా గీతా దేవి జగని ప్రసాద్ వంగవీటి లోకేష్ డిస్టిక్ ఆఫీసర్ చల్లా లక్ష్మీనరసయ్య ఆర్ సి బెలిదే భరత్ కుమార్ ఆర్ఎస్ బోనాల సైదారావు జెడ్ సి తుడుపునూరి మంజుల వనిత క్లబ్ ప్రెసిడెంట్ వెంపటి నాగలక్ష్మి ట్రెజరరీ వంకాయల స్వాతి వనితా క్లబ్ సెక్రటరీ వంగవీటి సుజాత వెంపటి వెంకటేశ్వరరావు వాసవి కపుల్స్ క్లబ్ ప్రెసిడెంట్ సిహెచ్ శివ నారాయణ సెక్రెటరీ శ్రీరంగం లక్ష్మణ్ కోశాధికారి ఉప్పలవంచు శ్రీను తదితర సభ్యులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ వర్ధంతి



హుజూర్ నగర్ జనవరి 30 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలోస్థానిక గాంధీ పార్కులో పాలకవర్గం మరియు కార్యవర్గం గాంధీ 74 వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగినది రైస్ మిలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పొలిశెట్టి లక్ష్మి నర్సింహా రావు మాట్లాడుతూ గాంధీ ఆశయాలను అందరం అనుసరించాలని స్వతంత్రం కోసం పోరాడిన యోధుడు మన గాంధీ మహాత్ముడు అని చెప్తూ వారి మార్గంలో అందరూ పయనించాలని కోరారుఈ కార్యక్రమంలోఅధ్యక్షులు ఓరుగంటి నర్సింహా రావు, వైస్ ప్రెసిడెంట్ మాజీ కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వర్ రావు వర్తక సంఘము అధ్యక్షులు నీరుమళ్ళ నర్సింహా రావు, మాశెట్టి అనంతరాములుఉప్పాల రమేష్ ఆంజనేయ స్వామి దేవస్థానం అధ్యక్షులు పొలిశెట్టి వెంకటేశ్వర్లు, గెల్లి విద్యాసాగర్ కుక్కడుపు కోటేశ్వరరావు బచ్చు రామారావు, అశోక్, నారాయణ రావు,జూలకంటి ఉపేందర్,ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు వంకాయల పద్మావతి, ఆరేటి వెంకటలక్ష్మి , వాసవి క్లబ్ అధ్యక్షులు కరాలపాటి పాపారావు , కార్యదర్శి వీరవెల్లి వెంకటేశ్వర్లు, కోశాధికారి ఉప్పల వెంకటేశ్వర్లు వాసవి వనిత లెజెండ్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పొలిశెట్టి ఝాన్సీరాణి , ప్రవళిక కోశాధికారి కొండాలీల ఆర్యవైశ్య మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు

# 10వ తరగతి విద్యార్థులకుపరీక్ష ప్యాడుల పంపిణీ



నేరేడుచర్ల జనవరి, 30/ నిజం చెపుతాం న్యూస్: లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి అధ్యక్షతన రీజియన్ చైర్మన్ గుడిపూ రి వెంకటేశ్వరరావు సౌజన్యంతో జడ్పీహెచ్ఎస్ సోమ వరం 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడులు పెన్నులు పంపిణీ రీజియన్ చైర్మన్ వెంకటేశ్వరరావు చేతుల మీదుగా అందించడం జరిగింది ఈ కార్యక్రమం గురించి లయన్స్ క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి రీజియన్ చైర్మన్ గుడిపూ రి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద పిల్లలకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యారంగానికి సేవలు విరివిగా అందించడం జరుగుతుందని తెలియజేశారు లయన్స్ క్లబ్ సేవే మార్గంగా పేద పిల్లలకు ఇలా పరీక్ష ప్యాడ్ లను పెన్నులను అందించి బలహీన వర్గాల పిల్లలకు సహాయం చేయడం గర్వకారణమని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ రవీందర్ రెడ్డి ,డిస్టిక్ చైర్ పర్సన్ పటేల్ రమేష్ రెడ్డి, నేరేడుచర్ల లయన్స్ క్లబ్ కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి ,లయన్స్ క్లబ్ సభ్యులు , పూర్ణ చంద్ర రెడ్డి ,విశ్వనాథ్ ,,సరికొప్పుల నాగేశ్వరరావు, పాఠశాల ఇంచార్జ్ హెడ్మాస్టర్ ఎం మంజుల ఉపాధ్యాయులు వినోద్ కుమార్ ,అశోక్ ,శ్రీనివాస్, మొదలగు వారు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రోడ్ భద్రతా వార్షికోత్సవాలు





హుజూర్ నగర్ జనవరి 30 నిజం చెపుతాం న్యూస్ జాతీయ భద్రత మాసోత్సవాలలో భాగంగా మన హుజూర్నగర్ కోదాడ రోడ్ నందు గల లారి ఓనర్స్ అసోసియేషన్ ప్రాంగణం నందు అవగాహన సదస్సు నిర్వహించుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగాలారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కోతి సంపత్ రెడ్డి వ్యవహరించారు.ముఖ్య అతిథులుగా హుజూర్ నగర్ ప్రైవేట్ స్కూల్ యాజమాన్యము గ్రీన్ వుడ్ స్కూల్ కరస్పాండెంట్ తుమ్మ మర్రెడ్డి,కాకతీయ స్కూల్ కరస్పాండెంట్ కాకి శ్రీధర్ గౌడ్, శ్రీ చైతన్య స్కూల్ తరఫున ఢీన్ ప్రేమ్ సాగర్ ఎం డి ఆర్ స్కూల్ ప్రిన్సిపల్ భూపాల్ రెడ్డి , లారీ ఓనర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు దొంతి రెడ్డి సంజీవరెడ్డి ప్రధాన కార్యదర్శి ఇంద్రారెడ్డి కోశాధికారి శ్రీనివాస రాజు ఉపాధ్యక్షులు రామిశెట్టి శ్రీనివాస్ సత్యనారాయణ ఓపెన్ ఐస్ సొసైటీ ప్రధాన కార్యదర్శి సులువ చంద్రశేఖర్, కోశాధికారి కోడిమల లక్ష్మణ్, జన చైతన్య ట్రస్ట్ అధ్యక్షులు పారాసాయి నాయుడు,ప్రధాన కార్యదర్శి పిల్లి శివశంకర్ డిఎస్ఆర్ ట్రస్టు చైర్మన్ దగ్గుపాటి బాబురావు విచ్చేశారుఇటి కార్యక్రమానికి స్వచ్ఛందంగా విచ్చేసి సుమారు 30 మందికి హెల్మెట్లు అందజేసిన మాజీ 9వ వార్డు కౌన్సిలర్ బొల్లెద్దు జైలు దనమ్మకిముఖ్య అతిథులు, పట్టణ ప్రముఖులు ప్రశంసలు అందజేశారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాధారణ భద్రతా చిన్నపాటి చిట్కాలను అనుసరించడం ,వాటిని అమలు చేయడం వలన మన రహదారులను సురక్షితంగా ప్రయాణం చేయడంలో సహాయపడుతుందని,ఎల్లప్పుడూ సురక్షితమైన వేగంతో డ్రైవ్ చేయడం శ్రేయస్కరం అని,సగటు వేగంలో ప్రతి 1% పెరుగుదలకు, ప్రాణాంతకమైన క్రాష్ ప్రమాదంలో 4% పెరుగుదల ఉందని గణాంకాలు సూచిస్తున్నయని అనవాహనం నడుపుతున్నప్పుడు పట్టీ ఉన్న హెల్మెట్ ఐ ఎస్ ఐ ప్రమాణం) ధరించడం వలన మంచి నాణ్యమైన హెల్మెట్ ధరించడం వల్ల మరణ ప్రమాదాన్ని 42% మరియు తీవ్రమైన గాయల నుండి సుమారు 70% తగ్గించవచ్చు,ప్రమాదాలను నివారించడానికి సీటు బెల్ట్ (డ్రైవర్ మరియు ప్రయాణీకుడు ఇద్దరూ) ధరించాలి అని, సీటు బెల్ట్ ధరించడం వల్ల ఫ్రంట్ సీటులో ఉన్నవారిలో గాయాలు మరియు మరణాల ప్రమాదాన్ని 45-50% మరియు వెనుక సీటులో ఉన్నవారు 25-75% వరకు తగ్గిస్తుంది అనిపిల్లలను ముందు సీట్లలో కూర్చోబెట్టకూడదు అని, నిర్బంధంలో పిల్లలను ఉంచడం వలన కనీసం 60% మరణ ప్రమాదాన్ని తగ్గిస్తుంది, ముఖ్యంగా 4 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలను ముందు సీట్లో కూర్చోబెట్టరాదని డ్రైవింగ్ చేస్తున్నప్పుడు ఏకాగ్రతకు భంగం కలిగించే మొబైల్ ఫోన్‌లు లేదా ఇతర గాడ్జెట్‌లను ఉపయోగించవద్దు అని సంగీత సిస్టమ్‌ల వాయిస్ స్థాయి సురక్షితమైన వినగల పరిమితుల్లో వుండాలి అని, వాహనాలు గడిపేటప్పుడు ఇయర్ ఫోన్స్ పెట్టరాదు అని,ఇతర వాహన డ్రైవర్లు లేదా పాదచారుల దృష్టిని మరల్చే రహదారిపై అవాంఛిత హారన్‌లను మ్రోగించరాదు అనివాహన నిర్వహణ ఫ్రీక్వెన్సీ ప్రకారం మీ వాహనం సరిగ్గా సర్వీస్ చేయబడిందని నిర్ధారించుకున్న తరవాత వాహనలను నడపాలనిమద్యం సేవించి వాహనాలు నడపకూడదు అని, డ్రింక్ మరియు డ్రైవింగ్ 0.05 జిడిఎల్ కంటే ఎక్కువ రక్త-ఆల్కహాల్ గాఢత బిఏసి కలిగి ఉన్నప్పుడు ప్రమాదాల ప్రమాదాన్ని పెంచుతుందని సురక్షితంగా ఉండటానికి ప్రతి ఒక్కరూ అనుసరించాల్సిన ముఖ్యమైన భద్రతా చర్యలు తీసుకోవాలి అని అలాగే మైనర్ లకు వాహనాలు నడపడానికి ఇవ్వకూడదని, పిల్లలకు చిన్నవయస్సులోనే ఈ భద్రతా చర్యలను నేర్పించడం చాలా ముఖ్యం అని,తద్వారా వారు భవిష్యత్తులో దురదృష్టకర సంఘటనలను నివారించవచ్చు అని వారు అన్నారుఇట్టి కార్యక్రమంలో ద్విచక్ర వాహనదారులు,భారీ వాహనదారుల యజమానులు,డ్రైవర్లు, ద్విచక్ర షో రూం వారు, యాజమాన్యులు,ప్రైవేట్ ట్రావెల్స్ వారి తో పాటు పట్టణ ప్రజలు,పాత్రికేయ మిత్రులు స్వచ్ఛంద సేవా సంస్థల వారు లారీ ఓనర్స్ అసోసియేషన్ సంఘ కమిటీ సభ్యులు ఈశ్వర చారి, గడ్డం రాజు అచ్చయ్య, సంఘ సభ్యులు, డీసీఎం అసోసియేషన్, ఆటో యూనియన్, వివిధ ట్రాన్స్పోర్ట్ యజమానులు, ఉద్యోగులు షో రూమ్ యజమానులు ప్రజలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు టాలెంట్ టెస్టులు

**- సమస్యలను వెలుగులోకి తేవడంతో పాటు విద్యార్థి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం**

**- ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించడం ప్రశంసనీయం**

**- కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా మార్గదర్శకతను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి**


**- కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా పదవ తరగతి టాలెంట్ టెస్ట్ కు విశేష స్పందన**

**- టి పి సి సి డెలిగేట్ సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్**



కోదాడ, జనవరి 30 (నిజం చెపుతాం)విద్యార్థుల్లో అంతర్గతంగా ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు టాలెంట్ టెస్టులు ఎంతో దోహదపడతాయని టిపిసిసి డెలిగేట్ సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ లు. గురువారం కోదాడ పట్టణంలోని ఎమ్మెస్ కళాశాలలో కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన టాలెంట్ టెస్ట్ ప్రశ్నాపత్రాలను వారు విడుదల చేసి మాట్లాడారు. సమాజంలో ఉన్న సమస్యలను వెలికి తీసి పరిష్కారానికి మార్గం చూపడంతో పాటు విద్యారంగా అభివృద్ధి కోసం కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. టాలెంట్ టెస్టులు రాయడంతో విద్యార్థులకు పరీక్షా అంటే భయాందోళనలు దూరమవుతాయి అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత విద్యార్హతలతో ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు ఉన్నారని విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు అందరూ పేదవారని పేదరికంలో పుట్టడం తప్పు కాదని పేదరికంలోనే చనిపోవడం తప్పు అవుతుందని విద్యార్థులు పేదరికం జయించి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా విద్యార్థులకు అందిస్తున్న మార్గదర్శకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు కాగా ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పదవ తరగతి టాలెంట్ టెస్ట్ కు కోదాడ నియోజకవర్గం నుండి అన్ని మండలాల నుండి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సుమారు వందమందికి పైగా హాజరయ్యారు. గ్రాండ్ టెస్ట్ ముగిసిన అనంతరం కీ పేపర్ ను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ విడుదల చేశారు. కోదాడ ఎలక్ట్రానిక్ అధ్యక్షులు పడిశాల రఘు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ కళాశాల సీఈఓ ఎస్ఎస్ రావు త్రివేణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సిరికొండ శ్రీనివాస్, టి యు డబ్ల్యూ జే 143 జిల్లా ప్రధాన కార్యదర్శి హరికిషన్ రావు, టి యు డబ్ల్యూ జే హెచ్ 143 స్టేట్ కౌన్సిల్ మెంబర్ బంకా వెంకటరత్నం, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మాతంగి సురేష్ , ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి గంధం వెంకటనారాయణ, ప్రెస్ క్లబ్ కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు కొలిచలం నరేష్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మరికంటి లక్ష్మణ్ పూర్ణచంద్రరావు, తంగళ్ళ పల్లి, లక్ష్మణ్ తోటపల్లి నాగరాజు, వేజెండ్ల శివ, తునగర్ సైదులు, చీమ శేఖర్, వాసు, శ్రీకాంత్, నజీర్, సత్య రాజు సునీల్. నాగేంద్రబాబు, సతీష్. తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ బృగమాలిక సోమేశ్వర సోమప్ప దేవస్థానంలో మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా కొబ్బరికాయలు ,లడ్డు వేలం పాట



**- ఆలయ కమిటీ చైర్మన్ చిత్తనూరి సత్యనారాయణ.**

**- దేవస్థాన కమిషనర్ మృత్యుంజయ శాస్త్రి తెలిపారు.**

నేరేడుచర్ల జనవరి, 30( నిజం చెపుతాం న్యూస్):నేరేడుచర్ల మండలం గ్రామం సోమవారం లో శ్రీ బృగ మాలిక సోమేశ్వర సోమప్ప దేవస్థానం ఆలయంలో బహిరంగ వేలం మహాశివరాత్రి సందర్భంగా పూజ సామాగ్రి వేలంపాట నిర్ణయించడం జరిగింది సోమప్పదేవస్థానం కమిషనర్ మృత్యుంజయ శాస్త్రి గురువారంఒక ప్రకటనలో తెలిపారు. ది . 26-2-2025 బుధవారం రోజున మహాశివరాత్రి సందర్భంగా ది .25-02- 2025 నుండి 1- 3- 2025 వరకు బృగ మాలిక సోమేశ్వర సోమప్ప దేవస్థానాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు జరుగుతున్న సందర్భంగా ఇందుకుగాను కొబ్బరికాయల వేలంపాట లడ్డు పులిహోర వేలం పాట సైకిల్ స్టాండ్ వేలంపాట31-1-2025న దేవస్థాన ఆలయంలో మధ్యాహ్నం రెండు గంటలకు బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుంది ఆసక్తి గలవారు దేవస్థానం ఆలయంలో కొబ్బరికాయలు, లడ్డు, సైకిల్ స్టాండ్, వేలం పాడుకునేవారు ముందుగా దిగువ తెలిపిన ప్రకారంగా డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని ఆలయ కమిటీ చైర్మన్ చిత్తనూరిసత్యనారాయణ పాలకవర్గ సభ్యులు దేవస్థాన ఆలయఅధికారి మృత్యుంజయ శాస్త్రి వేలం పాట పాడుకునే వారిని కోరడం జరుగుతుంది. వేలంపాట పాడటం జరిగిన వెంటనే డిపాజిట్ సొమ్ము మొత్తం ఒకేసారి చెల్లించాలని ఆలయ కమిటీ తెలిపింది. మహ శివరాత్రి సందర్భంగా ఆలయంలో టెంకాయలు అమ్మకము హక్కులకు డిపాజిట్ రూపాయలు.5వేల, రూపాయలు, లడ్డు పులిహోరకు 5 వేల ,రూపాయలు, సైకిల్ స్టాండ్ కు 3వేల, రూపాయలు దేవస్థాన కమిషనర్ పాలకవర్గ సభ్యులు నిర్ణయించడం జరిగినది శ్రీయత కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ హైదరాబాద్ గారి ఆమోదం లోబడి ఉంటుందని ఆలయ కమిటీ వారు తెలిపారు. కావున ఆసక్తి గలవారు ఈ దేవస్థానం కమిటీ పాలకవర్గ సభ్యులు కమిషనర్ మృత్యుంజయ శాస్త్రి ఆదేశాల మేరకు వేలంపాట లో పాల్గొనాలని ఆసక్తి గలవారిని కోరడం జరిగినది ఈ వేలం



పాటకు ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు ,తదితరులు పాల్గొనాలని ఆలయ కమిటీ ,కమిషనర్ కోరారు.

# ఘనంగా జాతిపిత మహాత్మ గాంధీ వర్ధంతి

**- వాసవి ,వనిత క్లబ్ సభ్యులఆధ్వర్యంలో.**



నేరేడుచర్ల జనవరి ,30 ( నిజం చెపుతాం న్యూస్):జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని గురువారం నేరేడుచర్లలో వాసవీ వనితా క్లబ్బు ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రధాన కూడలివద్ద మహాత్మా గాంధీ చిత్రపటాన్ని ఏర్పాటుచేసి పూలమాలు వేసి నివాళు లర్పించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ డిస్ట్రిక్ట్ ఆరోగ్య శిబిరాల చైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు, అమ్మకు గౌరవం డిస్ట్రిక్ట్ చైర్మన్ కందిబండ శ్రీనివాసరావు, జోన్ చైర్మన్ గెల్లీ లక్ష్మీ నరసింహారావు, గెల్లీ లక్ష్మీ ప్రసన్న, వాసవి క్లబ్ అధ్యక్షుడు యాగా శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి అయిత సుమంత్, వనిత క్లబ్ కోశాధికారి చెరుకు కవిత, వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు మాశెట్టి లక్ష్మయ్య, ఊటుకూరి నటరాజ్, వాసవీ క్లబ్ సభ్యులు గజ్జల కోటేశ్వరరావు, తడకమళ్ళ పరమేశం, తాళ్లూరి శ్రీనివాస్, జూలూరి అశోక్, పోలిశెట్టి వెంకటేశ్వర్లు, వెంపటి వెంకన్న, రాచకొండ రవి, అనంతుల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు

# పాలకవీడులో మహాత్మా గాంధీ 76వ వర్ధంతి

**- ఆర్యవైశ్య మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.**



పాలక వీడు జనవరి ,30 ( నిజం చెపుతాం న్యూస్ ): పాలక వీడుమండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి పాలక వీడు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు యాద ఈశ్వరయ్య మాజీ ఎంపీపీ భూక్య గోపాల్ సిపిఎం మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ టిఆర్ఎస్ నాయకులు పసుపులేటి సైదులు మండల ఆర్యవైశ్య కోశాధికారి జనంపల్లి వెంకటయ్య యాదా ధనుంజయ గుండా నరసింహారావు తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు యాద ఈశ్వరయ్య మాజీ ఎంపీపీ గోపాల్ సిపిఎం మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ జనంపల్లి వెంకటేశ్వర్లు యాద ధనుంజయ గుండా నరసింహారావు తదితర ఆర్యవైశ్యులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరికి కుష్టు వ్యాధి పై అవగాహన కలిగి ఉండాలి

**- గరిడేపల్లి పి హెచ్ సి డాక్టర్ నరేష్**



గరిడేపల్లి జనవరి 30(నిజం చెపుతాం)గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామపంచాయతీల లో పాఠశాలల్లో స్పర్శ లెప్రసీ కార్యక్రమం పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం రోజు జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ వి నరేష్ మాట్లాడుతూ డిసెంబర్ 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు నిర్వహించే అవగాహన సదస్సులో కుష్టు వ్యాధిపై గ్రామాలలో, స్కూళ్లలో మా సిబ్బంది అవగాహన కల్పిస్తారని అన్నారు. ముఖ్యంగా శరీరంపై స్పర్శ లేని మచ్చలు మరియు రాగి రంగు వంటి మచ్చలు మచ్చల పైన చెమట పోయకుండా ఉన్నట్లయితే వాటిని అనుమానిత లక్షణాలుగా గుర్తించి వెంటనే గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి పరీక్షలు చేయించుకోవాల్సిందిగా కోరారు. ఆసుపత్రిలో ఉచిత పరీక్షలు మందులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ వ్యాధిని సకాలంలో గుర్తించి మందులు వాడినట్లయితే తప్పకుండా వ్యాధి నయమవుతుందని అన్నారు. తదుపరి లెప్రసి ప్రోగ్రాం పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు త్రిపురం అంజన్ రెడ్డి, పీ హెచ్ ఎన్ శారద, సూపర్వైజర్స్ ఎన్ .అంజయ్య, వెంకటరమణ లైన్ డిపార్ట్మెంట్స్ పంచాయతీరాజ్, రెవిన్యూ, ఐసిడిఎస్ సిబ్బంది మరియు ఏఎన్ఎంలు కవిత, అంజలి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఆశా కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పేకాట స్తావరంపై పోలీస్ దాడి

**- ఐదుగురు జూదరుల అరెస్ట్**



గరిడేపల్లి జనవరి 30(నిజం చెపుతాం)పేకాట స్తావరం పై దాడి చేసి అరెస్ట్ చేయడం జరిగింది. ఎస్ ఐ. సి హెచ్ సైదులు అందించిన వివరాల ప్రకారం గురువారం రోజు తెల్లవారు జామున గరిడేపల్లి మండలం కొత్తగూడెం గ్రామంలో పేకాట ఆడుతుండగా నమ్మదగిన సమాచారం మేరకు అట్టి స్థలం వద్దకు వెళ్ళి కొత్తగూడెం గ్రామానికి చెందిన 1. కత్తి సోమయ్య 2. నకిరేకంటి నాగరాజు 3. నకిరేకంటి రమేష్, 4. నకిరేకంటి ప్రసాద్, 5. నకిరేకంటి అంజయ్య లు కలసి ఆడుతుండగా వారిని పట్టుబడి చేసి అట్టి స్థలంలో 15,100 రుపాయలు నగదు, మూడు బైక్ లను, మూడు మొబైల్ లను, 52 పేకాట ముక్కలు వారి వద్ద నుండి సీజ్ చేసి వారి అందరిపై కేస్ నమోదు చేసి ధర్యాప్తు చేయడం జరుగుతుందని యస్ ఐ సి హెచ్ నరేష్ తెలిపినారు.

# రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం కావాలి

**- అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి**




కోదాడ, అనంతగిరి రూరల్ న్యూస్ జనవరి 30 ( నిజం చెపుతాం )రాష్ట్ర మంత్రివర్యులు కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డి గారు మరియు కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి గారి ఆదేశానుసారం మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి గారి ఆధ్వర్యంలో కోదాడలోని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి గారి నివాసం నందు ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు అన్ని గ్రామాల్లో నాయకులు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం మరియు గౌరవ జిల్లా మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి గారు మరియు స్థానిక శాసనసభ్యులు పద్మావతి రెడ్డి గారి చేసిన అభివృద్ధి పనులు మరియు సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాను మండలంలోని అన్ని గ్రామాలలో ఎగరవేయాలని, బిఆర్ఎస్ నాయకులు చేసే అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని , గ్రామాల్లోని నాయకులు అందరూ సమన్వయంతో కష్టపడి పనిచేయాలని దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాసు, కాంగ్రెస్ అధ్యక్షులు గునుకుల గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ చుండూరి వెంకటేశ్వర్లు, మండల నాయకులు బుర్ర పుల్లారెడ్డి, ఉపాధ్యక్షులు కృష్ణా నాయక్, వైస్ ఎంపీపీ రామ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు నాయక్, గుర్రం వెంకట రెడ్డి, మండల సీనియర్ నాయకులు దేగ కొండయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాగి నరేష్, త్రిపురవరం మాజీ సర్పంచ్ మందడి రంగారెడ్డి, ఈదుల కృష్ణయ్య, కిరణ్ రెడ్డి, షేక్ దస్తగిరి, హనుమంత వెంకటేశ్వర్లు, ధరావత్ సైదులు, గద్దె రామారావు, గొట్టేముక్కుల బాబురావు, రామకోటయ్య, నాగార్జున వేదాంత రావు, మందపల్లి వెంకటేశ్వర్లు, మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు, ప్రజలు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# మహాత్మ గాంధీజీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

శేరిలింగంపల్లి, జనవరీ 30 ( నిజం చెపుతాం ) : – అహింస, శాంతియుత పోరాటం ద్వారా మన హక్కులను పొందగలం అనే మార్గం చూపిన మహనీయుడు బాపూజీ. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్. జాతిపిత,మహనీయులు మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మియాపూర్ డివిజన్ పరిధిలోని మాక్తా మహబూబ్ పేట్ లోని మహాత్మాగాంధీ విగ్రహానికి మియాపూర్ డివిజన్ నాయకులతో కలిసి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అహింస, శాంతియుత పోరాటం ద్వారా మన హక్కులను పొందగలం అనే మార్గం చూపిన మహనీయుడని, మానవాళిని అత్యధికంగా ప్రభావితం చేసిన గొప్ప వ్యక్తుల్లో మహాత్మాగాంధీజీ ఒకరని, ఆయన మనకు అహింస, సత్యాగ్రహం అనే పదునైన ఆయుధాలను పరిచయం చేసి, వాటిని వాడటానికి కూడా ఎంతో ధైర్యం కావాలని నిరూపించిన గొప్ప వ్యక్తి అని అన్నారు, మహాత్మాగాంధీ ఆశయాలు, జీవన విధానం ప్రతి ఒక్కరికీ ఆదర్శం అవ్వాలని, అట్టడగు వర్గాల వారికి అన్ని విధాలుగా న్యాయం చేయాలని కోరుకున్నారని, గ్రామ స్వరాజ్యం వస్తేనే దేశం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని ఆలోచించిన మహనీయుడని కొనియాడారు, ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్,రాష్ట్ర ,జిల్లా నాయకులు ,డివిజన్ అధ్యక్షులు,బీజేవైఎం నాయకులు, ఎస్సీ ఎస్టీ మోర్చా నాయకులు మరియు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



# మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన బీసీ నాయకులు

శేరిలింగంపల్లి, జనవరీ 30 ( నిజం చెపుతాం ) : – తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరీ రామచందర్ యాదవ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళు లర్పించిన బీసీ నాయకులు. శేరిలింగంపల్లి బిసి ఐక్యవేదిక కార్యాలయం ముందు మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బిసి ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ శ్రీనివాస్ యాదవ్ రమేష్ యాదవ్ రవి ఆర్కే రాము బీసీ నాయకులు అభిమానులు పాల్గొని ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ తన సందేశంలో దేశం కోసం మహాత్మా గాంధీ ప్రాణాలర్పించారని స్వాతంత్ర ఉద్యమం అహింసా సిద్ధాంతం నమ్మి ఉద్యమాలు చేయటం పోరాటాలు చేయటం ఉప్పు సత్యాగ్రహం ఈలాంటి ఎన్నో పోరాటాలువిప్లవ రూపంలో ఉద్యమించడం పోరాటం చేయడం ప్రపంచంలోనే గొప్ప స్థానం మిగిలించారు. భారత స్వాతంత్ర ఉద్యమంలో ప్రముఖ పాత్ర వహించి పండిత్ జవహర్లాల్ నెహ్రూ సర్దార్ వల్లభాయ్ పటేల్ రాజగోపాల్ చారి పండిత్ గోవింద వల్లప్పంత రాజేంద్రప్రసాద్ గోకులే తో సహా అహింసాహితంగా ఉద్యమం చేసి నిరాహార దీక్షలు చేసి భారతదేశానికి స్వాతంత్రం సంపాదించి పెట్టారు. సుభాష్ చంద్రబోస్ మిజోరాం లో మొట్టమొదట భారతదేశ స్వాతంత్ర జెండా ఎగురవేసినందుకు సంతోషించి నిండుగా మద్దతు తెలిపారు భగత్ సింగ్ రాజ్ గురు చంద్రశేఖర్ ఆజాద్ ఎంతోమంది దేశం కోసం ప్రాణాలు అర్పించి స్వాతంత్రం సాధించడం జరిగింది. మహాత్మా గాంధీ అందరి సహకారంతో సాధించిన మన భారత స్వాతంత్రాన్ని మనము అనుభవిస్తున్నాం. గాంధీజీ కలలు కన్నా గ్రామీణ భారతం ఇప్పటికి పేదరికంలోనే మగ్గుతుంది గ్రామీణ చిన్న కారు రైతులు నిరుపేదలు కూలీలు ఆత్మహత్యలు ఆకలి చావుల గురి అవుతున్నారు గ్రామాలు బాగుపడుతవి.... దేశం బాగుపడుతుంది.... అని ఆనాడు గాంధీ గారు ఉద్బోదించారు. గాంధీ గారు ఈరోజు బ్రతికి ఉంటే ఈ అవినీతిపర రాజ్యంలో పేదరికంలో ఉన్న రాజ్యాన్ని చూసి బాధపడేవారు. ముఖ్యంగా పట్టణీకరణ గ్రామాల నుండి పేదల వలసలు విపరీతంగా పెరిగినందున పట్టణాలు కిక్కిరిసి మురికి కూపాలుగా పట్టణాలవుతుంటే గ్రామాలు మాత్రం బోసిపోయి..... పల్లె కన్నీరు పెడుతుందో కనిపించని కుట్రల గ్రామీణ పేద జనాలు బాధపడుతున్నారు.ధనస్వామ్యమే ప్రజాస్వామ్యాన్ని ఖూనిచేస్తుంది ఆర్థికంగా అఃతరాలు పెరిగిపోతున్నాయి నక్సలిజం, దొంగతనాలు మోసాలు దోపిడీలు చైన్ స్నాచింగ్ బాధాకరంగా ఉంది. మనకు స్వర్ణ యుగం రాకపోయినా కనీసం ఉపాధి ద్వారా అన్నం వస్త్రం ఉండటానికి ఇల్లు 75 సంవత్సరాల్లో కూడా పాలకులు చేయలేకపోయారు పేదరికనికి మూలం జనాభా పెరుగుదల విద్య లేకపోవడం. 14 సంవత్సరాల వరకు ఉచిత విద్య అందించాలని రాజ్యాంగం నిర్దేశిస్తున్నది ఉచిత విద్య ఉచిత వైద్యం ఉపాధి 142 కోట్ల



జనానికి చేతినిండా పని కడుపునిండా అన్నం పెట్టిన రోజునే భారతదేశం అభివృద్ధి చెందినట్లు అని బేరి రాంచందర్ యాదవ్ పేర్కొనడం జరిగింది. మహాత్మా గాంధీ అమర జై గ్రామీణ భారత్ స్వతంత్ర భారత్ కి జై అని నినాదాలు గాంధీ మహాత్ముని తలుచుకుంటూ వర్ధంతి కార్యక్రమం యోగా గురువు గారెల వెంకటేష్ ముదిరాజ్, కే.నరసింహ యాదవ్, రవి నాయక్, రాయుడు, జయ రెడ్డి, చిట్టెమ్మలాల్ రెడ్డి, యూత్ ప్రెసిడెంట్ భువన్ డీజే, నాగరాజు, అశోక్, వేలు, కృష్ణ, జస్వంత్, రాజు, ఆర్కే సాయన్న వందన మర్పణతో ముగిసింది.

# ఘనంగా జాతిపిత వర్ధంతి...






గండిపేట్, జనవరి 30 (నిజం చెపుతాం): మహాత్మా గాంధీ వర్ధంతి పురస్కరించుకొని లంగర్ హౌస్ బాపు ఘాట్ లో జాతిపిత సమాధికి రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ ప్రసాదరావు, రాష్ట్ర మంత్రులు, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా కలెక్టర్ అనుదూప్ దూరిశెట్టి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పరమానందం, చంటిబాబు, ఆకుల చంద్రశేఖర్, శ్రీనివాసరావు, యువజన కాంగ్రెస్ కార్యదర్శి సంతోష్ గౌడ్, కూరాకుల కృష్ణ, గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యుడు ముంగి రఘు పాల్ రెడ్డి నివాళులు అర్పించారు. దేశ స్వాతంత్రం కోసం పోరాడిన ఆ మహనీయుడు జాతిపిత మహాత్మా గాంధీజీ అడుగుజాడల్లో నేడు యువత నడుచుకోవాలని ఆకుల ఫౌండేషన్ కన్వీనర్ ఆకుల అశోక్ కుమార్ అన్నారు. లంగర్ హౌస్ చౌరస్తా లో ఆకుల ఫౌండేషన్ ఆధ్వర్యంలో 1963 జనవరి 26వ తేదీన ఆవిష్కరించిన మహాత్మా గాంధీజీ విగ్రహానికి గురువారం ఆకుల ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతిపిత 77వ వర్ధంతి పురస్కరించుకొని ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రదీప్ కుమార్, ఆకుల చంద్రశేఖర్, సంజయ్ కుమార్ పాల్గొని నివాళులు అర్పించారు. ఎలక్ట్రిసిటీ ఆధ్వర్యంలో...దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయుడు జాతిపిత ను జాతి ఏనాడు మరువదని మెహిదీపట్నం ఎలక్ట్రిసిటీ డిఈ సుధీర్ అన్నారు. బాపు ఘాట్ లో జాతిపిత విగ్రహానికి నివాళులు ఘనంగా అర్పించారు. ఏడి మాధవరావు, ఆర్ అండ్ బి ఎలక్ట్రికల్ డిప్యూటీ ఈఈ పూనం, ఏడి సిబిడి సాయి మోహన్, ఏఈ ఉదయ్ కుమార్ తదితరులు జాతిపితకు నివాళులు అర్పించారు. కాగా టూరిజం శాఖ ఏజీఎం



జంగయ్య, జీఎం సూర్యప్రకాష్, తారామతి బారదరి ఇన్చార్జి సురేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## హఫీజ్ పెట్ లో ఉచిత ఆధార్ అప్డేట్ కార్యక్రమం



శేర్లింగంపల్లి కొండాపూర్ డివిజన్ న్యూ హఫీజ్ పెట్ జనవరి 30( నిజం చెపుతాం న్యూస్ )కొండాపూర్ డివిజన్ న్యూ హఫీజ్ పేట్ కమిటీ హాల్ లో కాంగ్రెస్ పార్టీ మండల సెక్రెటరీ అబ్దుల్ ఆహాద్, షేక్ జలీల్ సోషల్ వర్కర్ ఆర్,ఆర్ డిస్టిక్ ఆధ్వర్యంలో ఉచిత ఆధార్ కార్డు అప్డేట్ మరియు ఆడపిల్లలకు ఉచితంగా సుకన్య సమృద్ధి యోజన పథకం లో భాగంగా ఒక కుటుంబంలో ఇద్దరు ఆడపిల్లలకు కొత్త ఎకౌంటు ఓపెన్ చేసి ఇవ్వడం జరిగింది దీని ద్వారా ఆడపిల్లల చదువుకు మరియు వారి పెళ్లి కి ఈ పథకం చాలా ఉపయోగపడుతుందని అబ్దుల్ అహద్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సాగర్ దండప్ప, పాండు, పోస్ట్ మాస్టర్ నర్సింలు మరియు వారి బృందం పాల్గొనడం జరిగింది

## ఆంజనేయ స్వామి దేవాలయంలో రేషన్ బియ్యం తోని పులిహోర

**- భక్తులను మోసం చేస్తున్న టెండర్ యజమానుడు**
**- రేషన్ బియ్యం పట్టుకున్న రిపోర్టర్లు**

ఊరుకొండ న్యూస్ జనవరి 30 నిజం చెబుదాం నాగర్ కర్నూల్ జిల్లా ఉరుకొండ మండలం ఊరుకొండ పేట ఆంజనేయస్వామి దేవాలయంలో దగ్గర లడ్డు పులిహోర టెండర్ దారుడు రహస్యంగా రేషన్ బియ్యంతో పులిహోర తయారీ భక్తులను మోసం చేస్తున్న టెండర్ యజమానుడు. ఈ విషయం రిపోర్టర్లు అడగగా ప్రభుత్వం నుంచి రీసైక్లింగ్ చేసి వచ్చిన బియ్యాన్ని పులిహోర చేస్తున్నామని టెండర్ యజమానుడు సమాధానం ఇచ్చాడు.ఈ విషయం ఆలయ చైర్మన్కు రిపోర్టర్ ఫోన్ చేసి తెలుపగా అక్కడున్న పాలకమండల సభ్యులకు మరియు దేవాలయం సిబ్బందికి వెంటనే ఫోన్ చేసి ఆక్కడున్న బియ్యాన్ని దేవాలయం సిబ్బందితో ఆఫీస్ రూమ్ లోకి తరలించారు బియ్యాన్ని సీజ్ చేయమని చైర్మన్ చెప్పారు . దీనిపైన విచారణ చేపట్టి భక్తులకు అన్యాయం కాకుండా పరిష్కరిస్తానని ఆలయ చైర్మన్ సత్య నారాయణరెడ్డి తెలిపారు. పాలకమండలి సభ్యుడు మల్లేష్ అడగగా భక్తులకు మోసం చేయకూడదని టెండర్దారునికి హెచ్చరించారు. రహస్య రేషన్ బియ్యం పులిహోరపై ఈ విషయంపై ఆలయ ఈవో సత్య చంద్రారెడ్డి ఉన్నతాధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలి. బిజెపి ఓబీసీ జిల్లా అధ్యక్షులు నిరంజన్ గౌడ్ రేషన్ బియ్యం తో పులిహోర చేస్తూ ప్రజలను భక్తులను మోసం చేస్తున్న టెండర్దారును టెండర్ వెంటనే రద్దు చేయాలని బిజెపి ఓబీసీ జిల్లా అధ్యక్షుడు నిరంజన్ గౌడ్ తెలిపారు. ఆలయ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి. ఈవో సత్య చంద్ర రెడ్డి.ఎండోమెంట్ అధికారులు వెంబడి స్పందించి దీనిపైన తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు



## ఏఐపిసి మెంబర్స్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్దంతి కార్యక్రమాన్ని నిర్వహించారు



షేర్ లింగంపల్లి మదీనాగూడ జనవరి 30( నిజం చెపుతాం న్యూస్ ) శేర్లింగంపల్లి మండలం మదినగూడ లో ఆలిండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ మెంబర్స్ మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు మహాత్మా గాంధీ కి పూలమాలలు సమర్పించి నినాదాలు చేశారు గాంధేయ అహింస పద్ధతులను నేటితరం యువత స్ఫూర్తిగా తీసుకోవాలని ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ మెంబర్ మహమ్మద్ గౌసుద్దీన్ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మహమ్మద్ ఫహీముద్దీన్, సయ్యద్ ఇంతియాజ్, షేక్ చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు

## వేసవిలో విద్యుత్ సమస్యలు, పరిష్కారానికి 540 కోట్లు,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 30 ( నిజం చెబుతాం 37.73 కోట్లతో సబ్స్టేషన్ల నిర్మాణం డిమాండ్కు తగ్గట్టుగా నిరంతరం నాణ్యమైన విద్యుత్తు సరఫరా రానున్న వేసవిలో ముందస్తు చర్యలు 540 కోట్లతో పక్క ప్రణాళిక,నిరంతర సేవలకు 1912 టోల్ ఫ్రీ నెంబర్,తెలంగాణ %ఎవం%ఎస్ పి డి సి ఎల్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నోడల్ ఆఫీసర్ చీఫ్ ఇంజనీర్ కామేష్ బుధవారం అప్పిగూడలోని ఎస్సీ కార్యాలయంలో నోడల్ అధికారి విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు, విద్యుత్ సమస్యలను ఎదుర్కునేందుకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసినట్టుగా తెలంగాణ ఎస్ పి డి సి ఎల్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా రూరల్ ఆఫీసర్ చీఫ్ ఇంజనీర్ కామేష్ వివరించారు ఈ సమావేశంలో ఇంజనీర్ బ్రహ్మం రవికుమార్ జి లక్ష్మణరాజు డివిజన్ విద్యుత్ అధికారులతో కలిపి పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు, బుధవారం హబ్సిగూడ లోని ఎస్ ఈ కార్యాలయంలో రానున్న వేసవిలో విద్యుత్ సమస్యలను ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసినట్టుగా ఎస్ పిడిసిఎల్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నోడల్ ఆఫీసర్ చీఫ్ ఇంజనీర్ కామేష్ వివరించారు , డిప్యూటీ ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, తెలంగాణ ఎస్పీడీసీఎల్ చైర్మన్ ఎండి ముషారఫ్ అలీ ఫరక్ ఆదేశాల మేరకు వేసవికాలంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా సత్వర చర్యలు తీసుకుంటూ మెరుగైన విద్యుత్ సరఫరా ఉంటుందన్నారు, వేసవికాలంలో విద్యుత్ వినియోగంపై ముందుగానే అంచనా వేసి నిరంతరం విద్యుత్ సరఫరా కోసం 540 కోట్లతో సబ్ స్టేషన్ల మరమ్మతులు చేస్తున్నట్లు వివరించారు అవసరం మేరకు కొత్త నియంత్రణలు లైన్లో సమస్యను నియంత్రికల్లోనే రోడ్డు పెరిగే అవకాశం ఉన్న




ఉపకేంద్రాలలో యంత్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, ఏడాది గరిష్ట డిమాండ్ ఉన్న సమయంలో డిస్ట్రిబ్యూషన్ లో ట్రాన్స్ఫార్మర్ల డి టి ఆర్ పై భారం ఎంత ఉందన్న విషయం తెలుసుకొని అందుకు అనుకూలంగా సామర్థ్యాలు పెంచేలా ఏర్పాటు చేశామని సరఫరాలో అంతరాయం లేకుండా 33/11 కెవి ఇంటర్ లింకింగ్ వ్యవస్థలు పటిష్టపరిచినట్లు తెలిపారు 33/11 కెవి ఉపకేంద్రానికి అత్యవసర పరిస్థితులను ప్రత్యామ్నాయ ద్వారా సరఫరా పునరుద్ధరించేలా చర్యలు చేపట్టినట్టు చెప్పారు లో వోల్టేజ్ సమస్యలు తలెత్తకుండా అవసరమైన పటిష్టమైన చర్యలను తీసుకుంటున్నామని తెలిపారు మానవ తప్పిదాల సమస్యతో పాటు ప్రకృతి వైపరీత్యాలను సైతం ఎదురుకునేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు జిల్లాలోని బౌరంపేట షాపూర్ నగర్ మేడిపల్లి బిఎల్ నగర్ బోడుప్పల్ ఉప్పల్ బాగాయత్ క్రిటికల్ సబ్స్టేషన్లో మరమ్మత్తులు చేపట్టినట్టు వివరించారు అధికారులు సిబ్బంది 24 గంటలు రాత్రింబవళ్లు అందుబాటులో ఉంటారని చీఫ్ ఇంజనీర్ కామేష్ చెప్పారు విద్యుత్ సమస్యలు టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు ఫిర్యాదు చేయాలని వినియోగదారులకు సూచించారు జిల్లాలోని హబ్సిగూడ మేడ్చల్ డివిజనల్ కార్యాలయం లో సమస్యలపై ఫిర్యాదుల స్పెషల్ కౌంటర్లను ఏర్పాటు చేసినట్టు సూపరింటెంట్ ఇంజనీర్ బ్రహ్మం తెలిపారు హబ్సిగూడ ఫిర్యాదుల కౌంటర్ నెంబరు 9491039018 మేడ్చల్ సర్వీస్ ఆఫీస్ నెంబరు 7382818971 ఫిర్యాదు చేయాలని చెప్పారు ఈ సమావేశంలో జిల్లాలోని డివిజనల్ ఇంజనీర్ అసిస్టెంట్లు డివిజనల్ ఇంజనీర్లు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్..



**- వేల గొంతులు లక్షల డప్పులు మహా ప్రదర్శన విజయవంతం చేద్దాం**
**- చిర్ర శ్రీను మాదిగ (ఎమ్ ఆర్ పి ఎస్)కేశంపేట్ మండల్ అద్యక్షులు.**

కేశంపేట జనవరి 30(నిజం చెపుతారు)మాదిగ గుండెచప్పుడే ఫిబ్రవరి 7న హైదరాబాద్లో వేల గొంతుల లక్ష డప్పుల సాంస్కృతిక మహా ప్రదర్శన ఎస్సీ వర్గీకరణ కోసం ప్రతి వ్యక్తి డప్పుతో వచ్చి రాజధాని గడ్డమీద రణభేరి మోగించాలని ఎమ్మార్పీఎస్ మంల అధ్యక్షుడు చిర్ర శ్రీను మాదిగ పిలుపునిచ్చారుమాదిగ ఉపకులాలకు భవిష్యత్తు ఉంటది, ఇప్పటికే నష్టపోయాం ఇంకా ఆలస్యం చేసుడు మాని సుప్రీంకోర్టు తీర్పును అనుగుణంగా అసెంబ్లీలో ఇచ్చిన మాటకు కట్టుబడి తక్షణమే ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. కొంతమంది స్వార్థపరులైన మాలలు ఒత్తిడికి తలగే ఈ రాష్ట్ర ప్రభుత్వం మాదిగ ఉప కులాలకు అన్యాయం చేస్తుంది కమిటీలు కమిషన్ల పేరుతో కాలయాపన చేస్తున్నది ఇప్పటికైనా స్పందించి ఈ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి ఇప్పటికైనా ఫిబ్రవరి 7లోపు ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తే విజయోత్సవ సభ చేసుకుంటాం లేకపోతే ఈ ప్రభుత్వ చావు డప్పు మోగిస్తామని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గంజాయి, దశరథం, గ్యార సురేష్, పంది లింగం, సునీల్, దోమరి కుమార్, యాదయ్య, ఎం యాదయ్య, కేశవులు, లక్ష్మయ్య, మహేందర్, తిమగల భూపాల్, రాజు గోపాల్, మహేష్, హిమగల భూపాల్, అశోక్, వేణు, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు

## కంటోన్మెంట్ బోర్డు అధ్యక్షుడితో అభివృద్ధిపై చర్చించిన మల్కాజ్గిరి ఎంపి, ఉప్పల్ ఎమ్మెల్యే

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 30 ( నిజం చెబుతాం మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ , ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మిలిటరీ ఏరియాలో రోడ్డు డివైడర్ సంబంధిత సమస్యలు , కంటోన్మెంట్ బోర్డ్ సమస్యలు అభివృద్ధి పనులపై కంటోన్మెంట్ బోర్డ్ అధ్యక్షుడు బ్రిగేడియర్ ఎన్ వి నంజుండేశ్వర ( బ్రిగాడిర్ యన్ వి నంజుండేశ్వరా ) తో బొల్లారం లోని కార్యాలయం లో సమావేశం జరిగింది.ఈ సమావేశం లో కంటోన్మెంట్ సర్వీస్ ఛార్జుల విషయం పైన ,మౌలిక సదుపాయాల మీద అదేవిధంగా కొన్ని రోడ్డు విస్తరణ పనుల గురించి డిఫెన్స్ లాండ్స్ బదలు ప్రక్రియ లో రాష్ట్ర




ప్రభుత్వం నుండి మంజూరైన 300 కోట్లకి సంబంధించి వాటి పనుల గురించి, కొన్ని టెంపుల్స్ లో ఎంట్రీ ఇవ్వకపోవడం పైన ఆ గుడి కి సంబంధించిన విషయాలు పూర్తిస్థాయిలో మాట్లాడడం జరిగింది. అలాగే ఎలివేటెడ్ కారిడార్ లో బాగంగా మెట్రో పొడిగింపు (జూబ్లీ బస్టాండ్ నుండి శామీర్ పేట్ వరకు) అలాగే (సికింద్రాబాద్ ప్యారడైజ్ నుండి మేడ్చల్ వరకు) జరిగే పనుల పైన చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ సీఈఓ మధుకర్ నాయక్ ,కంటోన్మెంట్ బోర్డ్ మాజీ ఉపాధ్యక్షురాలు నర్మదా మల్లికార్జున ఇతర నాయకులు పాల్గొనటం జరిగింది.

## ఉప్పల్ లో గాంధీ వర్ధంతి వేడుకలు.. హాజరైన ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 30 (నిజం చెబుతాం)ఉప్పల్ గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలను గురువారం నిర్వహించారు.ఉప్పల్ వార్డు ఆఫీస్ వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి ఉప్పల్ కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్ చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి,బజార్ జగన్నాథ గౌడ్,లూకాస్ ,ఈగ అంజనేయులు,లింగంపల్లి రామకృష్ణ తెల్కల మోహన్ రెడ్డి,తుమ్మల దేవి రెడ్డి, భూసం రఘునాథరెడ్డి, భూత్కూర్ రాజు,మంద మురళీకృష్ణ రెడ్డి ,ప్రేమ్ ,జీవన్ ,ఆల్వాల్ భాస్కర్, జనగాం రామకృష్ణ,గండు భాస్కర్ రెడ్డి,నవీన్ యాదవ్ శ్రీరాములు. ప్రశాంత్ రెడ్డి.మెహన్ నాయక్, నాగారం వెంకటేష్, రాములు,నాగూర్ బాషా, తిరుపతి, బీరప్ప,నవీన్ యాదవ్,. జూపల్లి శ్రీధర్,భాస్కర్ రెడ్డి. మహంకాళి రాజు.వరకాల మధన్ గౌడ. గొరిగే మహేష్. నాగారం వెంకటేష్. తుమ్మల రాజేందర్ రెడ్డి. గొరిగే జహంగీర్.బోడిగే మల్లేష్,రామ్ రెడ్డి. కృష్ణారెడ్డి బజార్ నవీన్ గౌడ్. రంగుల శేఖర్ ముదిరాజ్ ,వంశీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## రహమత్ నగర్ లో మహాత్మా గాంధీ స్మారక దినోత్సవం నిర్వహించిన భవానీ శంకర్

జూబ్లీహిల్స్ జనవరి 30(నిజం చెపుతాం న్యూస్) జూబ్లీహిల్స్ లోని రహమత్ నగర్ డివిజన్లో మహాత్మా గాంధీ స్మారక దినోత్సవం సందర్భంగా రహమత్ నగర్ సమాజం కలిసి నివాళు లర్పించింది బి. భవానీ శంకర్ కార్యాలయంలో జాతిపితకు పుష్పగుచ్ఛం సమర్పించారు తరువాత స్థానిక నాయకులు పౌరులు సమావేశమయ్యారు ఈ కార్యక్రమంలో రహమత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ కార్పొరేటర్ గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ కమిటీ ప్రాథమిక కార్యదర్శి బి. భవానీ శంకర్ డివిజన్ ప్రాథమిక కార్యదర్శి గ్యారాణ నాగరాజు యాదయ్య అరుణ్ గౌడ్ సబన్న దేవేందర్ బెన్హార్ మేఘన పద్మ ఫర్వీన్ బేగం శ్రావణ్ మార్టిన జైషిల్ ఆసిఫ్ విజయ్ శివ్ వంటి ఇతర స్థానిక నాయకులు పాల్గొన్నారు భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించిన మహాత్మా గాంధీ శాశ్వత వారసత్వానికి ఈ వేడుక నిదర్శనం ఆయన అహింస సత్య తత్వశాస్త్రం తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంది భారతదేశం రాజ్యాంగ ప్రజాస్వామ్యం ఏర్పడి 75వ సంవత్సరం జరుపుకుంటున్న ఈ తరుణంలో మరింత న్యాయమైన సమానమైన సమాజం వైపు దేశం సాగే ప్రయాణంలో గాంధీ ఆదర్శాలు మార్గదర్శక శక్తిగా నిలిచాయి.



## రహమత్ నగర్ లో మెరుగైన సౌకర్యాలు ఇండోర్ స్టేడియం కోసం సి.ఎన్. రెడ్డి ప్రయత్నాలు

జూబ్లీహిల్స్ జనవరి 30(నిజం చెపుతాం న్యూస్)జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ సి.ఎన్. రెడ్డి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి) కౌన్సిల్ సమావేశానికి హాజరయ్యారు సమావేశంలో కార్పొరేటర్ సి.ఎన్. రెడ్డి తన డివిజన్ నగరం కోసం అనేక కీలక సమస్యలు అభ్యర్థనలను హైలైట్ చేశారు ముందుగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని యూసుఫ్గూడలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో మెరుగైన సౌకర్యాల అవసరాన్ని ఆయన లేవనెత్తారు అదనపు సౌకర్యాలు కల్పించాలని వెనుకబడిన వర్గాలకు కోచ్లను ఏర్పాటు చేయడం వేసవి శిబిరాలను నిర్వహించడం యొక్క ప్రాముఖ్యతను ఆయన చెప్పారు ఇంకా రహమత్ నగర్ డివిజన్లోని ఓపెన్ గ్రౌండ్ ప్రాంతంలో ఇండోర్ స్టేడియం ఏర్పాటును కార్పొరేటర్ సి.ఎన్. రెడ్డి ప్రతిపాదించారు ఇది క్రీడలు ఇతర కార్యకలాపాలకు స్థలాన్ని అందించడం ద్వారా స్థానిక నివాసితులకు ప్రయోజనం చేకూరుస్తుంది ఈ సెషన్ ద్వారా కార్పొరేటర్ సి.ఎన్. రెడ్డి ఈ సమస్యలను గౌరవ మేయర్ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు సమాజ అభివృద్ధి సంక్షేమం కోసం వారి మద్దతును కోరారు.

